



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప మరియు అన్నమయ్యజిల్లా
బుధవారం 07 జనవరి 2026
పేజీలు - 08

### ఉల్లి రైతులకు నష్ట పరిహారం క్రింద జిల్లా వ్యాప్తంగా

# రైతులకు రూ.28 కోట్లు పంపిణీ

- ఈ ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వం
- జిల్లా ఇంచార్జి మంత్రి సవిత
- రైతాంగానికి అన్ని విధాల ప్రభుత్వం అండగా ఉంటుంది
- జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్
- కడప జిల్లా రైతులకు ప్రభుత్వం అండగా నిలిచింది
- కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి



**కమలాపురం, మేజర్‌న్యూస్:** ఈ ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని, రైతులకు అండగా ఉంటుందని జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రాష్ట్ర బీసీ సంక్షమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. మంగళ వారం వైఎస్ఆర్ కడప జిల్లా కమలాపురం నియోజక వర్గం వీరపు నాయుని పల్లె లో ఉల్లి రైతులకు ఆర్థిక సహాయం పంపిణీ కార్యక్రమం నకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర బీసీ సంక్షమ శాఖ మంత్రి మరియు జిల్లా ఇంచార్జి మంత్రి ఎస్.సవిత, జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, కమలాపురం శాసన సభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి మంత్రి ఎస్.సవిత మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో ఆర్థిక ఇబ్బందులల్లో ఉన్నప్పటికీ ఉల్లి రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకొని రైతులకు అండగా నిలబడ్డారని తెలిపారు. ఈ ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వం అనడానికి ఇదే నిదర్శనమన్నారు. ఈ ప్రాంతంలో ఉల్లి రైతుల సమస్యల పై జిల్లా కలెక్టర్, స్థానిక శాసన సభ్యులు వ్యవసాయ శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి అయిన తన దృష్టికి తీసుకొని వచ్చి అందరం కలిసి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్లి చర్చించామన్నారు. ఉల్లి రైతులకు నష్ట పరిహారం అందించినందులకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఉల్లి రైతులకు న్యాయం జరిగేలా వైఎస్ఆర్ కడప జిల్లా వ్యాప్తంగా 7298 మందికి నష్టపరిహారం అందిస్తున్నామని, అందులో ఎక్కువగా 70,000 రూపాయలు అందుకున్న వాళ్ళు 1592 మంది ఉన్నారని, 60,000 రూపాయలు అందుకున్న వాళ్ళు 660 మంది ఉన్నారన్నారు. జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలోని రైతులు బళ్ళారి రెడ్ వెరైటీ ఉల్లిని అధికంగా సాగు చేస్తారని ఈ ఉల్లి ఎగుమతి చేసేందుకు మాత్రమే అనుకూలమని రైతులు వారు పండించే పంట వల్ల లాభం మరియు సాగు పద్ధతులు తదితర అంశాల పై పూర్తి అవగాహన చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఉల్లి రైతులను ఆదుకునేందుకు మద్దతు ధరను కూడా ప్రకటించడం జరిగిందని తెలిపారు. ఉల్లి రైతుల పరిస్థితుల పై ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళడం జరిగిందని రైతులను ఆదుకునేందుకు గౌరవ ముఖ్యమంత్రి సూచనల మేరకు మార్కెట్ ధరలకు అనుగుణంగా అమ్ముకుని, ఎకరానికి రూ.20,000 ఇన్పుట్ సబ్సిడీ (డిబిటి ద్వారా) అందించారు. 14,000 ఎకరాలు, 7,800

..మిగతా 2పేజీలో



### ఎంపీ అవినాష్ వైయస్ కుటుంబంలో

# పుట్టిన ముసలం

- వైకాపా కాంట్రాక్టర్ కేసు వల్లనే నిలిచిపోయిన గృహ నిర్మాణాలు
- తల్లిని అడ్డుపెట్టుకొని అరెస్ట్ కాకుండా డ్రామాలు నీకే సాధ్యం
- ఎర్రబెల్లికి గ్రావిటీ ద్వారా నీరెందుకివ్వలేదు?
- వందల ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా చేసింది వాస్తవం కాదా !
- సూటిగా సమాధానం చెప్పాలని ఎంపీకి బిటెక్ సవాల్ ..



**పులివెందుల, మేజర్‌న్యూస్:** ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి వైయస్ కుటుంబంలో పుట్టిన ముసలం అని రాజారెడ్డి కుటుంబాన్ని ఒకరిని ఒకరికి కాకుండా చేసి నిర్వీర్యం అయిందని అరెస్ట్ నుంచి తప్పించుకోవడానికి తల్లిని అడ్డుపెట్టుకొని డ్రామాలాడే నీ లాంటి తెలివితేటలు నాకు లేవు అని వైకాపా కాంట్రాక్టర్ వేసిన కేసు వల్లనే పులివెందు లలో నిర్మాణాలు నిలిచిపోయాయి అని నియోజక వర్గం ఇంచార్జి బీటెక్ రవి అన్నారు. మంగళవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పులివెందులలో పేదలకు ఇళ్ల నిర్మాణం ఆగిపోవడానికి ఎంపీ అవినాష్ రెడ్డి మరియు ఆయన అనుచరులే ప్రధాన కారణమని, కాంట్రాక్టర్లకు అదనపు చెల్లింపులు జరిగినందున వాళ్లే కోర్టుకు వెళ్లి స్టే తెచ్చారని ఆరోపించా రు.మహిళల దగ్గర ఇళ్ల పేరుతో ముక్కు పిండి 35 వేల రూపాయలు వసూలు చేశారని మండిపడ్డారు. తన విద్యార్హతలపై వస్తున్న ప్రచారాన్ని ఖండిస్తూ, తాను కర్ణాటకలోని ధార్వాడ్ యూనివర్సిటీ నుంచి కంప్యూటర్ సైన్స్‌లో బిటెక్ పట్టా పొందానని, అది నిజమైన డిగ్రీ అని కావాలి అంటే నా రూమ్ మేట్ బండి శివశంకర్ రెడ్డి అని అడిగి తెలుసుకోండి అంటూ స్పష్టం చేశారు. వైఎస్సార్ పేరు చెప్పు కుంటూనే ఆ కుటుంబ సభ్యు లలో చిచ్చులు పెడుతున్నారని విమర్శించారు. వైయస్ వివేకానంద రెడ్డిని మీరే హత్య చేసి

..మిగతా 2పేజీలో

### నేటి దినపత్రిక

# సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ

- ప్రజాసమస్యల ప్రతిబింబంలో సూర్య ముందంజ
- జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** నేటి దినపత్రిక సూర్య పేపర్ క్యాలెండర్ 2026ను మంగళవారం కడప జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ తన కార్యాలయంలో ఆవిష్కరించారు, ఈ సందర్భంగా నేటి దినపత్రిక సూర్య కడప, అన్నమయ్య జిల్లాల బ్రాంచ్ మేనేజర్ బ్రహ్మానందరెడ్డి సిబ్బందితో కలిసి జిల్లా ఎస్పీని శాలువాతో సత్కరించి పూల బొకేను అందజేశారు.

..మిగతా 2పేజీలో

### రైతు రాజ్యం తేవడమే

# లక్ష్యం

**కడప జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** రైతును రాజు చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని,గత ప్రభుత్వం లాగా రైతుల పాస్ పుస్తకాలపై నాయకుల ఫోటోలు లేకుండా రాజముద్రలతోనే పాస్ పుస్తకాలను అందించి ఎవరు భూమికి వారే యజమానులుగా ఉండాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని కడప జిల్లా ఇన్చార్జి మంత్రి సవితమ్మ తెలియజేశారు. మంగళ వారం రాజంపేట నియోజకవర్గ పరిధిలో నందలూరు మండలం ఎల్లంరాజు పల్లి లో ఆమె పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు, పోలీస్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు. ముందుగా మంత్రికి నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం పాసు పుస్తకాలు రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అభివృద్ధితోపాటు సంక్షమాన్ని అమలు చేయాలంటే ఎంతో ఓర్పు, అనుభవం అవసరమని ఆ రెండింటిని సమపాలల్లో ముందుకు తీసుకు వెళ్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్న కూటమి ప్రభుత్వంకి ప్రజలు మద్దతు పలకాలని, రైతే రాజుగా మార్చేలా



- రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల రైతులు అండగా ఉంటుంది
- రాజముద్రతోనే పట్టాదారు పాసుపుస్తకాలు
- ప్రతి ఒక్కరికి సంక్షమంతో పాటు అభివృద్ధి అందిస్తాం
- రాజంపేట నియోజకవర్గంలో పాస్ పుస్తకాల
- పంపిణీ కార్యక్రమంలో మంత్రి సవితమ్మ

2లో

## నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ

(మొదటి పేజీ తరువాయి)



క్యాలెండర్‌ను ఆవిష్కరించిన అనంతరం జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను నిరంతరం వార్తల రూపంలో ప్రభుత్వానికి చేరవేయడంలో నేటి దినపత్రిక సూర్య కీలక పాత్ర పోషిస్తోందని ప్రశంసించారు, రాజకీయాలకు అతీతంగా, నిష్పక్షపాతంగా వార్తలు ప్రచురిస్తూ ప్రజల విశ్వాసాన్ని చూరగొని పత్రికా రంగంలో ప్రత్యేక గుర్తింపును సంపాదించుకోవడం అభినందనీయమన్నారు, జిల్లాలో ప్రజలకు ఉపయోగపడే మంచి వార్తలను అందిస్తూ ఆదరాభిమానాలు పొందుతున్న నేటి దినపత్రిక సూర్య యాజమాన్యానికి, విలేఖరులకు ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు, ఈ కార్యక్రమంలో కడప స్టాఫ్ రిపోర్టర్ రాఘవ, క్రైమ్ రిపోర్టర్ వేణు, రిపోర్టర్లు ప్రవీణ్, సురేష్, చెన్నకేశవులు, బ్రహ్మయ్యతో పాటు పలువురు పత్రికా విలేకరులు పాల్గొన్నారు..

## చిరుధాన్యాల విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ ప్రదర్శన కార్యక్రమం




**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని పెద్దకుడాల గ్రామంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరంలో భాగంగా ఐదవ రోజు మంగళవారం గ్రామంలో చిరుధాన్యాల విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ ప్రదర్శన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా "ఆహార ఉత్పత్తులలో కల్తీని గుర్తించే విధానాల పై అవగాహన ప్రదర్శన కూడా నిర్వహించారు. కళాశాలకు చెందిన నాల్గవ సంవత్సరం ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు రాగి లడ్డు, మల్టీ మిల్లెట్ ఫ్లోర్ (మిశ్రమ చిరుధాన్యాల పిండి)తో పాటు ఇతర చిరుధాన్యాల ఆహార పదార్థాలను అత్యంత సులభమైన విధానంలో తయారు చేసి గ్రామస్థులకు ప్రత్యక్షంగా ప్రదర్శన చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ జాకీర్ భాషా మాట్లాడుతూ చిరుధాన్యాలతో తయారయ్యే విలువ ఆధారిత ఉత్పత్తుల అవసరం, వాటి ఆరోగ్య ప్రయోజనాలను గ్రామస్థులకు విపులంగా వివరించారు. బయట మార్కెట్లో లభించే ఉత్పత్తులతో పోలిస్తే కళాశాల వారు తయారు చేసిన ఆహార పదార్థాలు ఎంతో స్వచ్ఛంగా, సులభమైన పద్ధతిలో ఉన్నాయని పలువురు గ్రామస్థులు ప్రశంసించారు. అనంతరం కళాశాల ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆహార పదార్థాల్లో కల్తీని గుర్తించే ప్రదర్శనలో పసుపు, ఉప్పు, తేనె, నెయ్యి, కారంపొడి వంటి నిత్యావసర ఆహార పదార్థాలలో కల్తీని సులభమైన పద్ధతిలో ఎలా గుర్తించాలో విద్యార్థి వాలంటీర్లు గ్రామస్థులకు వివరించి చూపించారు. ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న గ్రామస్థులతో పాటు కళాశాల జాతీయ సేవా పథకం కార్యక్రమ అధికారి డాక్టర్ జయమ్మ, అధ్యాపకులు డాక్టర్ రాజేష్, డాక్టర్ జాకీర్ భాషా, నాల్గవ సంవత్సరం ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## 24 గంటల్లోనే తాగునీటి సమస్యకు పరిష్కారం



**మైదుకూరు మేజర్‌న్యూస్:** మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని 15 వార్డులోని పశువుల ఆసుపత్రి వద్ద తాగునీటి బోరు రిపేరుకు వచ్చింది. ఈ సమస్యను ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ దృష్టికి తీసుకుపోగా, ఎమ్మెల్యే ఆదేశాల మేరకు 24 గంటల్లోనే తాగునీటి సమస్యకు పరిష్కారం లభించింది. పాత బోరు సరిగా పనిచేయని కారణంగా అధికారులు వెంటనే స్పందించి కొత్త బోరును ఏర్పాటు చేయడం జరిగింది. 15 వ వార్డు కౌన్సిలర్ కుర్ర రాధ యాదవ్, టీడీపీ నాయకులు యూనిట్ ఇంచార్జ్ తుపాకుల వెంకటరమణలు దగ్గరుండి బోరు పనులు చేయించారు. సమస్యపై వెంటనే స్పందించిన తాగునీటి సమస్య తీర్చిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కు వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు..

## ఉల్లి రైతులకు నష్ట పరిహారం క్రింద జిల్లా వ్యాప్తంగా రైతులకు రూ.28 కోట్లు పంపిణీ

(మొదటి పేజీ తరువాయి)








రైతులకు మొత్తం రూ.28 కోట్లు జమ చేశారన్నారు. కడప జిల్లాను హార్టికల్చర్ హబ్‌గా మార్చేందుకు డ్రిప్ ఇరిగేషన్‌కు రూ.40,000-50,000 సబ్సిడీ (10% మాత్రమే చెల్లించాలి), ప్లాంటేషన్ పంటలకు (చీనీ, బత్తాయి, నిమ్మ, మామిడి) మొదటి 3 సంవత్సరాలు 90% సహాయం అందిస్తున్నారు. స్మార్ట్ వ్యవసాయం, మార్కెట్ ఇంటెలిజెన్స్ వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నారు. కోల్డ్ స్టోరేజ్‌కు 40% సబ్సిడీ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు రానున్నాయన్నారు. రైతులు మార్కెటింగ్ అవగాహన పెంచుకోవాలని, యూట్యూబ్, రైతు సేవా కేంద్రాల సలహాలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ.. కడప జిల్లా రైతులకు ప్రభుత్వం అండగా నిలిచిందని, ప్రభుత్వం ఎప్పుడూ రైతు సంక్షమానికి కట్టుబడి ఉందని అన్నారు. ఇటీవల ఉల్లి రైతులు నష్టపోయిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా పరిహారం ప్రకటించిందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి బీసీ సంక్షమ శాఖ మంత్రి సవిత గారికి వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెం నాయుడు గారికి ధన్యవాదాలు తెలిపారు. మన జిల్లాకు ఈ పరిహారం రావడంలో జిల్లా కలెక్టర్ గారి ప్రత్యేక చొరవ, శ్రద్ధ చూపడంలోముఖ్యపాత్ర వహించాయన్నారు. రైతుల సమస్యలను ప్రభుత్వానికి అవగాహన చేసి చెప్పి నివేదికలు పంపడం, చర్యలు తీసుకోవడం వల్ల కడప జిల్లా రైతులకు కూడా న్యాయం జరిగిందన్నారు. అలాగే, తాము రైతు కుటుంబం నుండి వచ్చిన వారమని, రైతుల కష్టాలు ఏవో బాగా తెలుసని ఆయన పేర్కొన్నారు. "నేను కూడా రైతు బిడ్డనే చెప్పుకోవచ్చు. వర్షాలు లేకున్నా, కరువు పరిస్థితుల్లోనూ రైతు కష్టపడే ధైర్యం నాకు తెలుసు," అని తెలిపారు. రాష్ట్రంలో ఆర్థిక కష్టాలు ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వం రైతుల పట్ల సానుభూతితోవ్యవహరించిందని చెప్పారు. "జిఎన్ఎస్ఎస్ కాలువ నుంచి నీరు రాకపోయినా, తక్కువ ఖర్చుతో నీటి సరఫరా చేయడానికి కలెక్టర్ సహకారంతో చర్యలు చేపట్టామన్నారు కరువు కాలంలో కూడా నీటి వనరులను సరైన విధంగా ఉపయోగించి రైతులకు ఉపశమనం కలిగించగలిగామన్నారు. వరిగా, రైతు ప్రభుత్వానికి పునాది. రైతు బలంగా ఉంటే రాష్ట్రం బలపడుతుంది. ఈ పరిహారం కార్యక్రమం రైతుల బంధు భావానికి, ప్రభుత్వ సంకల్పానికి ప్రతీకని అన్నారు. ఈ సందర్భంగా ఉల్లి రైతుల నష్ట పరిహారానికి సంబంధించిన మెగా చెక్కును రైతులకు అందజేశారు. ఈ సమావేశంలో జిల్లా ఇంచార్జి జెసి మరియు డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు,నాయకులు పుత్తా నరసింహారెడ్డి, భూపేష్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి చంద్రా నాయక్,మార్కెటింగ్ ఏడి పరిమళ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఎంపీ అవినాష్ వైయస్ కుటుంబంలో పుట్టిన ముసలం

(మొదటి పేజీ తరువాయి)

మా మీద వేయాలనుకున్నరు మీ అంత తెలివి మాకు లేదు అని సిబిఐ వాళ్ళు అరెస్టు చేయడానికి వస్తే మీ అమ్మను అడ్డం పెట్టుకొని హాస్పిటల్ లో ఆడిన నాటకం, అంత తెలివి మాకు లేదు అన్నారు. పులివెందులలో తాగునీటి సమస్యలు, రోడ్ల దుస్థితిపై ఎంపీ దృష్టి సారిం చడం లేదని, స్థానిక అభివృద్ధిలో ఆయన పూర్తిగా వైఫల్యం చెందారని విమర్శించారు. మట్కా, జూదం, అక్రమ మైనింగ్‌లో అవినాష్ రెడ్డి అనుచరుల హస్తం ఉందని, వీటన్నింటినీ ఆధారాలతో నిరూపిస్తామని సవాల్ చేశారు. నేను ఒక విషయం మాట్లాడితే వాళ్ళు వేరే మాట్లాడుతున్నారన్నారు. ఎర్రబల్లి చెరువుకు గ్రావిటీ ద్వారా నీళ్ళు ఎందుకు విడుదల చేయించాలేక పోయారో , మీ సహచరుడు దేవిరెడ్డి శివ శంకర్ రెడ్డి , కుమార్తె మీ సోదరుడు మధు వందల ఎకరాల భూమి కబ్జా చేసింది వాస్తవం కాదా ఈ రెండిటి కి సూటిగా సమాధానం ఇవ్వాలి అని ఎంపీకి సవాల్ విసిరారు. వైయస్సార్ తన పరిపాలనలో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి కొంతవరకు రుణం తీర్చుకున్నారని కానీ జగన్ మోహన్ రెడ్డి పరిపాలన కాలంలో ఏ మేరకు పులివెందుల అభివృద్ధి చేశారో చెప్పాలన్నారు. పాడ నిధుల కింద పనులు చేసి బిల్లులు కాక ఈ ప్రాంత కార్యకర్తలు ఇబ్బంది పడుతుంటే తోపు దుర్తి ప్రకాష్ రెడ్డికి మాత్రం చేసిన పనులుకంటే అదనపు చెల్లింపులు చేశారు అని విమర్శించారు. పాపాగ్ని నది కుమారకాలువ వద్ద ప్రభుత్వం ఇసుక రీచ్ ఏర్పాటు చేసింది అని అక్కడ నుంచే విక్రయాలు జరుగుతున్నాయి తప్ప మీ పాలనలో లాగా ఎక్కడ అంటే ఆక్కడ దోచుకోలేదు అన్నారు. పులివెందుల హౌసింగ్ లో 10% ఎక్కువ డబ్బులు డ్రా చేశామని వాళ్లే ఒప్పుకున్నా రన్నారు.తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి హై కోర్టులో స్టే వేసేటప్పుడు పులివెందుల హౌసింగ్‌ను ఆస్టేలో వేయకుండా ఎందుకు మాట్లాడలేదన్నారు. ఇప్పుడు ఆ పది శాతం ఎక్కువ డ్రా చేసిన డబ్బులు ఎవరు కడతారని ఆ డబ్బులు మీరు కడతారా అని బీటెక్ రవి ప్రశ్నించారు. ఒక్క రూపాయి అవినీతి చేశానని నిరూపిస్తే రాజకీయాలు వదులుకుంటా అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్, పట్టణ అధ్యక్షులు,విద్యాశాఖ డైరెక్టర్ ప్రసాద్ రెడ్డి , బీసీ నాయకులు ఓబులురెడ్డి యాదవ్ పాల్గొన్నారు.

## రైతు రాజ్యం తేవడమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

వారికి సగౌరవం అందించేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని, అన్నదాత సుఖీభవ తో రైతులకు మేలు చేస్తూనే వారికి కావలసిన అన్ని సౌకర్యాలు వసతులు కల్పించేందుకు, రైతు తలెత్తుకునేలా అన్ని కార్యక్రమాలు చేపడుతున్నామని ఆమె తెలియజేశారు. భవిష్యత్తులో ప్రతి రైతు సుభిక్షంగా తమ పంట సాగు చేసుకుని అమ్ముకునేలా చర్యలు ఉంటాయని, రైతులకు అన్యాయం చేసే దళారుల భరతం పడతామని ఆమె తెలియజేశారు.

**మనసున్న ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలి,,**

రాష్ట్రంలోని అన్ని వర్గాలను, ముఖ్యంగా రైతుల పక్షపాతిగా పనిచేస్తున్న మనసున్న ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలవాలని, నిరంతరం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న రాష్ట్రాన్ని గట్టు ఎక్కించేందుకు పెట్టుబడులు తీసుకువస్తూ, మరోవైపు అన్నపూర్ణగా పేరుగాంచిన ఆంధ్ర రాష్ట్ర రైతులను కాపాడేందుకు, వారికి అండగా నిలిచేందుకు, వారిని స్వగౌరవంగా నిలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. మంచి చేసే ప్రభుత్వంపై బురద జల్లేందుకే ప్రతిపక్షం పనిచేస్తుందని, అలాంటి ప్రతిపక్షనికి ప్రజలే బుద్ధి చెబుతారని, 2024 ఎన్నికల్లో బుద్ధి చెప్పిన నేటికీ మారకుండా అసత్య ఆరోపణలతో ప్రజలను మభ్యి పెట్టాలని చూస్తున్నారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు నాయకులు, రైతులు పాల్గొన్నారు.




## పాస్‌పోర్టు పోయినది

దూదేకుల పీరయ్య, 48 సం॥లు. S/o సిద్దయ్య, సత్యవోలు, పోస్ట్, రాచర్ల మండలం, గిద్దలూరు తాలూకా, ప్రకాశం జిల్లా, పాస్‌పోర్టు నెం. R0604999. 04-01-2026వ తేదీ ఉదయం నాకు ఆరోగ్యం సరిగా లేక హాస్పిటల్‌కి వెళ్ళటకు, పోరుమామిళ్ల బస్టాండ్ నుంచి గిద్దలూరుకి వెలుతుండగా కలసపాడు దాటిన తర్వాత మార్గమధ్యంలో నాకు యూరిన్ రావడంతో బస్సు కండక్టర్ పర్మిషన్‌తో కిందికి దిగి యూరిన్ పోసుకొని వచ్చి చూసుకు నేసరికి నా బ్యాగులో ఉన్న నా బట్టలు నా పాస్‌పోర్టు మిస్సయినది. నేను ప్రస్తుతం ఐదు సంవత్సరాల నుండి పోరుమామిళ్ల టౌన్ టిప్పర్ గౌస్ వీధిలో నివాసం ఉంటున్నాను.

## ప్రజల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్న వాటర్ మెన్ శ్రీకాంత్

### నగర పంచాయతీ ప్రజలకు నీరు వదలడంలో అలసత్వం



బి.కొత్తకోట,మేజర్ న్యూస్: నగర పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రి ఏరియాలో పనిచేస్తున్న వాటర్ మెన్ శ్రీకాంత్ దురుసు ప్రవర్తనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ప్రజలు నీళ్లు ఎప్పుడు వదులుతావని అడిగితే వదిలినప్పుడు పట్టుకోండి,వదిలేదేలే,ఎవరికి చెప్పుకుంటారు చెప్పుకోమని నిర్లక్ష్యపు సమాధానాలు ఇస్తున్నాడు.దీంతో ఖాళీ బిందెలతో గవర్నమెంట్ హాస్పటల్ రోడ్డుపై బైఠాయించి మహిళలు ఖాళీ బిందెలతో ధర్నా నిర్వహించారు.స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ రోడ్డులో నెల రోజుల నుండి నీరు రావడం లేదని ఆందోళన చేశారు.వాటర్ మ్యాన్ కి వ్యతిరేకంగా పెద్దఎత్తున నిదానాలు చేశారు.వాటర్ మ్యానుగా పనిచేస్తున్న శ్రీకాంత్ ఔట్సోర్సింగులో స్లీపరుగా ఉన్న వ్యక్తి స్లీపరుగా జీతం తీసుకుంటూ వాటర్ మ్యానుగా కొనసాగడం ఏమిటని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎవరి ప్రోత్సాహంతో తనకు కేటాయించిన స్లీపర్ పని కాకుండా వేరే పని ఎలా చేస్తున్నాడని పలువురు ప్రజలు ప్రశ్నించారు.స్పందించిన కమిషనర్ జి.వి పల్లవి బి.కొత్తకోట పట్టణంలోని గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గరకు వచ్చి ప్రజలతో మాట్లాడి ఇది పునరావృతం కాకుండా చూసుకుంటానని,ప్రజల పట్ల దురుసుగా మాట్లాడిన వాటర్ మెన్ శ్రీకాంత్ ను ఈ లైన్ వాటర్ మ్యానుగా తొలగిస్తానని తనపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని ప్రజలకు హామీ ఇవ్వడంతో సమస్య సద్దుమణిగింది.కమిషనర్ తో పాటు మేనేజర్ రాము,ఇంజనీర్ ఏఈ లోకేష్ రెడ్డి,మున్సిపల్ ఆర్.ఐ రెడ్డి మస్తాన్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టాదారుని పాస్ పుస్తకాలు పంపిణీ

### భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి
### సింగల్ విండో అధ్యక్షులు దశరథ రామానాయుడు



సిద్ధవటం మేజర్‌న్యూస్ : భూముల విషయంలో ఎదురవుతున్న సమస్యలను తొలగిస్తూ కూటమి ప్రభుత్వం కొత్త పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేస్తుందని సింగల్ విండో అధ్యక్షులు దశరథ నాయుడు తెలిపారు మండలంలోని బాకరాపేట గ్రామం సచివాలయంలో మందపల్లి గ్రామ రైతులకు కొత్త పట్టాదారుల పాస్ పుస్తకాలను పంపిణీ చేపట్టారు ఈ సందర్భంగా మంగళవారం సింగల్ విండో అధ్యక్షులు దశరథ రామా నాయుడు మాట్లాడుతూ గత వైసిపి పాలనలో రైతు భూమికి సంబంధించిన పట్టాదారు పాస్ పుస్తకంలో జగన్మోహన్ రెడ్డి చిత్రం పెట్టడం పట్ల రైతు తమ భూ హక్కు కోల్పోయినట్లు రైతులు ఎంతోమంది ఇబ్బంది పడ్డారని వైసీపీ ప్రభుత్వంలో రీ సర్వే పేరుతో జరిగిన గందరగోళాన్ని స్వస్తి పలుకుతూ రైతులకు భరోసా కల్పిస్తూ ఈ కార్యక్రమం కొనసాగుతుందని ప్రతి రైతు భూ హక్కు కలిగే విధంగా కూటమి ప్రభుత్వం నూతన విధానంతో పాస్ పుస్తకాలు మంజూరు చేసిందని తెలిపారు మండల తాసిల్దార్ ఆకుల తిరుమల బాబు మాట్లాడుతూ రైతు పట్టాదారు పుస్తకానికి ఎటువంటి డబ్బులు చెల్లించిన అవసరం లేదని రైతులకు ఏదైనా సమస్యలు ఉంటే పరిష్కారం చేస్తామని రైతులను ఉద్దేశించి ఉన్నారు రాష్ట్ర దూదేకుల సంక్షమ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ వీరభద్రుడు మాట్లాడుతూ రైతులకు ఉన్న అపోహలు పూర్తిగా తొలగించి నూతన విధానంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సారథ్యంలో నూతన పట్టాదారు పుస్తకాలు పంపిణీ చేయడం పట్ల రైతులకు తమ భూముల హక్కు కల్పించిందని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తుర్ర చిన్నక్క, నిత్య పూజ స్వామి దేవస్థానం చైర్మన్ జంగిటి రాజేంద్రప్రసాద్ యాదవ్ , రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి కాడే శ్రీనివాసులు నాయుడు, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి వీరనాల రామచంద్ర, సర్పంచ్ ప్రతినిధి, తుర్ర ప్రతాప్ నాయుడు, ఉప సర్పంచ్ ప్రతినిధి నరసింహారెడ్డి, వీఆర్వో హరికృష్ణ, రెవెన్యూ సిబ్బంది, రైతులు,గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ వితరణ

### సేవ అన్న పదానికి స్ఫూర్తిదాయకుడు రాజుకుంట నరసింహ - రాజు కుంట నరసింహకు తల్లిదండ్రుల అభినందనల వెలువ



చిట్వేలి మేజర్‌న్యూస్ : చిట్వేలి మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు రాస్ట్రోపాధ్యయ సంఘం, రూపొందించిన స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం జరిగింది. రాబోవు 10వ.తరగతి పబ్లిక్ పరీక్షలను దృష్టిలో ఉంచుకొని అనుభవజ్ఞులైన నిష్ణాతులైన ఉపాధ్యాయ బృందంచే, పబ్లిక్ పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించడమే లక్ష్యంగా రూపొందించబడిన స్టడీ మెటీరియల్ ను చిట్వేలి మండల టిడిపి యువ నాయకులు రాజుగుంట నరసింహ ,ఆర్థిక సహకారంతో మండలంలోని అన్ని ప్రభుత్వ మరియు కస్తూర్బా గాంధీ బాలికోన్నత పాఠశాలల విద్యార్థులకు ఎస్టీయు ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. పుస్తక దాత అయినటువంటి రాజు కుంట నరసింహ, మాట్లాడుతూ భవిష్యత్తు భారతావనికి పునాది మీరు ఉన్నతంగా చదివి అత్యున్నతంగా రాణించాలని ఆకాంక్షించారు. పదవ తరగతి రాయబోవు విద్యార్థులు అందరూ కూడా ఎక్కువ మార్కులతో ఉత్తీర్ణత సాధించి చిట్వేలి మండలానికి జన్మనిచ్చిన తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని విద్యార్థులకు తెలియజేశారు. ఎస్.టి. యూ జిల్లా ఆర్థిక కార్యదర్శి కందల హరినాథ్ మాట్లాడుతూ, రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రూపొందించిన మెటీరియల్ చదవడం ద్వారా ప్రతి ఒక్క విద్యార్థి అత్యధిక మార్కులు సాధించవచ్చని తెలియజేశారు. చిట్వేలి ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుర్గరాజు మాట్లాడుతూ విద్యార్థి దశలో పదవ తరగతికి ఒక ప్రత్యేకమైన ప్రాధాన్యత ఉంటుందని, విద్యార్థులందరూ ఈ మెటీరియల్ ని చదువుకొని రాబోవు 10వ తరగతి పబ్లిక్ పరీక్షల యందు అత్యధిక మార్కులు సాధించి మన మండలానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని విద్యార్థులకు తెలియజేశారు. ఇంతటి విలువైన మెటీరియల్ అందించిన దాతపట్ల మండలములోని పదవ తరగతి విద్యార్థులందరూ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండలంలోని సీనియర్ ఉపాధ్యాయులు కామాటం వెంకటేశ్వర్లు, పోల్లోపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమర్నాథ్, వెంకటరాజు పల్లి ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు సూర్యనారాయణ, కస్తూరిబా గాంధీ బాలికల ఉన్నత పాఠశాల స్పెషల్ ఆఫీసర్ తులసి, చిట్వేలి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులైన భాస్కర్ రెడ్డి,శివ నారాయణ గౌడ్, ప్రవీణ్ కుమార్,మధు, ఈశ్వర్ రాజు,చిన్న బాబు మొదల ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా సర్వజన ఆసుపత్రిలో మెరుగైన వైద్యసేవలు అందించాలి

### వైద్యులకు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సూచనలు - - సిబ్బంది కొరతపై పూర్తిస్థాయి నివేదిక సమర్పించాలని ఆదేశాలు



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రమైన మదనపల్లి పట్టణంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మంగళవారం ఉదయం ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రభుత్వ ఆసుపత్రికి సంబంధించిన ఓపి రిజిస్ట్రేషన్,ఇన్ పేషంట్ రిజిస్ట్రేషన్ రిజిస్టర్లను,రిజిస్ట్రేషన్ ప్రక్రియను,తనిఖీ చేసి పలు అంశాలను ఆసుపత్రి సూపరింటెండెంట్ ను అడగగా సంబంధిత సమాధానాలను ఆసుపత్రి సూపరింటెండెంట్ రమేష్ కలెక్టరుకి వివరించారు.ఆసుపత్రిలోని ఓపి గదులను,ఇన్ పేషెంట్ గదులను,ఐసీయూ వార్డును తనిఖీ చేసి ఆసుపత్రి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు.ఆసుపత్రిలోని అన్ని వార్డులు సక్రమంగా పనిచేయాలని సిబ్బందిని ఆదేశించారు.ఆసుపత్రిలోని మందుల స్టోరేజ్ గదిని తనిఖీ చేసి ఏఏ రకాల మందులు వస్తున్నాయి,ఏ విధంగా స్టోర్ చేస్తున్నారు,ఆన్లైన్లో ఏ విధంగా వివరాలు పొందపరుస్తున్నారు తదితర అంశాలను అక్కడ సిబ్బందిని ఆరా తీశారు.ఆసుపత్రికి వచ్చే మందుల వివరాలను ఈ–ఔషధీ వెబ్సైట్లో నమోదు చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఆసుపత్రిలోని గైనిక్ వార్డును తనిఖీ చేసి అక్కడ చికిత్స పొందుతున్న వారిని డాక్టర్లు సమయానికి వస్తున్నారా,సమయానికి మందులు ఇస్తున్నారా ఎటువంటి భోజనం పెడుతున్నారు,వంటి పలు ప్రశ్నలు అడిగి వివరాలు తెలుసుకున్నారు.ఆరోగ్యశ్రీ రిజిస్ట్రేషన్ ప్రక్రియ,సిటి స్కాన్,ఎంఆర్ఐ తదితర మెడికల్ పరికరాలు అందుబాటులో ఉన్నాయా లేదా అని ఆసుపత్రి సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు.ఆరోగ్యశ్రీ ప్రక్రియ వేగవంతంగా ఉండాలని చికిత్స కోసం వచ్చే వారికి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అనంతరం పుట్టిన పిల్లలకు కేటాయించిన సంరక్షణ విభాగాన్ని తనిఖీ చేసి అక్కడ సిబ్బందికి తగు సూచనలు చేశారు.మెడికల్ ఆక్సిజన్ ప్లాంటును తనిఖీ చేసి ప్లాంట్ ్పాసిటీ ఎంత ఎన్ని రోజులకు వినియోగించుకోవచ్చు ఇటీవల పూర్తిస్థాయిలో ఆక్సిజన్ ఎప్పుడు నింపబడింది తదితర అంశాలను ఆసుపత్రి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రిలో పనిచేస్తున్న సిబ్బంది వివరాలు,సిబ్బంది కొరత,జనరల్ మెడిసిన్,డెర్మటాలజీ,సైకియాట్రి, అనస్థీషియా తదితర విభాగాలకు డాక్టర్లు ఉన్నారా లేదా అని అడిగి,సిబ్బంది కొరతపై పూర్తిస్థాయి నివేదికను సమర్పించాలని ఆసుపత్రి సూపరింటెండెంటును ఆదేశించారు.ఆసుపత్రికి అవసరమయ్యే మెడికల్ పరికరాలు తదితర అంశాలపై నివేదికను సమర్పించాలని ఆదేశించారు.

# క్షత్రస్థాయిలో పరిష్కారానికి నోచుకోని పిజిఆర్ఎస్ అర్జీలు

### - గాలివీడు శంషాద్ బీకి న్యాయం చేయాలని వినతి - రెవిన్యూ మంత్రి,డిజిపిని కోరిన కమ్యూనిస్టు మార్క్సిస్ట్ పార్టీ నాయకులు



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : క్షత్రస్థాయిలో అధికారులు పీజిఆర్ఎస్ అర్జీలు పరిష్కరించడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారని,దీంతో ప్రజలకు న్యాయం జరుగక ఉన్నతాధికారులను ఆశ్రయిస్తున్నారని కమ్యూనిస్టు మార్క్సిస్ట్ పార్టీ నాయకులు మంగళవారం విజయవాడలో రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్,డిజిపి హరీష్ కుమార్ గుప్తాలకు వినతిపత్రం అందజేశారు.అన్నమయ్య జిల్లా,రాయచోటి నియోజకవర్గం గాలివీడుకు చెందిన వృద్ధురాలు షేక్ షంషాద్ బీ (84) భూ సమస్యతో తీవ్ర ఇబ్బంది పడుతోందని,ఆమె సమస్యను పరిష్కరించి న్యాయం చేయాలని కమ్యూనిస్టు మార్క్సిస్ట్ పార్టీ ఎపి రాష్ట్ర కన్వీనర్ గుజ్జుల రమణయ్య,అన్నమయ్య జిల్లా కన్వీనర్ పోరెడ్డి రమణారెడ్డిలు కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నకిలీ పత్రాలతో వృద్ధురాలిని ఇబ్బంది పెడుతున్న నన్నేసాబ్,అఫ్జల్ వారి అనుచరుల దాడులను వారి దృష్టికి తీసుకెళ్లారు.అఫ్జల్ అక్రమాలను అలవాటు చేసుకుని స్థానిక తహసిల్దార్,ఎస్ఐలకు లంచాలు ఇచ్చి తనవైపుకు తిప్పుకున్నాడన్నారు.తహసిల్దార్,ఎస్ఐలు శంషాద్ బీ సమస్యను పరిష్కరించడానికి ఎందుకు వెనుకడుతున్నారని ప్రశ్నించారు.అంతేకాకుండా బాధితురాలికి ఎవరైనా మద్దతు తెలిపితే వారిపై కేసులు పెడతామని బెదిరిస్తున్నారని ఆరోపించారు.ఇటీవల అన్నమయ్య జిల్లాలో భూ కబ్జాలు,కబ్జాదారుల ఆగడాలు అధికమయ్యాయని పేర్కొన్నారు.ఇందుకు షేక్ శంషాద్ బి ఉదంతమే ఉదాహరణ అని వెల్లడించారు.ఈ విషయంపై జిల్లా కలెక్టరుకి వినతి పత్రం అందజేశామని ఆయన సానుకూలంగా స్పందించారన్నారు.అనంతరం బాధితురాలు శంషాద్ బి మాట్లాడుతూ తమకు వ్యవసాయమే జీవనాధారమని భూమిని నమ్ముకుని జీవనం సాగిస్తున్న తమపై నన్నేసాబ్,అఫ్జల్ వారి అనుచరులు తరచూ దాడులు చేస్తూ,భయాందోళనకు గురి చేస్తున్నారన్నారు.వారి నుంచి తమకు రక్షణ కల్పించడంతోపాటు తమ భూమిపైకి రాకుండా గట్టిచర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.జిల్లా కలెక్టర్ న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో కొంత ధైర్యం వచ్చిందని,ఇప్పుడు రెవెన్యూ మంత్రి,డిజిపీలు సానుకూలంగా స్పందించడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు.కబ్జాదారులపై కఠినంగా వ్యవహరిస్తే మరొకరు ఆ తప్పు చేయరని ఆమె తెలిపారు.తనకు అండగా నిలిచిన కమ్యూనిస్టు మార్క్సిస్ట్ పార్టీ నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిస్టు మార్క్సిస్ట్ పార్టీ నాయకుడు హరి,రామచంద్రయ్యలు పాల్గొన్నారు.

## క్రీడల్లో మంచి విజయాలను సొంతం చేసుకోవాలి

ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర

కాంస్య పతకం సాధించిన ఏపి మహిళల గోల్ షాట్ బాల్ జట్టు




**వేంపల్లె. మేజర్‌న్యూస్:** క్రీడల్లో మంచి విజయాలను సొంతం చేసుకోవాలని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర అన్నారు. మంగళవారం ఆ కళాశాలలో కాంస్య పతకం సాధించిన ఏపి మహిళల జట్టుని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్రం, తిరుచిలో ఆల్ ఇండియా ఫెడరేషన్ పోటిలు జరిగాయన్నారు. ఈ పోటిల్లో తమ కళాశాలకు చెందిన విద్యార్థిని ఏపి మహిళల గోల్ షాట్ బాల్ జట్టులో పాల్గొన్నారన్నారు. ఈ పోటిల్లో ఆ జట్టు మూడో స్థానంలో నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.సతీష్, వ్యాయామ అధ్యాపకుడు డా.బాలగొండ గంగాధర్, అధ్యాపకులు సుధాకర్, మాధవరావు, నాగలక్ష్మదేవి, ఓబుల్ రెడ్డి, షఫివుద్దీన్, కిరణ్మయి, అరవింద్, రాజారెడ్డి, పిడి తేజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కలసపాడు పీహెచ్‌సిలో ఆశ డే



**కలసపాడు మేజర్‌న్యూస్:** ప్రతి నెల మొదటి మంగళ వారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో జరిపే ఆశ డే నిర్వహించదమైందని కలసపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డా. శైలజ, డాక్టర్ సాయి తేజ తెలిపారు. సమావేశంలో వారు మాట్లాడుతూ టీకాల ప్రాముఖ్యత ఉపయోగాలు, వ్యాధి నిరోధక టీకాల పట్టిక, టీకాల వల్ల కలుగు లాభాలు, బిడ్డ ఆరోగ్యం , తదుపరి నెలలో వేయద లచిన టీకాలు , గర్భవతికి ఇచ్చే ఎం.సి.పి బుక్ గురించి అవగాహన కల్పించాలని తెలియజేశారు. ప్రభుత్వ ఆసుపత్రులలో కాన్పు చేయించుకోవాలని , తగిన పోషకాహారం తీసుకుంటే తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని వైద్యులు తెలిపారు. ఈ కార్య క్రమంలో హెల్త్ అసిస్టెంట్ రామతీర్థం, ఆరోగ్య కార్య కర్తలు రాములమ్మ, సి.హెచ్.ఓ లు, ఆశలు పాల్గొన్నారు.

## సహకార సంఘ ఉద్యోగుల రిలే నిరాహార దీక్షలు

ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించాలి

యూనియన్ జెఏసి నేతలు



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. గత రెండు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ జెఏసి ఆధ్వర్యంలో ఈ రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా చింతలమడుగుపల్లి సొసైటీ సిఇఓ డి.రామిరెడ్డి మాట్లాడుతూ ధీర్ఘకాల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించి, తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గత ఐదేళ్ల కాలంలో వేతన సవరణ చేయాలని, 2019 ఏడాది తర్వాత చేరిన ఉద్యోగులను రెగ్యులరైజ్, ప్రమాద బీమా రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు పెంచాలని డిమాండ్ చేశారు. అలాగే తమ పదవి విరమణ కాల పరిమితిని 62 ఏళ్లు, గ్రాట్యూయిటీ రూ.10 లక్షల వరకు పెంచాలని కోరారు. వీటి వల్ల ప్రభుత్వానికి ఎలాంటి భారం పడదన్నారు. అయితే వీటి కోసం గత రెండేళ్లుగా కమిషనర్ ని కోరడం జరిగిందని, ఆన్లైన్ నమోదు చేస్తే వీటిని అమలు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. అయినప్పటికీ ఉలుకు పలుకు లేకుండా వ్యవహరిస్తున్నట్లు మండిపడ్డారు. తమ డిమాండ్లను పరిష్కరించకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్లమడక సొసైటీ సిఇఓ సి.వెంకటయ్య, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరింపుతో ప్రాణాలు భద్రం

ప్రతీ ఒక్కరు హెల్మెట్ ధరించి సురక్షతంగా గమ్యం చేరండి

కడప నగరం ట్రాఫిక్ పోలీసుల అవగాహన ర్యాలీ



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** హెల్మెట్ ధరింపుతో ప్రాణాలు సురక్షతమని ప్రతీ ఒక్కరు హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని కడప డి.ఎస్.పి ఎ.వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు 37 వ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా కడప నగరం లో మంగళవారం ట్రాఫిక్ పోలీసులు రోడ్డు భద్రతా నిబంధనల ప్రాధాన్యత వివరిస్తూ కోటిరెడ్డి సర్కిల్ నుండి సంధ్య సర్కిల్ వరకూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతూ ఎక్కువ మంది తలకు గాయం కావడం వల్లే చనిపోతుండటం జరుగుతోందని, ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన తెలిపారు. హెల్మెట్ ధారణతో ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చని సూచించారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల నుండి తమను తాము కాపాడుకోవాలని తెలియజేశారు. దీంతోపాటు రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలన్నారు. ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని, అతివేగం, ట్రిపుల్ రైడింగ్,సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ లాంటివి చేయకూడదని ఆయన తెలిపారు. రోడ్డుపై వెళ్తున్న వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలన్నారు. ఈకార్యక్రమంలో కడప ట్రాఫిక్ సి.ఐ సురేష్ రెడ్డి, ఎస్.ఐ సిద్దయ్య, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గాంధీ విగ్రహానికి ఆర్ఎస్ఎస్ జెండా కట్టడం దురదృష్టకరం

ఖాజీపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డా. ఫయాజ్



**ఖాజీపేట, మేజర్‌న్యూస్:** ఖాజీపేట టౌన్ సెంటర్‌లో ఉన్న జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి ఆర్ఎస్ఎస్ జెండాను కట్టడం అత్యంత దురదృష్టకరమని ఖాజీపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డాక్టర్ ఫయాజ్ పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరంలో మహాత్మా గాంధీ నాయకత్వంలో లక్షలాది మంది ప్రజలు పాల్గొని, ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితంగానే భారత దేశానికి స్వాతంత్రం లభించిందని ఆయన తెలిపారు. గాంధీ ఎప్పుడూ త్రివర్ణ పతాకానికే ప్రతీకగా నిలిచారని, ఆయన చేతిలో ఇటువంటి జెండా ఎప్పుడూ కనిపించలేదన్నారు. ఈ ఘటనపై సంబంధిత అధికారులు స్పందించకపోవడం ప్రజాస్వామ్య వ్యవస్థపై అ నుమానాలు కలిగిస్తోందని, రాజ్యాంగ విలువలకు విరుద్ధమైన చర్యలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డా. ఫయాజ్ డిమాండ్ చేశారు.

## పౌరసరఫరాల శాఖ గోదాము తనిఖీ

-సివిల్ సప్లై జిల్లా మేనేజర్ నాగ సుధామణి



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** పట్టణ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఉన్న పౌరసరఫరాల శాఖ గోదామును సివిల్ సప్లై జిల్లా మేనేజర్ నాగ సుధామణి మంగళవారం సందర్శించారు. ఈ మేరకు ఆమె గోదాములోని సామాగ్రి నిల్వలను రికార్డులను పరిశీలించారు. తరుగు లేకుండా తూకంతో సమయానికి సరుకులను రేషన్ షాపులకు సరఫరా చేయాలని సంబంధిత అధికారులకు తెలియజేశారు. డీలర్లకు రేషన్ బియ్యం తూకాలలో అవకతవకలు జరుగుతే అందుకు సంబంధించిన వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గోదాము ఇన్చార్జి, డిటి పాల్గొన్నారు.

## చదువు ఆటలు రెండూ అవసరమే

ఎంపీపీ స్కూల్ విద్యార్థులతో మమేకమైన :ఎస్సై శివ నాగిరెడ్డి



**వల్లూరు మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని ఎంపీపీ ప్రభుత్వ పాఠశాలను ఎస్సై శివ నాగిరెడ్డి సందర్శించి, అక్కడ చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులతో స్నేహపూర్వకంగా మమేకమయ్యారు, పాఠశాలలోని వసతులు, భోజనం, ఆట స్థలాలు తదితర సౌకర్యాల గురించి చిన్నారులను అడిగి తెలుసుకున్నారు, ఈ సందర్భంగా చిన్నపిల్లలతో సరదాగా మాట్లాడుతూ వారిని అలరిస్తూ నాలుగు మాటలు చెప్పారు, చిన్న వయసు నుంచే చదువుపై ఆసక్తి పెంచుకోవాలని, చదువుతో పాటు ఆటలు కూడా ఎంతో అవసరమని విద్యార్థులకు సూచించారు, ఆటల ద్వారా మానసిక ఉల్లాసం పెరిగి, చదువులో మరింత మెరుగైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతులతో పాటు ఆటల కోసం కూడా సదుపాయాలు కల్పించబడుతున్నాయని, ఈ అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు, చిన్న వయసులోనే చదువు ప్రతి ఒక్కరికీ అలవడితే భవిష్యత్తు మరింత సులభంగా ఉంటుందని పేర్కొన్నారు.

## ఎంపీ మేడ రఘునాథ్ రెడ్డి వజ్రం లాంటివాడు

వైఎస్ఆర్సిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి ఏకుల రాజేశ్వర్ రెడ్డి



కడప, మేజర్‌న్యూస్ : రాజ్యసభ సభ్యుడు మేడా రఘునాథ రెడ్డి వజ్రం లాంటివాడు వైకాపా నేతల కోరిక మేరకు ఎంపీ లాడ్స్ నిధుల మంజూరుకు సిఫార్సు లేఖలిచ్చారనడం మంచి కాదు ఆ నిధులు జిల్లా పరిషత్ క్రింద ఇచ్చిన నిధులు ఎంపి నిధులు ప్రజాప్రయోజన పనులే చేస్తారనే ఉద్దేశంతో నిధుల కేటాయింపునకు సిఫార్సు చేస్తారు కాని మేడా రఘునాథ్ రెడ్డి పేద ప్రజల కోసం పాటుపడే నాయకుడు మేడా రఘునాథ్ రెడ్డి ని మాట్లాడటం ఏమాత్రం సమంజసం కాదని వైసిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి ఏకుల రాజేశ్వరి రెడ్డి మండిపడ్డారు. మంగళవారం ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ ఎంపీ మేడా రఘునాథరెడ్డి పేదల పాటి పెన్నిధి ఎవరికి ఏమి అవసరం వచ్చినా దేవుడుల ఆదుకొని ప్రజల ప్రజాప్రయోజనాలకు ఎన్నో పనులు చేయించాడన్నారు. అలాంటి వారిని ఇలా దృశప్రచారం చేయడం ఏమాత్రం సరి కాదన్నారు. ఎంపీ ల్యాండ్ నిధులు ఎవరికి అవసరం అయితే వారికి ఇవ్వడం ఆయన నైజం అన్నారు. మేడ రఘునాథరెడ్డి అంటే ప్రజలలో ఒక వజ్రం లాంటి మనిషి అని ఆయనపై ఇలాంటి తప్పుడు ప్రచారం తప్పుడు మాటలు మాట్లాడడం సరికాదన్నారు. జిల్లా పరిషత్ నిధులైన ఏ నిధులైన ఏ పార్టీ వారి కైనా అవసరమే అందుకు నిధులు ఇవ్వడం మంచిదే కదా రఘునాథ్ రెడ్డి పై మాట్లాడే అర్హత మీకు లేదని మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా మాట్లాడాలని హెచ్చరించారు.

## దాదిరెడ్డి పల్లెలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

మండల వ్యవసాయ అధికారి ఎం.సరస్వతి




కమలాపురం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దాదిరెడ్డిపల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించిన మండల వ్యవసాయాధికారి, ఎం,సరస్వతి. క్షేత్రస్థాయిలో మినుము వేరుశనగ పంటలను పరిశీలించినారు. ప్రతి రైతు తప్పనిసరిగా ఈ పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. చీడపీడల నివారణకు ప్రకృతి వ్యవసాయ పద్ధతిలోలు తయారు చేసే నీమాస్త్రం బ్రహ్మాస్త్రం అజ్ఞాస్త్రం తూటికాడ కషాయం మరియు తెగుళ్ల నివారణకు పేడ మూత్రం ఇంగువ ద్రావణం, పుల్లటి మజ్జిగ ద్రావణం వాటి తయారీలను తెలిపారు. జిప్సము వేరుశెనగ వేసే రైతులు పూత దశలు అనగా 40 నుంచి 45 రోజుల మధ్యకాలంలో ఎకరాకు 200 కేజీల చొప్పున వాడాలని తెలిపారు కావలసిన రైతులు రైతు సేవ కేంద్ర సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రశాంతి, శ్రీ లత, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
KADAPA కడప జిల్లా
బుధవారం
07 జనవరి 2026

## పీలేరు రాజీవనగర్ కాలనీ డ్రైనేజీ సమస్యపై ఎట్టికేలకు స్పందించిన పంచాయతీ అధికారులు



పీలేరు మేజర్ న్యూస్ : పీలేరు పట్టణం లోని రాజీవనగర్ నగర్ కాలనీ లో గత మూడు రోజుల క్రితం డ్రైనేజ్ సమస్య గురించి సూర్య దినపత్రిక ప్రచురించిన దానికి మంగళవారం పంచాయతీ అధికారులు స్పందించి డ్రైనేజ్ వాటర్ ఫ్లోకీ సంబంధించిన పనులు,పూడికలు మొదలైన పనులు చేసి డ్రైనే సమస్యలను తీర్చడం జరిగింది. ఇందుకు సంబంధించి స్థానిక టిడిపి నాయకులు కాలనీ మనీ స్పందించి పని చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేస్త్రి భాస్కర, పంచాయతీ తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేని అక్రమ చర్చి కట్టడాలు ఆపాలి

**విశ్వహిందూ పరిషత్ ప్రఖండ కార్యదర్శి**



ఓబులవారిపల్లె మేజర్న్యూస్ : రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లి మండలం పరిధిలోని పెద్ద ఓరంపాడు పాడు గ్రామ పంచాయతీ పరిధిలో అక్రమ చర్చ్ కడుతూ ఉంటే విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కి , ఎండిఓ కి ఇది అక్రమంగా కట్టడుతున్న చర్చును నిలుపుదల చేయాలని గతంలో 17 డిసెంబర్ 2025 న వినతి పత్రం అందజేశారు. ఎంఆర్ ఓ ఉత్తర్వులు మేరకు ఆ సమయంలో వి ఆర్ ఓ ద్వారా ఆపిన చర్చి పనులు, పర్మిషన్ తీసుకుని కట్టాల్సిన చర్చి పనులు, ఎలాంటి పర్మిషన్ లేకుండా మరల ఆ చర్చి పనులు తిరిగి ప్రారంభించారు.అధికారుల నిర్లక్ష్యం వల్ల అక్రమ కట్టడాలు పెరుగుతున్నాయని విశ్వహిందూ పరిషత్ డిమాండ్ చేస్తున్నారు.ఈ చర్చి విషయం ప్రభుత్వ అధికారులకు తెలిసిన కూడా ఇటువంటి చర్యలు తీసుకోలేదు. ఇవాళ మరల విశ్వహిందూ పరిషత్ వారు వెళ్లి అధికారులను ప్రశ్నిస్తే ఆపుతామని చెప్పారు.సంబందిత అధికారులు మొదటగానే దీని మీద సరైన చర్యలు తీసుకొని ఉంటే మరల వాళ్ళు కట్టడానికి సాహసం చేయలేరు. దీనిపై ఇప్పటికైనా అధికారులు సరైన చర్యలు తీసుకోవాలని విశ్వహిందూ పరిషత్, ప్రఖండ కార్యదర్శి డిమాండ్ చేస్తున్నారు.

## గణతంత్ర దినోత్సవ పరేడ్‌కు గురుకుల విద్యార్థి ఎంపిక

**అభినందించిన పాఠశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు**



బి.కొత్తకోట,మేజర్ న్యూస్ : జనవరి 26,2026న జరుగబోయే గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా నిర్వహించబడే రిపబ్లిక్ డే పరేడ్‌లో పాల్గొనేందుకు బి.కొత్తకోట డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న బి.సంతోష్ అనే విద్యార్థి ఎంపికయ్యాడు.ఈ సందర్భంగా మంగళవారం ఎంపికైన విద్యార్థిని బి.సంతోష్ తోపాటు పీడీ శివప్రసాద్,పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్.ప్రసాద్ మండల విద్యాధికారి భీమేశ్వరాచారి ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.ఈ విజయం పాఠశాలకు మరియు గురుకుల విద్యార్థులకు గర్వకారణమని వారు పేర్కొన్నారు.భవిష్యత్తులో ఈ విద్యార్థి మరిన్ని అవకాశాలు అందుకోవాలని వారు ఆకాంక్షంచారు.

# టిడిపి అన్నదానానికి 15 టన్నుల కూరగాయలు వితరణ

**- తంగాల వేణుగోపాల్ ఛారిటబుల్ ట్రస్ట్,బలిజ సేవా సమితిచే తరలింపు**

**- శ్రీవారి సేవలో భాగస్వాములు కావడంపై హర్షం**

మదనపల్లె,మేజర్ న్యూస్ : ప్రతినిత్యం లక్షలాది మంది భక్తులకు ఉచిత అన్నప్రసాదం అందించే కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవెంకటేశ్వర స్వామి చెంతన నెలవైన వెంగమాంబ నిత్య అన్నదాన పథకానికి మదనపల్లె బలిజ సేవా సమితి,తంగాల వేణుగోపాల్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆద్వర్యంలో 15 టన్నుల కాయగూరలు వితరణ చేయడం జరిగిందని ఏఎంసి చైర్మన్,బలిజ సేవా సమితి నాయకులు జంగాల శివరామ్ తెలిపారు.అబశ్రీశ్రీమంగళవారం ఉదయం మదనపల్లె టమోటా మార్కెట్ లో శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్ట్ నుంచి వచ్చిన వాహనంలో కాయగూరలు నింపడం జరిగింది. ఈ కార్యక్రమానికి బలిజ సేవా సమితి నాయకులు బిపిఎల్ విజయ్ కుమార్,భాస్కర్,పగడాల సూర్యనారాయణ,శ్రీనివాస సూపర్ మార్కెట్ శ్రీనివాసులు,మదన్ మోహన్,కోటవారిపల్లి వేణు,రాజభవన్ రాజా,జింకా వెంకట చలపతి,పూల నాగరాజు,పలమనేరు బలిజ అభ్యుదయ సేవాసమితి రవి,ఉదయ్ కుమార్,సీతక యుగంధర్,బోర్‌వెల్ సుధాకర్,విజయలక్ష్మ శ్రీనివాసులు తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా 15 టన్నుల కాయగూరలు వాహనంలో బలిజ సేవా సమితి నాయకులే తమ చేతుల మీదుగా నింపడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీవారి నిత్యాన్నదాన పథకానికి




కాయగూరలు పంపించడం పూర్వజన్మ సుకృతమన్నారు.స్వామివారి ఆశీస్సులతో తమకు భక్తులకు అన్నదానం చేసే సేవ కార్యక్రమంలో పాలుపంచుకునే అవకాశం దక్కిందని అన్నారు.స్వామి వారి కృపకటాక్షలతోనే ఈ భాగ్యం దక్కిందని,ఎప్పుడూ ఇలాంటి అవకాశం దొరికిన సద్వినియోగం చేసుకుని,స్వామి వారికి సేవలు చేస్తామని ప్రకటించారు.అదేవిధంగా బిపీఎల్ పుట్టినరోజు కావడంతో ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో బలిజ సేవాసమితి నాయకులు పాల్గొన్నారు.

# నూతన జిల్లాకు మదనపల్లి పేరును కొనసాగిస్తేనే సార్ధకత

**అన్నమయ్య పేరునే కొనసాగిస్తూ జిల్లా కేంద్రం ఏర్పాటుతో గందరగోళం**

**- మదనపల్లి పేరును ఖరారు చేసి ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి**

**- కాంగ్రెస్,సీపీఐ,బహుజన సేన పార్టీల నాయకుల డిమాండ్**

**మదనపల్లె టౌన్,మేజర్న్యూస్ :** మదనపల్లి కేంద్రంగా జిల్లాను ఏర్పాటు చేసిన కూటమి ప్రభుత్వం మాట నిలబెట్టుకున్నప్పటికీ,మదనపల్లి పేరునే యథవిధిగా కొనసాగిస్తూ మరో మెలిక పెట్టడంతో ప్రజలలో గందరగోళం నెలకొందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్,బహుజన సేన అధ్యక్షులు శ్రీ చందు,సీపీఐ నియోజకవర్గం కార్యదర్శి_.మురళిలు పేర్కొన్నారు.మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎస్.రెడ్డి సాహెబ్ అధ్యక్షతన విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన జిల్లా ఏర్పాటుతో ప్రజల ఆకాంక్ష నెరవేరిందనుకునే లోపే అన్నమయ్య జిల్లా పేరునే కొనసాగిస్తామని కూటమి ప్రభుత్వం ప్రకటించడంతో ఇక్కడ ప్రజల ఆశలపై నీళ్లు చల్లినట్లయిందన్నారు.నూతన జిల్లా ఏర్పాటును తాము స్వాగతిస్తున్నామని,వంద సంవత్సరాల చరిత్ర కలిగిన మదనపల్లి పేరు పెట్టకపోవడం ఇక్కడ ప్రజల మనోభావాలను అవమానించడమేనన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల సందర్భంగా మదనపల్లె జిల్లాగా చేస్తామని హామీ ఇచ్చారని,కానీ నేడు మదనపల్లె ప్రజల ఆకాంక్షను గౌరవించలేదని,మదనపల్లె జిల్లాగా ప్రకటిస్తామని హామీ ఇచ్చి,ఇప్పుడు కేవలం జిల్లా కేంద్రంగా మాత్రమే చేశారని,కూటమి ప్రభుత్వం మదనపల్లె ప్రజలకు ఇచ్చిన మాట తప్పుతోందన్నారు.కూటమి ప్రభుత్వం అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి నుండి మదనపల్లెకు మారిస్తే,రేపు ప్రభుత్వం మారితే మదనపల్లి జిల్లా కేంద్రం వేరొక చోటకి మార్చరు అనే గ్యారంటీ ఉందా అని ప్రశ్నించారు.ఎవరి రాజకీయ ప్రయోజనం కోసం మదనపల్లెకు అన్యాయం చేశారని ప్రశ్నించారు.పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబంపై కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు కోసం మదనపల్లి జిల్లాకు



అన్యాయం చేస్తున్నారని,మీ రాజకీయ ప్రయోజనాల కోసం మదనపల్లి ప్రజల ఆకాంక్షను దెబ్బతీయొద్దన్నారు.మదనపల్లెకు ఒక ప్రత్యేక చరిత్ర ఉందని,ఈ ప్రాంత ప్రజలందరూ మదనపల్లె జిల్లాను కోరుకుంటున్నారని,ప్రజల ఆకాంక్షను,అభిప్రాయాలను గౌరవించాలని ప్రజల అభిప్రాయం మేరకు మదనపల్లె జిల్లాగా ప్రకటించాలన్నారు.మదనపల్లె పేరుతో జిల్లాగా ప్రకటించేంతవరకు కలిసి వచ్చే రాజకీయ పార్టీలు,ప్రజాసంఘాలను కలుపుకొని పెద్దఎత్తున పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ ఎస్. బాషా,నాగరాజ,మహబూబ్ పీర్,మహమ్మద్ అలీ,మొహమ్మద్ రఫీ మరియు సిపిఐ పట్టణ కార్యదర్శి మాధవ్,బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు కరామత్ బాషా,గౌస్ పీర్,రామాంజులు,భూపతి తదితరులు పాల్గొన్నారు.

# రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న సహకార సంఘ ఉద్యోగులు

రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్: సహకార సంఘ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరిం చాలని సహకార ఉద్యోగుల సంఘం అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సి వి సుబ్బారెడ్డి డిమాండ్ చేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార సంఘాల ఉద్యోగస్తుల యూనియన్ల ఐక్యవేదిక పిలుపు మేరకు ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా సహకార సంఘాల ఉద్యోగస్తుల డిమాండ్ల సాధన కోసం రాష్ట్రంలోని అన్ని సహకార సంఘాల ఉద్యోగస్తులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఇందులో భాగంగా అన్నమయ్య జిల్లా సహకార సంఘాల ఉద్యోగస్తులు మంగళవారము రాయచోటి పట్టణంలోని డిసిసి బ్యాంక్ ఎదుట రెండవ రోజు రిలే నిరాహార దీక్ష కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి ఆంజనేయులు మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న ఉద్యోగస్తుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని గత నెల రోజులుగా జరుగుతున్న ఈ ఆందోళన కార్యక్రమాలను కమిషనర్ పట్టించుకోకుండా సహకార సంఘాల మీద ఉన్న అక్కసుతో సహకార సంఘాల ఉద్యోగస్తుల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీస్కుళ్లకుండా అడ్డుపడుతున్నారని ఆరోపించారు. 2019 తర్వాత సహకార సంఘాలలో పనిచేస్తున్న ఉద్యోగస్తులను పర్మినెంట్ చేయాలని,రిటైర్మెంట్ వయస్సు 62 ఏళ్లకు పెంచాలని,రిటైర్మెంట్ బెనిఫిట్స్ 10 లక్షల పెంచాలని, సహకార సంఘాల ఉద్యోగస్తులకు డిఎల్ఎస్ఎఫ్ ఫండ్ ఏర్పాటుచేసి దాని ద్వారా జీతాలు చెల్లించాల న్నారు. లేని పక్షంలో ఆమరణ నిరాహార దీక్షకు




కూడా వెనుకాడబోమని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ రిలే నిరాహార దీక్షలకు మద్దతుగా తెలుగుదేశం పార్టీ 12వ వార్డ్ ఇంచార్జి రామ్మోహన్ రెడ్డి మరియు కాంట్రాక్టర్ ఆంజనేయులు తెలుగుదేశం పార్టీ నాయకుడు షేక్ జాఫర్ సంఘీభావం తెలిపారు. అలాగే కో- ఆపరేటివ్ అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షుడు ప్రకాష్, కో-ఆపరేటివ్ అసిస్టెంట్ రిజిస్టార్స్ టి మధుగారు మరియు సురేష్ రిలే నిరాహార దీక్షకు విచ్చేసి సంఘీభావం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుప్పం రెడ్డి బాబు అన్నమయ్య జిల్లా సహకార సంఘం ,రాష్ట్ర నాయకులు సాబ్జాన్, ఆంజనేయరెడ్డి,జాఫర్,రెడ్డెప్పరెడ్డి,లక్ష్మనారాయణ,హరి,సహకార సంఘాల సీఈఓ లు,సిబ్బంది పాల్గొన్నారు.

## తూతూ మంత్రంగా మండల సర్వసభ్య సమావేశం



ఖాజీపేట మేజర్‌న్యూస్ : ఖాజీపేట మండలంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశం తూతూ మంత్రంగానే ముగిసింది. ప్రజాప్రతినిధులు లేవనెత్తిన కీలక సమస్యలను సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో తీవ్ర అసంతృప్తివ్యక్తమైంది. కొంతమంది అధికారులు సమావేశానికి హాజరుకాకపోగా, హాజరైన అధికారులు కూడా తమ శాఖలకు సంబంధించిన అంశాలు వినిపించకుండానే మధ్యలోనే వెళ్లిపోయారని ఎంపీటీసీలు, సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారంపై ఎలాంటి స్పష్టత లేకపోవడంతో సమావేశం ప్రజలకు ఉపయోగపడలేదని విమర్శలు వెల్లువెత్తాయి. అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిరసనగా పలువురు ఎంపీటీసీలు, సర్పంచులు సర్వసభ్య సమావేశం మధ్యలోనే వెళ్లిపోయారు.

## జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే పుట్టా



మైదుకూరు మేజర్‌న్యూస్ : మైదుకూరు పట్టణంలో 37వ జాతీయ రహదారి భద్రత వారోత్సవాల ర్యాలీ బద్వేల్ రోడ్డు మార్కెట్ కూడలి నుండి రాయల కూడలి వరకు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ చేపట్టిన పోలీసులు. ఈ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్. ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ కుటుంబానికి ఆధారమైన ఎంతో మంది వ్యక్తులు ప్రమాదాల్లో చనిపోతున్నారు.. రోడ్డు ప్రమాదాల అవగాహన యువకులకు చాలా అవసరం.. చిన్నపిల్లలు వాహనాలు నడపడం అవగాహన లేకపోవడం కూడా ప్రమాదాలకు కారణం. పోలీసు యంత్రాంగం రోడ్డు ప్రమాదాలపై నిరంతరం చర్యలు చేపట్టాలి. చిన్నపిల్లలు ప్రమాదాలకు గురై చనిపోతే ఆ కుటుంబం దుఃఖంలో మునుగుతుంది. పోలీసుల ,ప్రజలు ,తల్లిదండ్రులు అందరూ బాధ్యతగా వ్యవహరిస్తేనే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చు అని తెలియజేశారు. డి.ఎస్.పి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మన ప్రాణాన్ని మనం కాపాడుకోవాల్సిన బాధ్యత మనపైనే ఉంటుంది. రోడ్డు ప్రమాదాల ను గణనీయంగా తగ్గించాలన్న ఉద్దేశంలో భాగంగానే ప్రభుత్వం మాసోత్సవాలను నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ రమణారెడ్డి,ఎస్సై చిరంజీవి, పోలీసు సిబ్బంది, కమిషనర్ రంగస్వామి, వ్యవసాయ ఉపాధ్యక్షుడు ధనపాల జగన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏపీ రవీంద్ర, పట్టణ అధ్యక్షుడు దాసరిబాబు, మిల్లుశీను, సుధాకర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## యుపిహెచ్ సిపిహెచ్‌సిలలో ఆశా డే



పులివెందుల మేజర్‌న్యూస్: కడప జిల్లా వైద్య ఆరోగ్య శాఖ నుంచి డిప్యూటీ డెమో ప్రసన్నలత కోరకుంటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు నగరి గుట్ట యు పీహెచ్ సి నందు ఆషా డే మీటింగ్ సందర్భంగా ఫుల్ ఇమ్యూనైజేషన్ మరియు విటమిన్ ఏ సప్లిమెంటేషన్ మరియుగవర్నమెంట్ హాస్పిటల్ డెలివరీస్, మానేజ్మెంట్ హైరిస్క్ ప్రెగ్నెన్సీస్, ఈ ఆశా యాప్ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం లో చంటి బిడ్డలకు డ్యూ డేట్ ప్రకారం టీకాలు వేసినట్లయితే 13 ప్రాణాంతక వ్యాధులు రాకుండా కాపాడుకోవచ్చని తెలిపారు. అలాగే ఆశలు మాత శిశు సంరక్షణలో తప్పక భాగస్వాములు కావాలన్నారు. ప్రతి ఈసీ ని ఇంటింటి నందు సర్వే చేసి అన్ని సేవలు అందించాలన్నారు. హెక్పియన్సీ,హెక్సివైసి సేవలు అందించాలన్నారు. ఎన్ సి డి 4.0 సర్వే కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు క్వాలిటీగా చేసి సస్పెక్ట్ కేసులకు మెడికల్ ఆఫీసర్ దగ్గర చూయించి పాజిటివ్ వస్తే వెంటనే చికిత్స ఇప్పించాలని తెలిపారు. అలాగే అన్ని కేసులను ఫాలోఅప్ చేయాలన్నారు. మూడు సంవత్సరాల లోపల పిల్లలకు 4 డీలపై కణ్ణంగా పరీశీలించి డాక్టర్ దగ్గరికి రెఫర్ చేయాలన్నారు. ఆర్ సి హెచ్ టు నందు అన్ని రకాల అప్డేట్స్ ఉన్నందున ప్రతి ఒక్కరు ఈ యాప్ ను డౌన్లోడ్ చేసుకొని చేయాలన్నారు. అలాగే అందరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ పరిసరాల పరిశుభ్రతతో అంటువ్యాధుల నుండి తప్పించుకోవచ్చని. తెలిపారు. ఆశ యాప్ ను ప్రతిరోజు అప్డేట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక డాక్టర్లు, ప్రవంతి, స్నేహప్రతుషా, ఖాదర్ భాషా ఏఎన్ఎం లు,ఆశాలు పాల్గొన్నారు.

## నూతన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్



ఖాజీపేట మేజర్‌న్యూస్ : గత ప్రభుత్వ హయాంలో పబ్లిసిటీ పిచ్చితోపట్టాదారు పాసుపుస్తకాలపై జగన్ ఫోటో వేశారని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆరోపించారు. ఖాజీపేట మండలం మిడుతూరు గ్రామంలో రైతులకు రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాసు పుస్తకాలను మంగళ వారం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. . భూముల రీసర్వే పూర్తయిన గ్రామాల్లో ప్రభుత్వం కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీని ప్రారంభించిందన్నారు. తప్పులను సరిదిద్ది ప్రజలకు భూ వివాదాలు లేకుండా చేయడమే ప్రథమ కర్తవ్యం అన్నారు. ఎన్నికల హామీల్లో భాగంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాజముద్రతో పట్టాదారు. పాస్ పుస్తకాల పంపిణీ చేస్తామని, రైతులకు భరోసా కల్పిస్తామని హామీ ఇచ్చిందన్నారు. నూతన పాస్ పుస్తకాల పంపిణీ సమయంలో కూడా పట్టాదారుని వివరాలు తప్పుగా నమోదైతే వాటిపై తక్షణ చర్యలకు అవకాశం కల్పించినట్లు చెప్పారు. తహసీల్దార్ల లాగిన్ ద్వారా లబ్ధిదారుల ఆధార్, ఇతర వివరాల్ని పరిశీలించి పుస్తకాల్లోని తప్పుల్ని అక్కడికక్కడే సరిదిద్దేలా ఏర్పాట్లు చేశామన్నారు. భూమి విస్తీర్ణం తప్పుగా నమోదైనా, చనిపోయిన వారి పేరుతో పాసు పుస్తకాలు విడుదలైన వాటిని సరి చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర గ్రంథాలయ శాఖ డైరెక్టర్ తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి, రాష్ట్ర దాసరి వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ సొసైటీ డైరెక్టర్ గోవిందు సుబ్బయ్య, అగ్రహారం సొసైటీ చైర్మన్ గుర్రంపాటి హరినాద్ రెడ్డి,మండల మైనారిటీ నాయకులు హబీబ్, మాజీ రాష్ట్ర మైనారిటీ కార్యనిర్వాహక కార్యదర్శి సిద్ధారం ఖదిరుల్ల, ఆర్డిఓ జాన్ ఎర్విన్, తహసిల్దార్ వెంకటరమణమ్మ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగు మాధ్యమాన్ని తప్పనిసరి చేయాలి

### కాంగ్రెస్ సీనియర్ నేత డా.ఎన్.తులసిరెడ్డి



వేంపల్లె మేజర్ న్యూస్: ప్రాథమిక విద్యలో తెలుగు మాధ్యమాన్ని తప్పనిసరి చేయాలని కాంగ్రెస్ పార్టీ ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్.తులసిరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. తులసిరెడ్డి మాట్లాడుతూ తెలుగుభాష పరిరక్షణకు జీఓ 85 ని వెంటనే రద్దు చేయాలని, తెలుగు మాధ్యమంలో చదివిన వారికి ఉద్యోగాల్లో, ఉన్నత విద్యా ప్రవేశాల్లో రెండు శాతం అదనపు మార్కులు కలపాలని కోరారు. చంద్రబాబు ప్రభుత్వం ఈ విషయంపై ద్వంద ప్రమాణాలు పాటిస్తుందని మండిపడ్డారు. అమ్మ భాషతోనే అభివృద్ధి, భాషాభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని సిఎం చంద్రబాబు చెప్పడం హర్షణీయం, కానీ ఆచరణలో ఆ విధంగా లేదన్నారు. గత వైకాపా పాలనలో జీఓ 85 జారీ అయిన, ప్రస్తుతం కూటమి పాలనలో కూడా కొనసాగడం తెలుగుభాషకు తీరని ద్రోహం అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ పైన, తెలుగుభాష పైన ఏమాత్రం గౌరవం, అభిమానం ఉన్న వెంటనే ఆ జీఓ ను రద్దు చేస్తూ తెలుగు మాధ్యమాన్ని తప్పనిసరి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు డా.సుబ్రమణ్యం, ప్రసాద్ గౌడ్, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి సుబ్బారెడ్డి, రామకృష్ణ, అమర్, ఉత్తన్న, రవీంద్రారెడ్డి, వెంకటేశు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి హాట్ బాక్సుల వితరణ

### దివ్యాంగుల ప్రగతి - అదే సమాజ పురోగతి - వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు అంబవరం ప్రభాకర్ రెడ్డి



పులివెందుల, మేజర్‌న్యూస్: ఇటీవల జరిగిన అంధుల వరల్డ్ కప్ క్రికెట్ పోటీలలో, మన భారతీయ అంధమహిళా క్రికెటర్లు చూపిన ఆత్మస్థైర్యం, తెగువ, గెలుపు సాధించాలనే పట్టుదల, అంకితభావం, దేశభక్తిలాంటి అంశాలను స్ఫూర్తిగా తీసుకొని, దివ్యాంగులు అన్నిరంగాలలో రాణించాలని, అవయవాలు లేకపోయినా అద్భుతాలు సృష్టిస్తున్న మన ప్యారా ఒలంపిక్ పోటీలవిజేతలు మనందరికీ ఆదర్శం కావాలని, 1809, జనవరి 4న ఎక్కడో ఫ్రాన్స్ లో జన్మించి, తాను ఆవిష్కరించిన చుక్కలలిపి ద్వారా ప్రపంచానికే వెలుగునిచ్చిన మహనీయుడు లూయి బ్రెయిలీ, 1852 జనవరి 6న ఇదే రోజు మరణించారని, ఎన్నిశతాబ్దాలు గడిచినా, బ్రెయిలీ కీర్తి ప్రతిష్టలు ఆచంద్ర తారార్కం, అజరామరంగా ఈవిశ్వం ఉన్నంతవరకు నిలిచి ఉంటాయని, ఆయనను ఆదర్శంగా తీసుకుని దివ్యాంగులు బహుముఖ ప్రజ్ఞాశాలుగా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పులివెందుల వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు.అంధవికలాంగుల ఆశాజ్యోతి లూయి బ్రెయిలీ 174వ వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలోని ముద్దనూరురోడ్డులోగల వికలాంగుల కమ్యూనిటీభవనంలో మంగళవారం ఏర్పాటుచేసిన ఒకకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వ్యవసాయశాఖ సహాయసంచాలకులు అంబవరం ప్రభాకర్ రెడ్డి, ప్రముఖ ఆధ్యాత్మిక చైతన్యకారుడు పలగాని శివనాథ్ యాదవ్ తో కలిసి, బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళులర్పించారు. అనంతరం ఆయన ఆత్మశాంతికై రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈసందర్భంగా ప్రభాకర్ రెడ్డి ఆర్థికసహాయంతో 20మంది దివ్యాంగులకు హాట్ బాక్సులు, స్టీల్ వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు.

## పంట దిగుబడి పెంచేందుకు జీవ ఎరువులు అవసరం

### జిల్లా వనరుల కేంద్రం ఏడిఎ అశోక్ రెడ్డి



వేంపల్లె మేజర్ న్యూస్: నేల సారువృత, పంట దిగుబడి పెంచేందుకు జీవ ఎరువులు, ప్రకృతి కషాయాల వినియోగంలో ఎంతో అవసరమని జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు(ఏడిఎ) ఎస్.అశోక్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక రైతు సేవా కేంద్రంలో రాష్ట్రీయ కృషి వికాస్ యోజన, ఆర్.పి.ఎల్ పథకం కింద రైతులకు అవగాహన, శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటల్లో పురుగు మందుల వాడకాన్ని తగ్గించి, జీవవైవిధ్యాన్ని కాపాడుతూ తెగుళ్ల నివారణకు జీవకీటక నాశినలను వాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శివశంకర్ రెడ్డి, కిసాన్ మిత్ర భాస్కర్, ఎఫ్ పీఓలు గాయత్రి, చంద్రశేఖర్ రెడ్డి, ధనుంజయరెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో దర్గా 187వ ఉరుసు ఉత్సవాలు



కడప టౌన్, మేజర్ న్యూస్ : నగరంలోని స్థానిక రవీంద్ర నగర్ లోని ఆస్తాన హజరత్ సయ్యద్ షా గౌస్ సర్ మత్ ఖాద్రి 187 వ ఉరుసు మహోత్సవాలను దర్గా పీఠాధిపతి సయ్యద్ షా ఇలియాస్ భాష ఖాద్రి ఆధ్వర్యంలో కుల మతాలకు అతీతంగా సోమవారం రాత్రి ఉరుసు ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దర్గాలో టిడిపి ఉపాధ్యక్షుడు అమీర్ బాబు. జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ నజీముద్దీన్. మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భాష,రవీంద్ర నగర్ మాజీ కార్పొరేటర్ జమాల్ వల్లి, అజంతుల్లా లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.43వ డివిజన్ ఇంచార్జి ప్రసాద్ రెడ్డి, కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు నజీర్ అహ్మద్ లతోపాటు ఇతర సంఘాల నాయకులు దర్గా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.కార్యక్రమం అనంతరం అందరూ సుఖసంతోషాలతో ఉండాలని పీఠాధిపతి ప్రార్థనలు నిర్వహించారు.

# కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించిన విజయభారతి విద్యార్థి

### కావలి చరణ్ తేజను అభినందించిన చైర్మన్ డాక్టర్ ఎన్.సేతు



మదనపల్లె,మేజర్ న్యూస్ : పట్టణంలోని సొసైటీ కాలనీ నందుగల విజయభారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న కావలి చరణ్ తేజ కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించారు.ఈ సందర్భంగా మంగళవారం పాఠశాల ఛైర్మన్ డాక్టర్ ఎన్.సేతు విద్యార్థి చరణ్ తేజను అభినందించారు.భవిష్యత్తులో కరాటేలో ఇంకా మంచి స్థాయికి రావాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా కరాటే బెల్ట్ సాధించిన చరణ్ తేజ మాట్లాడుతూ తాను మదనపల్లి యూత్ కరాటే అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ కరాటే మాస్టర్ మణి సాయి వద్ద శిక్షణ తీసుకోవడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా కరాటే మాస్టర్ రెన్సీ యమ్.మణిసాయి మాట్లాడుతూ చరణ్ తేజ బ్లాక్ బెల్ట్ సాధించడంతోపాటు ఇప్పటికే ఊటీ,బెంగళూరు,చెన్నైలలో జరిగిన పలు అంతర్జాతీయ కరాటే పోటీల్లో సత్తా చాటి పతకాలు సాధించడం జరిగిందని తెలిపారు.తమ గ్రాండ్ మాస్టర్ మదనపల్లి యూత్ కరాటే అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు స్వర్గీయ ఏఆర్ సురేష్ ఆశీస్సులతో ఈ విజయం సాధ్యమైందన్నారు.

# ధార్మిక భావన, దైవభక్తి పెంపొందాలి



సంబేపల్లి మేజర్‌న్యూస్ : భారత సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగా ధార్మిక భావన దైవభక్తి ప్రజలలో పెంపొందాలని మన సంస్కృతి కళా సంస్థ తిరుపతి ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రంగాని సహదేవ నాయుడు,కలకట రెడ్డప్ప పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని పిఎన్ కాలనీ గ్రామం రేగడి కుంట వారి పల్లెలో వెలసిన అనంతపురమ్మ తల్లి గుడి ప్రారంభోత్సవానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన ప్రాచీన కళలు,పండుగలు, సంస్కృతి సంప్రదాయాలను, పల్లె పాటలు జానపద గీతాలు కలలను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. రాబోయే సమాజానికి మనము ఏమి నేర్పామనే చూడాలన్నారు. సంక్రాంతి సంబరాలు, పాటల మాసోత్సవం కార్యక్రమం డిసెంబర్ 16 నుండి జనవరి 14 వరకు పల్లెల్లో, పాఠశాలల్లో తదితర వేదికల పైన తమ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మన సంస్కృతి కళా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన భక్తి పాటలు, సంకీర్తనలు,జానపద గీతాలు, పల్లె పాటలు భక్తులను ఎంతో అలరించాయి. ఆలయం వద్ద భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. భోజనాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మన సంస్కృతి కళా సమస్త అధ్యక్ష కార్యదర్శులు సహదేవ నాయుడు,,కలకట రెడ్డప్ప గాయనీ గాయకులు భాస్కర్ రెడ్డి, రామ్మూర్తి రాజు, లక్ష్మదేవి, పెంచలయ్య, సిద్ధయ్య, వీర వసంతరాయులను వేద పండితుల ఆశీర్వాదాలతో శాలువలతో ఘనంగా సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వెంకటరమణారెడ్డి, రంగాని కృష్ణం నాయుడు, రామచంద్రారెడ్డి, రవికుమార్, రామచంద్ర,అర్జున్ రెడ్డి,ప్రవీణ్ కుమార్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి,చంద్ర, ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి జిల్లాలోనైనా మా ప్రాంతాలు అభివృద్ధి చెందేనా..!

### చిట్వేలి మండల జేఏసీ సభ్యులు ఇంతియాజ్ అహ్మద్



చిట్వేలి మేజర్‌న్యూస్ : మారుమూల మండలాలు అయినా పెనగలూరు మరియు చిట్వేలి మండలాలు తిరుపతి జిల్లాలో అభివృద్ధి చెందుతామా వేచి చూడాలి అంటున్నారు పెనగలూరు మరియు చిట్వేలి మండలవాసులు. చరిత్ర పుట్టినప్పటి నుండి కడప జిల్లాలో ఉన్నాం, పేరుకు మాత్రం పౌరుషం కానీ అభివృద్ధి శూన్యం, కొందరి స్వలాభాల రాయచోటి జిల్లాగా చేశారు. అప్పట్లోనే అన్ని విధాల అర్హతలు కలిగి ప్రభుత్వ భూములు మెండుగా ఉన్న అటు మదనపల్లి ఇటు రాజంపేటలో జిల్లా కేంద్రాలుగా చేసి ఉంటే బాగుండు అనిపిస్తుంది. రాజు చేతిలో కలం మనమేం చేయగలం నిమిత్తమాత్రులం. రాజంపేట జిల్లా కేంద్రం ఉద్యమాలు చేశాం, ఎంతో ఆశగా ఎదురు చూశాం, తీరా ఇప్పుడు తిరుపతి జిల్లాలో విలీనం చేశారు. టీటీడీ నిధులు పుష్కలంగా ఉండడం చేత ఆల్రెడీ అభివృద్ధి చెందిన ప్రాంతం తిరుపతి ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన తిరుపతి జిల్లాలో మనల్ని చేర్చినందుకు సంతోషంగా ఉంది. పెద్దపెద్ద విద్యాలయాలు, కర్మాగారాలు, పేరుగాంచిన ప్రభుత్వ ఆసుపత్రులు, మనకు కూడా స్థానికులుగా రిజర్వేషన్ కల్పిస్తారని ఆశలు చిగురించాయి కానీ అంతటి మహాసముద్రంలో మనల్ని పట్టించుకుంటారా ముఖ్యంగా మన మారుమూల చిట్వేలి, పెనగలూరు మండలాలకు న్యాయం జరిగేనా అనేది ప్రశ్నార్థకం...!

**ప్రజా ప్రతినిధులు చొరవ చూపితే అభివృద్ధి సాధ్యం..!!**

రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ముఖ్యంగా చిట్వేలి, పెనగలూరు మండలాలలో ప్రసిద్ధిగాంచిన పండ్ల తోటలు, ప్రతి ఏటా 700 కోట్లకు పైగా మార్కెట్ యార్డులో వ్యాపార లావాదేవీలు, మంగంపేట వెరైటీస్ మరియు ఎర్రచందనం అడుగులు లాంటి సహజ వనరులు, సవ్యంగా నిధులు మంజూర అయి పండ్ల ద్వారా తయారయ్యే జ్యూసులు వివిధ రకాల ఆహార పదార్థాలు లాంటి చిన్న పరిశ్రమలు మొదలు పెట్టి ఎడారి దేశాలకు జీవనోపాధికై వెళుతున్న నిరుపేదలకు ఉపాధి లభించే అవకాశం ఉంటుంది. ప్రజా ప్రతినిధులు సలాబాలు వదిలి ప్రాంతా అభివృద్ధి పై శ్రద్ధ చూపితే కచ్చితంగా మన మారుమూల మండలాలకు మహర్దశ రావచ్చు అని చిట్వేలి మండలం సంఘ సేవకుడు గాడి ఇంతియాజ్ అహ్మద్ పేర్కొన్నారు.

**రైల్వే కోడూరు రెవెన్యూ డివిజన్ చేయకపోతే ఇక్కట్లు తప్పవు**

రైల్వే కోడూరు రెవెన్యూ డివిజన్ చేయకపోతే ఉద్యమాలు పునరావృతమవుతాయి, నియోజకవర్గంలోని ఐదు మండలాలకు కలిపి రెవెన్యూ డివిజన్ కచ్చితంగా ఏర్పాటు చేయాల్సిన పరిస్థితి లేకుంటే పెనగలూరు చిట్వేలి పరిసర ప్రాంతాలలోని ప్రజలు ఎక్కువగా ఇబ్బందులు పడతారు, నూతన జిల్లాల ఏర్పాట్లలో నాలుగు మరియు ఐదు మండలాలు ఉన్న నియోజకవర్గాలు కూడా రెవెన్యూ డివిజన్లుగా మార్చారన్న సంగతి మనకందరికీ విధితమే. ప్రజా ప్రతినిధులు కూడా ఇలాంటి సమయాలలో ముఖ్యంగా ప్రజలు ఏమి కోరుకుంటున్నారు స్థానిక ప్రాంతాలు అభివృద్ధి చెందే దిశగా మనము ఏమి చేస్తే బాగుంటుంది అనేది ఆలోచన చేసి ప్రజల పక్షన నిలబడాలి. అలాంటివారు ప్రజల మనసుల్లో చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారు అని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

# మాజీ సైనికుల భూముల జోలికి వస్తే సహించేది లేదు

### - 1999లో 149 మంది మాజీ సైనికులకు 2సి పట్టాలు ఇచ్చింది - త్వరలోనే హైకోర్టుకు అన్ని ఆధారాలు సమర్పిస్తాం
### - మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసులు నాయుడు వెల్లడి



మదనపల్లె,మేజర్ న్యూస్ : మాజీ సైనికుల భూముల జోలికి వస్తే సహించేది లేదని,దొరవారి మాటలు వింటే అధికారులకు ముప్పు తప్పదని మదనపల్లె డివిజన్ మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసులు నాయుడు హెచ్చరించారు.మంగళవారం స్థానిక నిమ్మనపల్లె సర్కిల్ నందు తన కార్యాలయం వద్ద మాజీ సైనికులతో కలిసి ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కంచర్ల శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ మదనపల్లి పట్టణం,అన్నమయ్య సర్కిల్ వద్ద గల చెరువు పోరంబోకు స్థలాన్ని 1999లో 149 మంది మాజీ సైనికులకు 2సి పట్టాలు ఇచ్చారన్నారు.అందులో మాజీ సైనికులు చెట్లను సంరక్షించుకొంటూ వాటి ఫల సాయాన్ని అనుభవించే విధంగా హక్కు కలిగి ఉంటారన్నారు.1944లో కుప్పురావు అనే వ్యక్తికి ఏక్సాల్ పట్టా ఇవ్వడం జరిగిందని,ఆయన చనిపోయిన అనంతరం బాలాజీ రావు అనే వ్యక్తి అందులో తమకు హక్కు ఉందని హైకోర్టుకు వెళ్లడం జరిగిందన్నారు.అయితే హైకోర్టు రెవెన్యూ కోర్టుకు వెళ్ళమని సూచించగా అక్కడి నుంచి ఎమ్మార్వో కోర్టు,సబ్ కలెక్టర్ కోర్టు,జాయింట్ కలెక్టర్ కోర్టు తో పాటు సిసిఎల్ఏ కోర్టుకు వెళ్లడం జరిగిందన్నారు.అయితే ఈ మధ్యలో బోగస్ ఎంఆర్ఒ పట్టా సంపాదించి,రెవెన్యూ రికార్డులు తారుమారు చేశారని అయితే అది బోగస్ పట్టా అని,కలెక్టరు సీసీఎల్ఏ లోకాయుక్తలో తేటతెల్లమైందనే విషయాన్ని గుర్తు చేశారు.కాగా ఈ విషయంలో చెరువు పోరంపోకు స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేసి నందుకు 2016లో అప్పటి సబ్ రిజిస్టారుపై జిల్లా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ అధికారులు చర్యలు తీసుకుని ఆయన పెన్షన్ కట్ చేశారని వివరించారు.అంతేకాకుండా ఈ కేసులో తప్పు చేసిన అధికారులు,నాయకులపైన క్రిమినల్ కేసులు పెట్టాలని సిసిఎల్ఏ కోర్టు ఆదేశాలు వచ్చాయని తెలిపారు.దీని మేరకు మాజీ ఎమ్మెల్యేపైన అప్పటి ఎమ్మార్వో కేసు పెట్టాలని స్థానిక ఎస్ఐ ఎండార్స్మెంట్ చేస్తే హైకోర్టులో కేసు పెండింగులో ఉన్న కారణంగా అది పెండింగులో ఉందన్నారు.కాగా ఈ పరంపరలో 2014 నుంచి 2019 వరకు ఎమ్మెల్యేగా ఉన్న డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి పేరును ఇరికించే ప్రయత్నం చేయడాన్ని తప్పు పట్టారు.తమకు 1999లోనే ఎమ్మార్వో రాజశేఖర్ పట్టాలు ఇవ్వటం జరిగిందని గుర్తు చేశారు.కాగా ఈ విషయంలో తాను మాజీ సైనికుల సంఘానికి రాజీనామా చేస్తే లబ్ది చేకూర్చుతామని వారి బంధువులు తమ మీద ఒత్తిడి తీసుకువచ్చిన నీతి,నిజాయితీగా తాను ముందుకు సాగుతానని వారి ప్రతిపాదన తిరస్కరించానన్నారు.మిలిటరీ వాళ్ళ జోలికి వస్తే వదిలే పరిస్థితి ఉండదని,మాజీ ఎమ్మెల్యే స్వతహాగా ఆస్తులను వదిలివేస్తే మంచిదని లేకపోతే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు.త్వరలోనే తాము హైకోర్టుకు అన్ని ఆధారాలను అందజే స్తామని చెప్పారు.సంఘం అడ్వైజర్ మరియు హవల్దార్ ఎం.వి రెడ్డి మాట్లాడుతూ ఇప్పటి వరకు మాజీ సైనికులకు సంబంధించిన భూమి విషయంలో జాయింట్ కలెక్టర్ కోర్టు,సబ్ కలెక్టర్ కోర్టు,సిసిఎల్ఏ,లోకాయుక్తలో అనుకూలంగా తీర్పులు వచ్చాయని దీనిపై వెనక్కి తగ్గబోమన్నారు.సంఘం అధ్యక్షుడు సొంత నిధులతో కేసుపై పోరాటాన్ని సాగిస్తున్నారని కితాబునిచ్చారు.ఈ సమావేశంలో మాజీ సైనికులు రామలక్ష్మమ్మ,మురళి నాయుడు, భీమిరెడ్డి, రామ్మూర్తి, సుబ్బరాయుడు, నాగిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, భాస్కర్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

# మంత్రికి ఘన స్వాగతం పలికిన టిడిపి ఇన్‌చార్జి చమర్తి



సిద్ధవటం మేజర్ న్యూస్ : రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మరియు చేనేత ఉ జౌళి శాఖ మంత్రి సవితమ్మకు రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఘన స్వాగతం పలికారు మండలంలోని కడప చెన్నై జాతీయ రహదారి భాకరాపేట గ్రామంలో మంగళవారం రోడ్డు మార్గాన రాజంపేట నియోజకవర్గం నందలూరు కి పట్టాదారుల పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమానికి కడప జిల్లా ఇన్చార్జి మంత్రి సవితమ్మకు ఘనంగా స్వాగతం పలికారు ఈ సందర్భంగా టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వంలో రీ సర్వే పేరుతో జరిగిన గందరగోళానికి స్వస్తి పలుకుతూ రైతులకు భరోసా ఇచ్చే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రివర్యులు సవితమ్మకు ఘన స్వాగతం పలికి శాలువల తో సత్కరించి గజమాలలు వేశామన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్ప గారి శ్రీనివాసుల రెడ్డి ఒంటిమిట్ట జడ్పీటీసీ సభ్యుడు, ముద్దు కృష్ణారెడ్డి,టిడిపి అధ్యక్షులు రాజశేఖర్, టీడీపీ పార్లమెంట్ ఉపాధ్యక్షులు నాగ ముని రెడ్డి, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు చెంచయ్య నాయుడు, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు చలమయ్య, బీసీ సెల్ ఆర్గనైజర్ సెక్రటరీ శ్రీనివాసులు నాయుడు,, పార్ల, రాంప్రసాద్, కృష్ణ యాదవ్, పార్ల శ్రీనివాసులు, శ్రీనివాసులు, బూసి కృష్ణారెడ్డి, నాగభూషణం నాయుడు, జ్యోతి వెంకటసుబ్బారెడ్డి, గాలి సుబ్బయ్య యాదవ్, బాలినేని సుబ్బరాయుడు, ఓబులేసు, తదితరులు టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## రికార్డు స్థాయి వృద్ధి... లాభాల బాటలో మైదుకూరు మార్కెట్ యార్డ్!



**మైదుకూరు మేజర్‌న్యూస్:** మైదుకూరు నియోజకవర్గ అభివృద్ధిలో మరో కీలక ముందడుగు మైదుకూరు మార్కెట్ యార్డ్ అద్భుతమైన ఆర్థిక ఫలితాలను సాధించి, జిల్లాలోనే ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటోంది. ఆర్థిక ప్రగతి గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది (01-04-2025 నుండి 31-12-2025 వరకు) ఆదాయంలో భారీ పెరుగుదల నమోదైంది.గత ఏడాది ఆదాయం (2024) 1.24 కోట్లు, ఈ ఏడాది ఆదాయం (2025) 1.72 కోట్లు. నికర పెరుగుదల 58.93 లక్షలు కాగా వృద్ధి రేటు సుమారు 47.5%.మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏపీ రవీంద్ర మాట్లాడుతూ ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ దిశానిర్దేశం మరియు మా యొక్క సమర్థవంతమైన నాయకత్వం నిర్ణయాల ఫలితమే ఈ విజయం సాధించాం. రైతులకు, ప్రజలకు మరింత అందుబాటులో ఉండేలా ఊరి బయట ఉన్న మార్కెట్‌ను ఊర్లోకి తీసుకువచ్చి సంచలనాత్మక నిర్ణయం తీసుకున్నాము . దీంతో రైతుల కష్టాలు తీరడమే కాకుండా, మార్కెట్ కళకళలాడుతోంది.ఏఎంసీ అధికారులు మరియు రైతులతో నిరంతరం చర్చిస్తూ, రాయలసీమలో నెం.1 జిల్లా కేంద్రం కడపతో (1.754 కోట్లు) పోటీపడే స్థాయికి మన మార్కెట్‌ను తీసుల్లనున్నట్లు తెలిపారు.

## మోకాళ్లపై నిలబడి వ్యవసాయ సహకార సంఘాలు నిరసన



**పులివెందుల, మేజర్‌న్యూస్:**న్యాయమైన డిమాండ్లు పరిష్కరించే వరకు రిలే నిరాహార దీక్షలు చేపడతామని సహకార సంఘ సొసైటీ నాయకులు గంగరాజు ధనుంజయ రెడ్డి వినోద్ కుమార్ చంద్రశేఖర్ నాగరాజు సలావుద్దీన్లు అన్నారు. మంగళవారం పులివెందుల పట్టణంలోని డిసిబి బ్యాంక్ ఎదుట సహకార సంఘాల ఉద్యోగస్తులు మోకాళ్లపై నిలబడి నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2019లో ఉద్యోగుల సమస్యలు తీర్చడానికి హెచ్‌ఆర్ పాలసీని రూపొందించి జీవో 36ను అప్పట్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విడుదల చేశారన్నారు. రాష్ట్రస్థాయిలో జిల్లా స్థాయిలో కమిటీలను ఏర్పాటు సహకార సంఘాల ఉద్యోగులకు హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలని ఆదేశించాలన్నారు అయితే కమిటీలు అమలు చేయలేదన్నారు జీవో 36లో వెంటనే అమలు చేసి జీతభత్యాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు పెండింగ్లో ఉన్న వేదన సవరణలు చేయాలన్నారు అప్పటి వరకు మధ్యంతర భృతి ఇవ్వాలని వారి డిమాండ్ చేశారు. సహకార సంఘ ఉద్యోగస్తుల న్యాయమైన సమస్యలు పరిష్కరించే వరకు నిరాహార దీక్షలు కార్యక్రమాలను కొనసాగిస్తామని వారు హెచ్చరించారు కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గంలోని వ్యవసాయ సహకార సంఘం ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.

## హజరత్‌నగర్‌లో సీ.సీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన




**చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్:** చింతకొమ్మదిన్నె మండలంలోని హజరత్‌నగర్ గ్రా మంలో మహా త్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మరి యు పల్లె పండుగ 2.0 కార్యక్ర మాల కింద చేపట్టనున్న సీ.సీ రోడ్ల నిర్మాణ పనులకు కమలా పురం శాసనస భ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. సీ.సీ రోడ్ల నిర్మాణం వల్ల గ్రామ ప్రజలకు రాకపోకలు సులభమవుతాయని, ఉపాధి హామీ పథకం ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. చేపట్టే పనులు నాణ్యతతో, నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొని, గ్రామాభివృద్ధికి దోహదపడే ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

# వన్య ప్రాణుల విక్రయాల కేసులో ఏడుగురు అరెస్టు

**పీలేరు మేజర్‌న్యూస్:** అడవులలో వన్య ప్రాణులను చంపి వాటి పొలుసులతో వ్యాపారం నిర్వహిస్తున్న ఏడుగురిని అటవీ అధికారులు అరెస్టు చేసారు. అన్నమయ్య జిల్లా పీలేరు రేంజి పరిధిలో శ్రీ జయ ప్రసాద్ రావు తెలిపిన వివరాల మేరకు ఈ నెల 05 వ తేదీ అన్నమయ్య జిల్లా, రాజంపేట డి.ఎఫ్.ఓ శ్రీ జగన్నాథ్ సింగ్ మరియు సబ్-డి.ఎఫ్.ఓ., మదనపల్లి శ్రీ శ్రీనివాసులు వారి ఆదేశము మేరకు పీలేరు రేంజి అటవీ సిబ్బంది వారు నాగపూర్ కు చెందిన డైరెక్టరేట్ అఫ్ రెవిన్యూ ఇంటెలిజెన్స్ (డి.ఆర్.ఐ.) అధికారులు కలసి పీలేరు పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ మరియు లాడ్జి లో సోదాలు నిర్వహించి అక్కడ వివిధ ప్రాంతాలకు చెందిన నిందితులను అదుపులోనికి తీసుకొన్నారు. కంభంవారిపల్లి మండలం మసంవరిపల్లి కి చెందిన మాచమ్ రెడ్డప్ప అనే వ్యక్తి ఈ వ్యవహారాలకు ఆర్థిక సహకారం అందిస్తున్నట్లు గుర్తించారు. అతనితో పటు చిన్నగొట్టిగల్లు మండలం సిరిగలవారిపల్లి కు చెందిన నాచకూరి రమణ, రేగళ్ళకు చెందిన ఖాదర్ ,చంద్రశేఖర్ సదుం కొత్తపల్లి కి చెందిన నాచుకురి భాస్కర్, రాజా ఇండ్లు, పెనుమూరు మండలం కు చెందిన పచ్చికపాలం గోపి, పాలమంద రెడ్డివారిపల్లికి చెందిన నచ్చకూరి రవి మరియు సదుం కొత్తపల్లికి చెందిన బత్తల సురేష్ లను పట్టుకున్నారు. వారి వద్ద నుండి





18.740 కిలోల అలుగు పొలుసులను స్వాధీనం చేసుకున్నారు. తదుపరి పట్టుబడిన ముద్దాయిలను 06వ తేదీ పీలేరు కోర్టుకు హాజరుపరచడం జరిగింది. అటవీ అధికారి తెలిపారు.

# ప్రధమ చికిత్స కేంద్రాలపై జిల్లా అధికారుల దాడులు

### తొండూరు మండల పరిధిలోని మూడు కేంద్రాలను సిజ్

### ప్రజల ఫిర్యాదుతో కదిలిన యంత్రాంగం



**తొండూరు, మేజర్‌న్యూస్:** తొండూరు మండలం తొండూరు గ్రామంలో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వైద్య నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రథమ చికిత్స కేంద్రాలపై మండల ప్రజలు జిల్లా కలెక్టర్ గారికి స్పందన కార్యక్రమంలో చేసిన ఫిర్యాదుల నేపథ్యంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు కఠిన చర్యలకు దిగారు. జిల్లా కలెక్టర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారుల ఆదేశాల మేరకు ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఖాజా మొహిద్దీన్ తొండూరు గ్రామంలో ఉన్న మూడు ప్రథమ చికిత్స కేంద్రాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ప్రజల ఆరోగ్యాన్ని రక్షించాల్సిన కేంద్రాలే ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారుతున్నాయని ఈ తనిఖీల్లో తేటతెల్లమైంది.

**వైద్య నిబంధనలకు తూట్లు**

తనిఖీ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ నిర్దేశించిన కనీస ప్రమాణాలు పాటించకపోవడం, అర్హత లేని వ్యక్తుల చేత వైద్య సేవలు అందించడం, వైద్యుల పర్యవేక్షణ లేకుండా సూదులు వేయడం, అనవసరంగా సెలైన్ బాటిల్స్ పెట్టడం, అత్యధిక మోతాదుల ఇంజెక్షన్ల వినియోగం వంటి తీవ్రమైన ఉల్లంఘనలు బయటపడ్డాయి. ఇవి రోగుల ఆరోగ్యానికి తీవ్ర హానికరం కావడంతో పాటు ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు.

**ప్రజల ఫిర్యాదులే ఆధారం**

ఇటీవల కాలంలో తొండూరు గ్రామంలో ప్రథమ చికిత్స కేంద్రాల్లో చికిత్స పొందిన పలువురు రోగులు అనారోగ్య సమస్యలు ఎదుర్కొనడం, వైద్యుల వివరాలు స్పష్టంగా తెలియకపోవడం వంటి అంశాలపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే స్పందన కార్యక్రమంలో కలెక్టర్ కి ఫిర్యాదులు అందజేయడంతో యంత్రాంగం అప్రమత్తమైంది.

**కేంద్రాల సీజ్ చట్టపరమైన చర్యలు**

నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్న కేంద్రాలపై పోలీసు శాఖకు మరియు మండల మెజిస్ట్రేట్ అయిన తహసీల్దార్ గారికి ఫిర్యాదు చేయగా, వారి సహకారంతో మూడు ప్రథమ చికిత్స కేంద్రాలను సీజ్ చేశారు. సంబంధిత నిర్వాహకులకు నోటీసులు జారీ చేసి, పూర్తి వివరాలతో నివేదికను పై అధికారులకు సమర్పించారు. అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

**అధికారుల స్పష్టమైన హెచ్చరిక**

ఈ సందర్భంగా డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ, ప్రజలు తప్పనిసరిగా అర్హత కలిగిన వైద్యుల వద్దనే చికిత్స పొందాలని, అనుమానాస్పద కేంద్రాలపై వెంటనే అధికారులకు సమాచారం అందించాలని కోరారు. అలాగే వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి, సమయపాలన పాటిస్తూ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సేవలు అందించాలని సూచించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో డాక్టర్ సుభాషిణి, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి మల్లయ్య, ఉప జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయ సిబ్బంది నరేష్, శేఖర్, పోలీస్, రెవెన్యూ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

**ఇదే ఆరంభమా?**

అక్రమ వైద్య కేంద్రాలపై ఇదే మొదటి చర్య కాదని, భవిష్యత్తులోనూ మండలం అంతటా తనిఖీలు కొనసాగుతాయని అధికారులు స్పష్టం చేశారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా వైద్య ఆరోగ్య శాఖ కఠిన చర్యలకు సిద్ధమవుతుందని హెచ్చరించారు.

# మహిళలకు జాబ్ మేళా సూపర్ సక్సెస్

### రాష్ట్ర సాంస్కృతిక విభాగ అధ్యక్షుడు పంతగాని నరసింహప్రసాద్ ఆధ్వర్యంలోజాబ్ మేళా

**రైల్వేకోడూరు, మేజర్‌న్యూస్:** రైల్వేకోడూరు నియోజకవర్గ కేంద్రంలో రాష్ట్ర టిడిపి సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ ఆధ్వర్యంలో మహిళలకు నిర్వహించిన జాబ్ మేళా సూపర్ సక్సెస్ అయ్యింది. వందలాదిమంది మహిళలు ఈ జాబ్ మేళాకు హాజరుకాగా అందులో అర్హత గల 100 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారు. ఈ సందర్భంగా పంతగాని మాట్లాడుతూ గతంలో జాబ్ మేళా ద్వారా 200 మందికి





ఉద్యోగాలు ఇప్పించామని,నేడు జాబ్ మేళా కు వచ్చిన అర్హులైన అందరికీ 100 మందికి ఉద్యోగాలు కల్పించామన్నారు.నిరుద్యోగ నిర్మూలన కోసమే ఈ జాబ్ మేళా అని పంతగాని నరసింహ ప్రసాద్ తెలిపారు. రైల్వే కోడూరు యువతతో పాటు చుట్టుపక్క గ్రామాల యువత నిరుద్యోగ శాతాన్ని తగ్గించేందుకు తమకు చేతనైన విధంగా సహకారం అందిస్తున్నామని, ముఖ్యంగా మహిళలు స్వశక్తితో ఎదిగేలా ఉద్యోగాలు ఎంతో అవసరమని, అందుకే మహిళలకు ప్రత్యేకంగా ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, భవిష్యత్తులో మరింతగా నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని ఆయన తెలియజేశారు. అనంతరం ఉద్యోగ అవకాశాలు పొందిన వారికి అపాయింట్మెంట్ ఆర్డర్‌ను అందజేశారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకుడు మల్లెం హేమంత్ కుమార్, అంకిపల్లి భువనేశ్వర్, ముత్యాల కిషోర్, అమరనాథ్,దినేష్ నాయుడు, శంకరయ్య,పాల్గొన్నారు

## ఉమ్మడి జిల్లాల గ్రంథలయ సంస్థ చైర్మన్‌గా రెడ్డివారి గురవారెడ్డి

### ఘనంగా సన్మానించిన తంబళ్లపల్లి టిడిపి నాయకులు



**పెద్దమండ్యం,మేజర్‌న్యూస్ :** ఉమ్మడి చిత్తూరు జిల్లాల గ్రంథలయ సంస్థ చైర్మన్ గా టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డిని పార్టీ అధినాయకత్వం నియమించింది.ఈ మేరకు మంగళవారం అన్నమయ్య జిల్లా,తంబళ్లపల్లి నియోజకవర్గానికి చెందిన పెద్దమద్యం మండల పార్టీ అధ్యక్షులు జిట్టా వెంకటరమణ,ములకలచెరువు మండల పార్టీ అధ్యక్షులు పాలగిరి సిద్ధ,రాజంపేట పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు సుదర్శన్ రెడ్డిలు శ్రీకాళహస్తిలోని ఆయన స్వగృహంలో గురువారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి,శాలువాతో ఘనంగా సన్మానించారు.ముందుగా తంబళ్లపల్లి రాజకీయాలపై వారు కాసేపు చర్చించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధిగా గురువారెడ్డి సమర్థవంతంగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి నిర్విరామ కృషి చేస్తున్నారని కొనియాడారు.ఆయన సేవలను గుర్తించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్తూరు జిల్లాల గ్రంథాలయ సంస్థ చైర్మనుగా ఎంపిక చేయడం శుభపరిణామమన్నారు.ఆయన సేవలు పార్టీకి ఎంతో అవసరమని,గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవికి వన్నె తీసుకొస్తారని ధీమా వ్యక్తం చేశారు.భవిష్యత్తులో మరిన్ని పదవులు అలంకరించాలని ఆకాంక్షంచారు.తెలుగుదేశం పార్టీలో కష్టపడి పనిచేసే వారికి సముచిత స్థానం కల్పించడం జరుగుతుందని వారు స్పష్టం చేశారు.

## గంగనపల్లె వివాహ వేడుకలో పాల్గొన్న బద్వేల్ టిడిపి ఇంచార్జ్ రితేష్ రెడ్డి



**కాశినాయన మేజర్‌న్యూస్ :** కాశి నాయన మండలంలోని గంగనపల్లి గ్రామంలో స్థానిక టిడిపి నాయకుడు వీరవల్లి కుమారుడు సమీర్ భాష వివాహ వేడుకల్లో బద్వేల్ నియోజకవర్గ ఇన్చార్జ్ రితీష్ రెడ్డి పాల్గొని నూతన పెళ్లి కుమారుని ఆశీర్వదించారు. వారితో పాటు, రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ సాధనకారి రంతు, బద్వేల్ కూటమి అభ్యర్థి బొజ్జ రోషన్న, జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు సీతా వెంకటసుబ్బయ్య,బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్, బసిరెడ్డి రవీంద్రారెడ్డి,లు పాల్గొని నూతన వరుడిని ఆశీర్వదించారు.అనంతరం గ్రామ ప్రజలు ఆయన దృష్టికి సమస్యలను తీసుకొచ్చారు.ఆయన స్పందించి మీ సమస్యలను ఆయా సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలయ్య పల్లె మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి , గొంటువారిపల్లె తెలుగుదేశం పార్టీ నాయకుడు, కొండా, రామ సుబ్బారెడ్డి, ఉప్పులూరు మాజీ ఎంపీటీసీ పోలిరెడ్డి, బాలాయపల్లె ఆయకట్టు ప్రెసిడెంట్, జయరామిరెడ్డి, లింగారెడ్డి పల్లె తెలుగుదేశం పార్టీ నాయకుడు, జయరామిరెడ్డి,గ్రామ ప్రజలు టిడిపి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక మై అల్లా దర్గా



**కడప టౌన్, మేజర్ న్యూస్:** మత సామరస్యానికి ప్రతీక మై అల్లా దర్గా అని లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ మాజీ సభ్యులు లయన్ పటాన్ ఖాదర్బాషా అన్నారు.మై అల్లా దర్గా ఉరుసు మహోత్సవం నగరంలోని మాసాపేట వాటర్ ట్యాంక్ సందులో మై అల్లా దర్గా కమిటీ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి,కడప నగర అభివృద్ధి జరగాలని దర్గాలో ప్రార్థించానని తెలిపారు. దర్గాలో భక్తులు కోరిన కోరికలు తీరుతాయని నమ్మకం అన్నారు. కుల మతాలకు అతీతంగా ఉరుసు మహోత్సవం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ వారు ఖలీమ్,సలీం,ఫారుక్,కమల్ సాబ్, అల్లా బకాష్,ఖలిత్, మౌలాలి,కర్మ తదితరులు పాల్గొన్నారు

## విద్యా సంవత్సరం ముగింపు దశలోనూ విద్యారంగ సమస్యలు పట్టవా నారా లోకేష్..?

### సాంఘిక సంక్షమ వసతి గృహాల్లో మౌలిక వసతులు కల్పించాలి - ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు బత్తల శివ తేజ డిమాండ్



**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు ఏడాది పూర్తవుతున్నప్పటికీ విద్యారంగ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు బత్తల శివ తేజ విమర్శించారు. మంగళవారం కడపలోని స్థానిక ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యువగళం పాదయాత్ర సమయంలో అధికారంలోకి రాగానే జీవో నెంబర్ 77 రద్దు చేస్తామని, పెండింగ్‌లో ఉన్న రూ.6,400 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేస్తామని, సాంఘిక సంక్షమ వసతి గృహాల్లో మౌలిక వసతులు మెరుగుపరుస్తామని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. కానీ, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఇవాళ ప్రశ్నించే గొంతుకలను అణిచివేయాలనే దురుద్దేశంతో విద్యార్థి, యువజన సంఘాల నాయకులపై విశాఖపట్నంలో గత ప్రభుత్వ కాలంలో నమోదైన కేసులను తిరగతోడి, రౌడషీటర్లుగా చూపించడం సిగ్గుచేటు చర్యగా పేర్కొన్నారు. గత ప్రభుత్వం తీసుకువచ్చిన 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్షిప్ (పీ.పీ.పీ) పేరుతో ప్రైవేటుపరం చేస్తే, వైద్య విద్య పూర్తిగా కార్పొరేట్ల చేతుల్లోకి వెళ్లి పేద విద్యార్థులకు వైద్య విద్య, పేదలకు వైద్య సేవలు అందని పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ అండతో పుట్టగొడుగుల్లా పెరిగి, పేద విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేస్తున్నాయని విమర్శించారు. ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడంతో డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వని పరిస్థితి ఏర్పడిందని, దీంతో విద్యార్థులు నడిరోడ్డుపై పడుతున్నారని తెలిపారు. విద్యా హక్కుల కోసం ఏఐఎస్ఎఫ్ చేస్తున్న పోరాటాలు ప్రభుత్వానికి పట్టకపోవడం అత్యంత హేయమైన చర్యగా అభివర్ణించారు. సాంఘిక సంక్షమ హాస్టళ్లలో విద్యార్థులకు తాగునీటి సౌకర్యం లేక, నాణ్యమైన భోజనం అందక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల భవితవ్యం తో కూటమి ప్రభుత్వం ఆడుకుంటోందని ఆరోపించారు. యోగి వేమన యూనివర్సిటీలో ప్రొఫెసర్లు లేక, నిధులు కేటాయించకపోవడంతో డిపార్ట్‌మెంట్లు మూతపడుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. నూతన విద్యా విధానం ముసుగులో విద్యను కాషాయీకరణ చేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతోందని, యూనివర్సిటీల స్వయంప్రతిపత్తిని హరించి రాజకీయ పార్టీల కార్యాలయాలుగా మార్చేస్తున్నారని విమర్శించారు. ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయకపోవడంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందక యూనివర్సిటీలకు దూరమవుతున్నారని తెలిపారు. వెంటనే విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, విద్యార్థి యువజన సంఘాల నాయకులపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే అసెంబ్లీ సమావేశాల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బి. అరుణ్, నాయకులు భరత్ తదితరులు పాల్గొన్నారు.

## శివమాల భక్తులకు మాలాధారణకు వస్త్ర దానం చేసిన బిజెపి శ్రీరాములు



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల మండల పరిధిలోని మల్లికార్జునపురం గ్రామం నందు వెలసిన గుండాలయ్యకోన మల్లికార్జున స్వామి సన్నిధిలో శివమాల ధరించడం జరిగింది. శివదీక్ష గురించి మాట్లాడుతూ కోడిమూర్తి శ్రీరాములు శివదీక్ష ఎంతో పవిత్రమైనది ప్రతి ఒక్క శివయ్య స్వాములు ఎంతో భక్తిశ్రద్ధలతో మాలధారణం ధరించి ఎన్నో జన్మల పుణ్యం చేసుకున్నాము ఈ జన్మకు మనకు ఈ శివదీక్ష వేసుకోవడం సాధ్యమైనదని కోరడమైనది ప్రతి ఒక్క శివయ్య స్వామి మండల కాలం 41 దినములు స్వామి మేము మాలధారణ వేస్తామంటే ప్రతి ఒక శివయ్య స్వామికి వస్త్ర దానము ఇవ్వడం జరిగింది ఏ ఒక్క స్వామి అయిన స్వామి నేను మాలధారణం వేస్తా స్వామి 41 దినములు అంటే వస్త్ర దానం ఇచ్చేదానికి నేను ముందుకు వస్తున్నాను ఈ కార్యక్రమంలో శివయ్య స్వాములు పాల్గొనడం జరిగింది

## సమాజంలో సేవలు నందు తనదైన ముద్ర వేస్తోంది మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్



**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ :** ప్రొద్దుటూరు గవర్నమెంట్ హాస్పిటల్ నందు గుర్తు తెలియని వృద్ధుడు అనారోగ్యం చేత మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి బందువులు ఎవరు ముందుకు రాకపోవడంతో హాస్పిటల్ సిబ్బంది ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యుఐ ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్ ను సంప్రదించగా వారు వెంటనే స్పందించి మంగళవారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, అశోక్ కుమార్,కృప అగ్ని షారోన్ ట్రస్ట్ సభ్యులు, సుమన్ బాబు,ప్రసన్న కుమార్, కిరణ్ కుమార్, మరియు నరేంద్ర.తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. మా శ్రీ అమ్మ శరణాలయం లోని వృద్ధులకు సహాయం చేయదలచిన ఎవరైనా దాతలు ఉంటే ఈ నెంబర్లను సంప్రదించ వలసిందిగా కోరారు – 82972 53484, 9182244150.

## ప్రకృతి విపత్తులు,విపత్కర పరిస్థితుల్లో డ్రోన్‌ల వినియోగం కీలకం

### మిట్స్ యూనివర్సిటీలో అవగాహన సదస్సు - హాజరైన డ్రోగో డ్రోన్స్ సంస్థ డ్రోన్ పైలట్ అండ్ ఇంజనీర్ బి.నందకిషోర్



**కురబలకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లె సమీపంలో గల మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీలో మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం స్టూడెంట్స్ యాక్టివిటీ సెంటర్ పరిధిలోని డ్రోన్ టెక్నాలజీ క్లబ్ సహకారంతో ఫ్లైట్ విత్ రెస్పాన్సిబిలిటీ – డ్రోన్ ఆపరేషన్ సేఫ్టీ ప్రోటోకాల్స్ అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విజయవాడకు చెందిన డ్రోగో డ్రోన్స్ సంస్థ డ్రోన్ పైలట్ అండ్ ఇంజనీర్ బి.నంద కిషోర్ బరిణెపల్లి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు డ్రోన్‌లను బాధ్యతాయుతంగా వినియోగించే విధానాలు,డ్రోన్ ఆపరేషన్ సేఫ్టీ,డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఎవియేషన్ (డీజీసీఏ) నిబంధనలు,రిమోట్ పైలట్ ట్రైనింగ్ మరియు రిమోట్ పైలట్ సర్టిఫికేషన్ అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు.అలాగే ప్రకృతి విపత్తులు,వరదలు,మెడికల్ ఎమర్జెన్సీలు,అగ్నిప్రమాదాలు వంటి ఆపద సమయాల్లో డ్రోన్‌ల వినియోగం ద్వారా ప్రమాద తీవ్రతను ఎలా తగ్గించవచ్చో వివరించడంతో పాటు,వ్యవసాయ రంగంలో పంటలపై ఎరువులు,పిచికారీ,లాజిస్టిక్స్ మరియు రక్షణ రంగాల్లో డ్రోన్‌ల ప్రాముఖ్యతను వివరించారు.డ్రోన్ బ్యాటరీ సేఫ్టీ,గవర్నింగ్ ఏజెన్సీల పాత్ర మరియు యుద్ధ సమయంలో డ్రోన్‌ల ద్వారా సైనికులకు సరఫరాలు,ఆయుధాలు అందించే విధానాలపై కూడా అవగాహన కల్పించారు.విద్యార్థులకు భవిషత్తులో డ్రోన్ టెక్నాలజీ రంగంలో ఉద్యోగ అవకాశాలపై అవగాహనా కల్పించారు.ఈ కార్యక్రమంలో మిట్స్ డ్రోన్ క్లబ్ అండ్ స్టూడెంట్స్ ఆక్టివిటీ సెంటర్ ఇన్‌చార్జ్ డాక్టర్ రెడ్డి హేమంతా,డాక్టర్ ఐ.అరుణ్,డాక్టర్ పృథ్వీ విదీప్,అసిస్టెంట్ ప్రొఫెసర్ రిజ్వాన్,ఫ్యాకల్టీ సభ్యులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆక్రమణల తొలగింపు పై చర్యలు

## హెచ్ఎం శ్రీనివాసులరెడ్డి



వేంపల్లె, మేజర్‌న్యూస్:: స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ముందు ఆక్రమణల తొలగింపుపై చర్యలు చేపట్టినట్లు హెచ్ఎం శ్రీనివాసులరెడ్డి అన్నారు. మంగళవారం ఆ పాఠశాల ముందు జేసిబి ద్వారా ఆ ప్రాంతాన్ని చదును చేశారు. ఆ ప్రాంతంలో మొక్కలు నాటి ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొల్పేందుకు కృషి చేస్తామని, పాఠశాల ఆవరణం ముందు చెత్తాచెదారాన్ని వేయరాదని విజ్ఞప్తి చేశారు. అందుకు ప్రజలు కూడా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు డక్కారమేష్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లూయిూ బ్రయిలీ 164వ వర్ధంతి



**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణం కచేరీ రోడ్ గీత మందిరం పక్కన ఉన్న శ్రీ వీర నారాయణా స్వామి అంధుల ఆశ్రమం యందు ముఖ్య అతిథిగా పులివెందుల డి.ఎస్.పి మురళి నాయక్ లూయిూబ్రెయిలీ గారి చిత్ర పటం పూల మాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. డి.ఎస్.పి మురళి నాయక్ మాట్లాడుతూ చూపు లేని వారికి దేవుడు మానవ రూపమున లూయిూ అని తెలిపారు తోటి అందుల స్నేహితులు వారికి నేను బిఈడి.మరియు ఎం కామ్ చదువు తున్న సమయంలో పాటాలు చదివి వినిపించివారిణి. అంద స్నేహితులు నా కంటే ఎక్కవ మార్కులు సంపాదించేవారు నేను గ్రహించినది అంధులు జ్ఞాపక శక్తిని ఎక్కవ అని తోటి అంధులు చుక్కల లిపి ఎంతో మందికీ వెలుగు దీపం శ్రీ వీర నారాయణా స్వామి అంధుల ఆశ్రమం దిన సర నిత్యావసర సరుకులు కు ఆర్థిక సహాయం అందజేశారు.పండ్లు, బ్రైడ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వి.లక్ష్మ నారాయణా, ఎస్సై ప్రవీణ్ కుమార్ వేముల, తాడిమర్రి ప్రకాష్ రావు. యూసీఐఎల్ ఎస్ఐ మానవత స్వచశీద సేవా సంస్థ, కొండ రెడ్డి, ముక్కోటి శేషయ్య,వెంకట మహేశ్వరి అంధులు ,వృద్దులుఆశ్రమం నిర్వహకులు అనిమేల రామ మోహన్ పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ విగ్రహాన్ని నీటితో శుభ్రం

## ఎన్టీఆర్ వీరాభిమాని నల్లమేకల రామ్మోహన్



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** స్థానిక పులివెందుల బైపాస్ రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహాన్ని నీటితో శుభ్రం చేసినట్లు చింతలమడుగుపల్లి గ్రామానికి చెందిన ఎన్టీఆర్ వీరాభిమాని నల్లమేకల రామ్మోహన్ వెల్లడించారు. మంగళవారం ఈ కార్యక్రమాన్ని చేపట్టినంతరం విగ్రహానికి పూలమాల వేసి నమస్కరించుకున్నారు. అనంతరం అక్కడ ఉన్న స్థానికులకు స్వీట్లు పంచి పెట్టారు. ఆయన మాట్లాడుతూ పేదవాడి జీవితాల్లో వెలుగులు నింపి మహానీయుడు దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని, ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసి దాదాపు పదేళ్లపైనా గడుస్తున్నా ఇప్పటికీ ప్రారంభానికి నోచుకోలేదన్నారు. దీంతో ఆయన విగ్రహాన్ని శుభ్ర పరిచి, ప్రజలకు స్వీట్లు పంచి పెట్టారన్నారు. అలాగే ప్రతి వారానికి ఒకసారి తమ అభిమాన నాయకుడి విగ్రహాన్ని నీటితో శుభ్రం చేస్తామన్నారు.

# అనాధవృద్ధులకు అన్నదానం

## ఎంపిటిసి పఠాన్ రహంతుల్లా



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** స్థానిక రాజీవ్ నగర్ కాలనీలోని అమ్మ అనాధ వృద్ధాశ్రమం వృధ్ధులకు అన్నదానం ఏర్పాటు చేసినట్లు ఎంపిటిసి పఠాన్ రహంతుల్లా అన్నారు. మంగళవారం వైసిపి యువ నాయకుడు ప్రశాంత్ రెడ్డి జన్మదిన వేడుకల్లో భాగంగా అన్నదానం, పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి వృధ్ధులకు పంచిపెట్టారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షంచారు. ఈ కార్యక్రమంలో నాయకులు విశ్వనాథ్, సాగర్ రెడ్డి, సిద్దయ్య, ఆశ్రమ నిర్వాహకుడు వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ సిపి కార్యకర్త ఆకుమల్ల సత్యరాజు మృతికి రెడ్యం సంతాపం



**ఖాజీపేట, మేజర్‌న్యూస్:** ఖాజీపేట మండలం, చెముళ్ళ పల్లె పంచాయతీ, సంజీవ నగరం కు చెందిన వైయస్సార్ సిపి కార్యకర్త ఆకుమల్ల సత్యరాజు (60) అనారోగ్యంతో సోమవారం సాయంత్రం మృతి చెందారు. వైయస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి మంగళవారం ఉదయం సంజీవనగరంలోని వారి స్వగృహంలో ఆకుమల్ల సత్యరాజు మృతదేహంపై పూలమాలవేసి ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని వ్యక్తపరిచారు. సత్యరాజు సతీమణి శ్రీమతి ఆకుమల్ల ప్రమీలమ్మ, కుమారులు రమేష్, వెంకటసుబ్బయ్య, శాంత రాజు, వారి కోడలు వైయస్సార్ సిపి వాలంటీర్ల విభాగం గ్రామ ప్రధాన కార్యదర్శి ఆకుమల్ల మేరీ వారి కుటుంబ సభ్యులను రెడ్యం పరామర్శించి, ఓదార్చి, ధైర్యం చెప్పారు. మంచి మనిషి సత్యరాజు మరణం నన్ను బాధించిందని రెడ్యశీ ఆవేదన చెందారు. ఈ కార్యక్రమంలో చెముళ్ళపల్లె సర్పంచ్ ములపాకు బుజ్జి, మాజీ ఎంపీటీసీ నాగ దాసరి పెద్ద పెంచలయ్య, వైయస్సార్ సిపి మండలం ఎస్.సి. విభాగం ఉపాధ్యక్షుడు నాగ దాసరి అనిల్, వైయస్సార్ సిపి నేతలు రెడ్డి బయపురెడ్డి, ఆరే పీరయ్య, నాగ దాసరి చిన్న పెంచలయ్య, పేట్ల రవి, పెద్ద సంఖ్యలో వైయస్సార్ సిపి శ్రేణులు పాల్గొన్నారు.

# వాహన డ్రైవర్లకు ఉచిత వైద్య పరీక్షలు

## వేంపల్లె సీఐ టి.నరసింహులు



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** వాహన డ్రైవర్లకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వేంపల్లె సీఐ టి.నరసింహులు అన్నారు. మంగళవారం జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ రోడ్డు భద్రతా మాసం సందర్భంగా డ్రైవర్ల ఆరోగ్య పరిరక్షణకు, రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా రక్తపోటు, మధుమేహం, కంటి సమస్యలు తదితర ప్రాథమిక వైద్య పరీక్షలు నిర్వహించామన్నారు. అలాగే డ్రైవింగ్ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. రహదారి బధ్రతకు డ్రైవర్ల ఆరోగ్యం కీలకమని, మున్ముందు మరిన్ని కార్యక్రమాలు చేపడుతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డా.రామ్మోహన్ రెడ్డి, డా.షరీఫ్, ఎస్సై తిరుపాల్ నాయక్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా త్యాగరాజ స్వామి ఆరాధన మహోత్సవం

## నాయీ బ్రహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు వి.వెంకటరత్నం



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** స్థానిక ఆర్టీసి బస్టాండ్ ప్రాంతంలోని గాండ్లవీధిలో వెలసిన సద్గురువు త్యాగరాజ స్వామి ఆరాధన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు నాయీ బ్రహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు వి.వెంకటరత్నం అన్నారు. మంగళవారం వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామి వారి ఆరాధన మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. అలాగే ఆ సేవా సంఘం యువజన విభాగం గౌరవాధ్యక్షుడు గుడిపాడు సిద్దయ్య, ఉపాధ్యక్షుడు రమేష్ బాబు ఆధ్వర్యంలో భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం గౌరవాధ్యక్షుడు డా.సుబ్రమణ్యం, కార్యదర్శి గంగాధర్, హరి, మణికంఠ, పీరయ్య, చంద్రబాబు, వెంకటశివ, చెంద్రాయుడు, యువజన సంఘం అధ్యక్షుడు ప్రదీప్, పెద్ద రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో పోషకాహార తినుబండరాల పంపిణీ




**ఖాజీపేట, మేజర్‌న్యూస్:** ఖాజీపేట మండలం ఆంజనేయ కొట్టాలు గ్రామపంచాయతీ పరిధిలోని కొత్త పుల్లూరు యానాది కాలనీలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పేద విద్యార్థులకు పోషకాహార తినుబండారాలను పంపిణీ చేశారు. అమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో, షాందసాని ఫౌండేషన్ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 80 మంది పేద విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు 20 రకాల పోషకాహార తినుబండారాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ సామాజిక కార్యకర్త సందుల నాగ శివారెడ్డి మాట్లాడుతూ పోషకాహార తినుబండారాల వలన ఆరోగ్యంతో పాటు శక్తి లభిస్తుందని, శరీరంలోని రోగనిరోధక శక్తి పెరిగి అనారోగ్యాలు దరిచేరవని తెలిపారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై గురువులు బోధించే పాఠాలను శ్రద్ధగా నేర్చుకొని మంచి భవిష్యత్తు సాధించి గ్రామానికి, తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు వాగ్దాడం శివశంకర్, వెంకట కృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రతాప్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# దేవ రెడ్డి సంజీవరెడ్డి జన్మదిన సందర్భంగా పలు ఆశ్రమాలలో అన్నదాన కార్యక్రమం



**లింగాల మేజర్ న్యూస్ :** లింగాల మండలంలోని టీడీపీ ఇంచార్జ్ దేవిరెడ్డి సంజీవ రెడ్డి 50వ జన్మదినాన్ని పురస్కరించుకుని పలు సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సంజీవ రెడ్డి తనయుడు దేవిరెడ్డి అనూప్ రెడ్డి, మేనల్లుడు రాకేష్ రెడ్డి కలిసి లింగాల మండలంలో పలు వృద్ధాశ్రమాలలో అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. లింగాల మండలంలోని లింగాల దీనబంధు ఆశ్రమం, అలాగే ఇప్పట్ల సమీపంలో ఉన్న లీలావతి చారిటబుల్ ట్రస్ట్ ఆశ్రమంలో వృద్ధులకు భోజన సదుపాయం కల్పించి మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ సేవా కార్యక్రమంలో లింగాల నీటి సంఘం ఉపాధ్యక్షులు చవ్వ కరుణ్ కుమార్ రెడ్డి, పరమేశ్వర రెడ్డి, ఉపేంద్ర రెడ్డి తదితరులు పాల్గొని కార్యక్రమానికి మద్దతు తెలిపారు. సమాజానికి సేవ చేయడమే లక్ష్యంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పలువురు ప్రశంసలు వ్యక్తం చేశారు.

## దర్జీపల్లిలో 'మీ భూమి మీ హక్కు'

### ఈ-పాస్‌బుక్ పంపిణీ



ఒంటిమిట్ట,మేజర్ న్యూస్ : దర్జీపల్లి గ్రామంలో 'మీ భూమిఉమీ హక్కు' కార్యక్రమంలో భాగంగా ఈఉపాస్‌బుక్ పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహసీల్దార్ దామోదర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అర్హులైన రైతులకు ఈఉపాస్‌బుక్‌లు అందజేశారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి, బొబ్బిలి రాయుడు, ఎంపీపీ ప్రతినిధి బుజ్జి, ఎస్వి రమణ, మాజీ సర్పంచ్ నరసింహులు, యూనిట్ ఇంచార్జ్ ఎల్ల యాదవ్ చంద్రపాల్, ఈశ్వరయ్య, సుబ్బరాయుడు, మహీం, వీఆర్వో అంజి, పెన్న పేరు గ్రామ సర్వేయర్, వీఆర్‌ఏలు ఇతర రెవెన్యూ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తహసీల్దార్ దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ భూమి హక్కుల పరిరక్షణలో ఈఉపాస్‌బుక్‌లు కీలక పాత్ర పోషిస్తాయని, రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జగదీష్ రెడ్డి పార్థివదేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే



**కలికిరి మేజర్‌న్యూస్:** జగదీష్ రెడ్డి పార్థివదేహానికి పీలేరు మాజీ శాసనసభలు చింతల రామచంద్రారెడ్డి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మంగళవారం ఉదయం కలికిరి పట్టణంలోని నర్రావాండ్లపల్లి లో సుబ్బారెడ్డి కుమారుడు జగదీష్ రెడ్డి మరణించిన విషయం తెలుసుకొని అతని ఇంటికి వెళ్లి పార్థివదేహానికి నివాళులర్పించి శోకసముద్రంలో కన్నీరు మున్నిరవుతున్న కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చింతల రమేష్ రెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఎంఎన్ఆర్ క్రికెట్ టోర్నీలో బి.కొత్తకోట జట్టు ప్రతిభ



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర రోడ్డు రవాణా,యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో రాయచోటి నియోజకవర్గం,చిన్నమండ్యంలో జరుగుతున్న మండిపల్లి నారాయణరెడ్డి క్రికెట్ టోర్నమెంటులో బి.కొత్తకోట జట్టు ప్రతిభ కనబరిచింది. ఈ జట్టుకు కెప్టెనుగా నాసిర్ వ్యవహరించగా సయ్యద్ బాషా,సిద్దిక్,ఇర్ఫాన్, సల్మాన్, సందీప్, వినోదకుమార్, బాలాజీ, లొడ్డ హరి, రాజు,నిజాం, కైఫ్, జైపాల్ , ప్రదీప్ సభ్యులుగా పోటీలలో పాల్గొన్నారు. ఇందులో లీగ్ దశలో దశలో విజయం సాధించి శభాష్ అనిపించారు.బి.కొత్తకోట క్రికెట్ జట్టుకు పట్టణ ప్రజలు,రాజకీయ ప్రముఖుల శుభాకాంక్షలు తెలిపారు.

## హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోండి : ఎస్సై సుస్మిత



వీరబల్లి మేజర్ న్యూస్ : హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని ఎస్సై సుస్మిత అన్నారు. మంగళవారం రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా కడప ఎస్పీ షెల్కె నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు వీరబల్లి పోలీసుల ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్లకార్డులు చేత పట్టుకొని హెల్మెట్ ధరించుదాం ప్రాణాలు కాపాడుకుందాం అంటు నినాదాలు చేసుకుంటూ ర్యాలీగా వచ్చి బస్టాండ్ కూడలి నందు మానవహారంగా ఏర్పడి స్థానికులకు,వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై సుస్మిత మాట్లాడుతు ప్రతి వాహనదారుడు హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించి వాహనాలు నడపాలన్నారు, లైసెన్స్, ఇన్సూరెన్స్ పత్రాలు కలిగి ఉండాలన్నారు. హెల్మెట్ తలకు రక్షణ కవచమని అది లేకుండా మోటార్ సైకిల్ తోలవద్దని హితవు పలికారు.ద్విచక్ర వాహనదారులు సురక్షతంగా ఇంటికి వెళ్లడమే ప్రధాన ధ్యేయంగా భావించాలని, తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం ద్వారా ఆకస్మికంగా ప్రమాదం జరిగినపుడు ప్రాణాపాయం నుంచి బయటపడవచ్చని అన్నారు.వాహనదారులు వేగాన్ని నియంత్రించుకుంటూ సురక్షతంగా ప్రయాణించాలన్నారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వడం వలన ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందన్నారు. వాహనాదారులు తప్పనిసరిగా లైసెన్స్, ఇన్సూరెన్స్ తదితర పత్రాలను వెంట ఉంచుకోవాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు నిర్లక్ష్యంగా ప్రయాణించకుండా సురక్షతంగా ఇంటికి చేరడం వలన ఇంటిల్లిపాదీ ఆనందంగా ఉంటారని అన్నారు. ప్రాణం విలువ తెలుసుకొని ప్రయాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అజంతుల్లా,ఎన్ఎస్ఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రఘురామయ్య, అన్నమయ్య జిల్లా రోడ్డు సేఫ్టీ కమిటీ సభ్యులు విఆర్డిఎస్ సురేంద్రారెడ్డి, ఏఎస్సై జోసెఫ్,పోలీస్ సిబ్బంది, కళాశాల సిబ్బంది,వాహనదారులు పాల్గొన్నారు.

## రైతులు లైసెన్స్ పొందిన దుకాణాలలోనే కొనుగోలు చేయండి.. ఏడిఏ శ్రీలత



ములకలచెరువు, మేజర్‌న్యూస్: ములకలచెరువు మండలంలో మంగళవారం రాయచోటి ఏడిఏ శ్రీలత మండలంలోని 29 ఎరువుల దుకాణాదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బయో స్టూమిలెన్స్ ఎఫ్ సి ఓ 1985లో షెడ్యూల్ ఆరులో పొందుపరిచినందున డీలర్లు అందరూ తప్పనిసరిగా లైసెన్స్ ఓ ఫామ్ ఇన్ సెక్షన్ చేసుకుని వారి యొక్క దుకాణంలో బయో స్టూమిలెన్స్ అమ్మకాలు జరుపుకోవచ్చని, అనధికారకంగా ఏ దుకాణంలో అమ్మకాలు జరపరాదని జరిపితే వారిపై కఠిన చర్యలు తప్పవని, ఎరువుల దుకాణంలో కొన్న ప్రతి రైతులకు బిల్లు తప్పనిసరి ఇవ్వాలని, బిల్లు తీసుకున్న రైతు వద్ద సంతకాలు తీసుకోవాలని తెలిపారు. సమావేశం అనంతరం మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఇందులో భాగంగా శ్రీ అన్నదాత ఎరువుల దుకాణంలో స్టాక్ రిజిస్టర్ వాడనందున 7649.5 కేజీలు వాటి విలువ సుమారుగా 1013417 రూపాయలు ఉంటుందని వాటికి స్టాప్ సీల్ ఇవ్వడం జరిగిందని అన్నారు. ముఖ్యంగా రైతులు లైసెన్స్ పొందిన దుకాణాలలోనే ఎరువులు, మందులు కొనుగోలు చేయాలని తెలిపారు. ఏ డి ఏ వెంట ఏవో స్రవంతి మరియు కృష్ణ, జయరాం సిబ్బంది ఉన్నారు.

## పంతగాని ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా విజయవంతం



రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ : రైల్వే కోడూరు పట్టణంలో సూర్య నగర్ లో ఉన్న స్వగృహం నందు మెగా జాబ్ మేళాను టిడిపి నాయకులు , రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ నిర్వహించారు. ఈ జాబ్ మేళా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , ఐటీ , విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబుల ఆదేశాలతో నిర్వహిస్తునట్లు,మా నియోజకవర్గంను కూతవేటు దూరంలో ఉన్న తిరుపతి జిల్లా లో కలిపి , వెంకన్న సన్నిధిలో చేర్చినందుకు ముఖ్యమంత్రికి, ఉప ముఖ్యమంత్రి కి, ఐటి విద్యాశాఖ మంత్రి కి నియోజకవర్గ ప్రజలందరి తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఆయన అన్నారు . ఈ జాబ్ మేళాకు ఐదు మండలాల నుంచి నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు.గత సంవత్సరం లో మొట్ట మొదటిగా జాబ్ మేళాను నిర్వహించినప్పుడు రైల్వే కోడూరు, చిట్వేల్ నుండి దాదాపు 200మంది సెలెక్ట్ అయిన తరుణంలో నా ద్వారా రెండు వందల కుటుంబాలు వారి ఉద్యోగ రీత్యా ఉపాధి పొందుతున్నారు.మండలాలలో ఉన్న చదువుకున్న నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే ఉద్దేశంతో, వారికి తగిన ఉద్యోగాలన్ని కల్పించేందుకు నా శాయశక్తులా కృషి చేయాలని నిశ్చయించుకున్నాను.నా ద్వారా కొన్ని కుటుంబాల్లో నైనా వెలుగులు నింపాలనే ఉద్దేశంతో కొన్ని కంపెనీలను ర్రిస్ట్ చేసి కొని ఈ కంపెనీలను తీసుకుని వచ్చామని ఆయన అన్నారు.నా కనుమేర చూసినంతటలో ఎవరూ నిరుద్యోగులుగా ఉండకూడదనే ఉద్దేశంతో ఈ ప్రక్రియ ప్రారంభించానని ఆయన అన్నారు.

## ఘనంగా ఐ.ఎన్.టి.యు.సి క్యాలెండర్ల ఆవిష్కరణ



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా కేంద్రం,మదనపల్లిలోని జిల్లా వైద్య ఆరోగ్య శాకాధికారి కార్యాలయంలో మంగళవారం జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాకాధికారి డాక్టర్ లక్ష్మనరసయ్య ఉమ్మడి చిత్తూరు జిల్లా ఐ.ఎన్.టి.యూ.సి అధ్యక్షులు లక్ష్మనారాయణ బృందం నూతన సంవత్సరము యొక్క క్యాలెండరు పత్రికలను ఆవిష్కరించారు.ఆవిష్కరణకు ముందు ఉమ్మడి చిత్తూరు జిల్లా ఐ.ఎన్.టి.యూ.సి అధ్యక్షులు లక్ష్మనారాయణ,జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారిణి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా డి.ఎమ్.హెచ్.ఓ మాట్లాడుతూ ఆనంద ఆరోగ్య అన్నమయ్య జిల్లా సాధనకు యూనియన్ తోడుగా ఉండాలని ఆకాంక్షంచారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి.ఎమ్.హెచ్.ఓ డాక్టర్ రమేష్ బాబు,జిల్లా 104 నోడల్ అధికారి డాక్టర్ శ్రీధర్,జిల్లా మలేరియా అధికారి రామచంద్ర రెడ్డి,జిల్లా గణాంక అధికారి ఓబుల్ రెడ్డి,డి.ఎం.హెచ్. ఓ కార్యాలయ సూపరింటెండెంట్ దేవేంద్ర మరియు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఖలీఉల్లా ఖాన్,కార్యవర్గ సభ్యులు దేవేంద్ర,శ్రీనివాసులు,గంగయ్య,సీనియర్ అసిస్టెంట్లు జమీల్,సుజిత్ పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ క్యాలెండర్ ఆవిష్కరణ



కడప టౌన్, మేజర్ న్యూస్ : నగరంలోని స్థానిక బిసి భవన్ లో పత్తూరు గురుస్వామి అధ్యక్షతన నాయిబ్రాహ్మణ క్యాలెండర్ ఆవిష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా విచ్చేసిన చైతన్య స్కూల్స్(కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ) అధినేత ఎన్వీ కృష్ణయ్య ను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2026 నూతన సంవత్సర నాయి బ్రాహ్మణ క్యాలెండర్ ను సుందరంగా రూపొందించారని అభినందించారు.ఈ కార్యక్రమం లో జిల్లా బిసి సంక్షమ సంఘుశీ జిల్లా అధ్యక్షులు బత్తల లింగమూర్తి,ఉపాధ్యక్షులు మునిరత్నం గౌడ్, నరసింహ, కల్యా సుధాకర్, నగర అధ్యక్షులు గొడుగు హరికుమార్, ప్రధాన కార్యదర్శి మేకల సురేంద్ర, ప్రచార కార్యదర్శి రానాప్రతాప్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

సూర్య
www.suryaa.com
KADAPA కడప జిల్లా
బుధవారం
07 జనవరి 2026

## విద్యార్థిపై ముగ్గురు యువకులు దాడి



**రాజంపేట మేజర్‌న్యూస్:** రాజంపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థిపై సోమవారం ముగ్గురు యువకులు దాడి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. తాను కళాశాల ముగించుకుని ఇంటికి వెళ్లేందుకు బస్సు కోసం ఎదురు చూస్తుండగా ముగ్గురు యువకులు బలవంతంగా గ్రౌండ్ లోకి తీసుళ్లి చితకబాదారని విద్యార్థి విష్ణువర్ధన్ తెలిపారు. తీవ్ర గాయాలతో స్పృహ తప్పిపోవడంతో అక్కడే వదిలేసి వెళ్లారన్నారు. స్థానికులు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజాసమస్యలు పరిష్కరించండి..

### కొటాల సర్పంచ్ సహదేవరెడ్డి వేడుకోలు



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్:** తంబళ్లపల్లె మండలం కొట్టాల సర్పంచ్ సహదేవరెడ్డి, మండల అధికారుల మధ్య మంగళవారం ఆసక్తికర సంఘటన ఎదురైంది. గత పది సంవత్సరాలుగా కొటాల సర్పంచ్ గా పనిచేస్తున్న సహదేవ రెడ్డి ఉదయం ఎంపీడీవో కార్యాలయానికి చేరుకుని గ్రామంలో సమస్యలు ఎక్కువ అయ్యాయని నిధులు ఉన్నా ఖర్చు చేయలేని పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. ప్రజల సమస్యలు తీర్చలేని ఈ పదవి నాైందుకని మనస్థాపం చెంది తన రాజీనామా పత్రాన్ని అధికారులకు అందజేయడానికి సిద్ధమయ్యాడు. ఈ సమస్యపై అవాక్కైన ఎంపీడీవో బాపూజీ పట్నాయక్, ఏవో థమస్ రాజా, డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్ లు సర్పంచ్ ను వారించి సమస్యల పరిష్కారానికే మేము ప్రాధాన్యత నిస్తామని నీ సమస్యను పరిష్కరించడానికి మేమున్నామని భరోసా ఇచ్చారు. అనంతరం అధికారులు పంచాయతీలో సర్పంచ్ కు ఎదురైన సమస్యలను ఆరా తీసి బుధవారం విచారణ చేసి న్యాయం చేస్తామని చెప్పడంతో సర్పంచ్ శాంతించారు. కొటాల పంచాయతీకి కార్యదర్శి లేకపోవడం ఇన్చార్జి కార్యదర్శి సర్పంచ్ కు సహకరించకపోవడం తో గ్రామంలో మౌలిక సదుపాయాలు, సమస్యలు ఎక్కువై ప్రజల నుండి ఒత్తిడి వస్తున్నట్లు సర్పంచ్ వివరించారు. అధికారులు వెంటనే ఈ సమస్యపై విచారణ చేయాలని ఎంపీడీవో, ఏవో లు డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్‌ను ఆదేశించారు

## విద్యుత్ చార్జీలు టూ డౌన్ విషయంలో చంద్రబాబు నిర్ణయం హర్షణీయం

### -జంగమ కార్పొరేషన్ చైర్మన్ వాసునూరు చంద్రశేఖర్



**కలికిరి మేజర్ న్యూస్:** విద్యుత్ చార్జీలు టూడౌన్ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం హర్షనీయమని జంగం కార్పొరేషన్ చైర్మన్ వాసునూరు చంద్రశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా విద్యుత్ ఛార్జీల భారం ప్రజలపై పడకుండా ఉండేందుకు, వేల కోట్ల టూ అఫ్ భారాన్ని పూర్తిగా భరించేందుకు చర్యలు తీసుకుంటూ నిర్ణయం తీసుకోవడం రాష్ట్ర ప్రజల సంక్షమాన్ని దృష్టిలో పెట్టుకుని ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేనప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలుపరుస్తూ, ఇవ్వని హామీలు కూడా అమలు చేసుకుంటూ, రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిస్తూ, ముఖ్య మంత్రి నేతృత్వంలో ప్రజలకు మంచి సుపరి పాలన అందిస్తూ, కూటమి ప్రభుత్వం ప్రజలచే మన్ననలు పొందుతున్నదని అన్నారు. జగన్ రెడ్డి పాలనలో ఆక్వా రైతులకు యూనిట్ రూ.3.6 వసూలు చేస్తే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యూనిట్ రూ.1.54 కు తగ్గిస్తూ ముఖ్యమంత్రి కీలక నిర్ణయం తీసుకున్నారని, అదే విధంగావైసీపీ పాలనలో 5.19లకు విద్యుత్ కొనుగోలు చేస్తే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 4.70 లకు కొనుగోలు చేస్తుందని తెలిపారు. అంతే కాకుండా రాష్ట్రంలో రెన్యువబుల్ ఎనర్జికి అధిక ప్రాధాన్యమిస్తూ సోలార్, పవన విద్యుత్ ఏర్పాటే లక్ష్యంగా ముందుకు సాగుతుందని, ఎస్సీ ఎస్టీలకు ఉచిత సోలార్ రూఫ్ టాప్, బీసీ వర్గాలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీకి ఇంకో 20 వేలు అధిక సబ్సిడీ అందించడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, టూ డౌన్ అమలు ద్వారా విద్యుత్ చార్జీల్లో యూనిట్ కు 13 పైసలు తగ్గించిందని అన్నారు.

## రీ సర్వేలో జాయింట్ సర్వే నెంబర్లు ఉన్న రైతులు అర్జీలను సమర్పించి సమస్య పరిష్కరించుకోవాలి

**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** పాసుబుక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి చప్పిడి మహేష్ నాయుడు మండల అధ్యక్షులు చప్పిడి రమేష్ నాయుడు సుండుపల్లి మండలం సుండుపల్లి గ్రామపంచాయతీ భైరవ గుట్ట ఆంజనేయస్వామి గుడి నందు రైతులకు పట్టా పాస్ బుక్కులను డిప్యూటీ ఎమ్మార్వో వినిత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి చప్పిడి మహేష్ నాయుడు, మండల అధ్యక్షులు చప్పిడి రమేష్ నాయుడు పాల్గొన్నారు .అనంతరం డిప్యూటీ ఎమ్మార్వో వినిత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జాయింట్ సర్వే నెంబర్ నందు వేరు వేరు ఖాతాలు సర్వేనెంబర్ ఉన్న రైతులు వినరు ఎమ్మార్వో ఆఫీస్ ముందు అర్జీలు పెట్టుకొని సర్వే చేయించుకుని రైతులకున్న సమస్యలను పరిష్కరించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శివప్రసాద్ నాయుడు, (గుట్ట బాబు ) గ్రామ అధ్యక్షులు సుబ్బరామయ్య, మండల టిడిపి సీనియర్ నాయకులు వెంకటేష్ నాయుడు, మండల మాజీ



అధ్యక్షులు శివ కుమార్ నాయుడు , నాకు సుబ్బయ్య, యూనియన్ భాష, మీసాల వెంకటరామరాజు, చంద్రశేఖర్ రాజు, పాపరాజు, సదాశివరాజు, రామచంద్రయ్య, ఆనంద రెడ్డి, నాగార్జున, ప్రతాప్ రెడ్డి, జనసేన నాయకులు రెడ్డి రాణి, శ్రీనివాసులు, శ్రీను రాజు, మండల రెవెన్యూ అధికారులు వీఆర్వో రవికుమార్ వీఆర్ఏలు వెంకటరమణ, రామచంద్ర,తదితరులు పాల్గొన్నారు.

## నిరాహార దీక్ష చేయుటకు అనుమతి ఇవ్వండి సర్

### కాంగ్రెస్, ముస్లిమ్ లీగ్ ప్రజాసంఘాల నాయకుల వినతి




రామాపురం మేజర్‌న్యూస్ : రాయచోటిని ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలని కోరుతూ మంగళవారం కాంగ్రెస్, ముస్లిమ్ లిగ్ పార్టీలతో పాటు ప్రజాసంఘాల నేతలు సంయుక్తంగా కలిసి తమ నిరసనలనురాష్ట్రప్రభుత్వానికి తెలియజేయుటకు స్థానిక బంగాళా వద్ద గల కాలేజ్ గ్రౌండ్ నందు సామూహిక నిరాహార దీక్షలు చేపట్టుతున్నామని అనుమతి కోరుతూ స్థానిక అర్బన్ పోలీస్ స్టేషన్ సిఐ చలపతి కు పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆ రాజకీయ పార్టీల శ్రేణులు మాట్లాడుతూ ఎంతో వెనుకబడి ఉన్న మా రాయచోటి మండల కేంద్రాన్ని అన్ని వసతులు కల్పించి గత ప్రభుత్వం జిల్లా కేంద్రంగా మారిస్తే .. కూటమి ప్రభుత్వ మాత్రం ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న రాయచోటి జిల్లా కేంద్రాన్ని ఎత్తిసి మళ్లీ వెనక్కి మండల కేంద్రంగా మార్చడం చాలా బాధాకరమన్నారు. మా ఆవేదన ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లడానికి ఈ సామూహిక నిరాహార దీక్షలు చేపట్టడం జరుగుతుందని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో అమీర్ భాష, షపాబుల్,అజీజుర్ రెహమాన్, జిలాన్, మాసూమ్ వలి, నౌషాద్ తదితరులు పాల్గొన్నారు.

## వేగవంతంగా 4వ విడత రీ సర్వే

### రీ సర్వేలో భూముల హద్దులు ఏర్పాటు



**సిద్దవటం మేజర్‌న్యూస్ :** మండలంలోని లింగంపల్లి, మూలపల్లి, నేకనాపురం గ్రామాలలో జరుగుతున్న 4వ విడత రీ సర్వే ను సర్వేయర్లు వేగవంతంగా నిర్వహిస్తున్నారని మండల సర్వేయర్ సోమశేఖర్ తెలిపారు. మండలంలోని నేకనాపురం గ్రామంలో మంగళవారం జరిగిన రీ సర్వే ను మండల సర్వేయర్ సోమశేఖర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మండల సర్వేయర్ మాట్లాడుతూ మండలంలోని లింగంపల్లి, మూలపల్లి, నేకనాపురం గ్రామాలలో 4257.33 ఎకరాల భూమిలో రీ సర్వే జరుగుతుందన్నారు. రైతులు తమ భూములకు సంబందించిన పత్రాలను సర్వేయర్లకు చూపించినట్లయితే ఆయా భూములకు హద్దులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. 100 సంవత్సరాల క్రితం సర్వే జరిగిందని ప్రస్తుతం 4వ విడత సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. చనిపోయిన పట్టా భూములు కలిగిన రైతులు ఎవరైనా ఉంటే వారి వారసులు మ్యూటేషన్ కు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ రేణుక, గ్రామ సర్వేయర్లు రవితేజ, ఉదయ్ కుమార్ వీఆర్ఏలు సుబ్బరాయుడు అమరావతి రైతులు పాల్గొన్నారు.

## వారపు సంత ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేయండి..



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్:** తంబళ్లపల్లె వారపు సంత ప్రభుత్వం కేటాయించిన స్థలంలో ఏర్పాటు చేయాలని కూటమి నాయకులు ఎంపీడీవో బాపూజీ పట్నాయక్ కు వినతిపత్రం ఇచ్చారు. తంబళ్లపల్లె నియోజకవర్గం కేంద్రం క్రాస్ రోడ్ మదనపల్లి, ములకలచెరువు, పెద్దమండెం రహదారులకు కూడలిగా నిలిచింది.నిత్యం వందలాదిగా ఆర్టీసీ తో పాటు ప్రైవేటు వాహనాలు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు,వేలాదిగా జన సంచారంతో కిటకిటలాడుతుంది. కొందరు ఈ రోడ్డు ప్రక్కనే కూరగాయల దుకాణాలు తోపాటు పలు రకాలు దుకాణాలు నిర్వహణతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పలుమార్లు ట్రాఫిక్ స్తంభించి వాహనాలు నిలిచిన సంఘటనలు ఎదురవుతున్నాయని ప్రభుత్వం పాత జూనియర్ కాలేజ్ వెనుక వారపు సంతకు స్థలం కేటాయించిందని ఆ స్థలంలో సంత నిర్వహించాలని కూటమి నాయకులు సుగవాసి శివకుమార్, ఆకుల రెడ్డప్ప రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మణి, కూటమి నాయకులు అధికారులకు వినతి పత్రం అందజేశారు.

## అన్నదాతల సంక్షమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

### - ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా స్పష్టం

### - రైతులకు రాజముద్ర కలిగిన పాసుపుస్తకాలు పంపిణీ



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** అన్నదాతల సంక్షమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పేర్కొన్నారు.మంగళవారం మండలంలోని వలసపల్లి పంచాయతీ,మొలకలదిన్నె 90 మంది రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు షాజహాన్ బాషా మాట్లాడుతూ గత ప్రభుత్వ విధానాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారని,వారి తప్పులు సరిదిద్దుతూ రైతులకు మేలు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.గత ప్రభుత్వంలో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఫోటోతో పాస్ పుస్తకాలు ముద్రించారని,అయితే కూటమి ప్రభుత్వం రాజముద్రతో పాస్ పుస్తకాలను ప్రచురించి అందిస్తోందన్నారు.అన్నదాతగా సుఖీభవ పథకం ద్వారా రైతులకు ప్రతి ఏటా రూ.20 వేలు వారి ఖాతాల్లో వేయడం జరగతోందని,రైతు సేవా కేంద్రాల ద్వారా ఎరువులు విత్తనాలను సకాలంలో అందిస్తున్నామని వెల్లడించారు.కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ నవీన్ చౌదరి,తెలుగుదేశం పార్టీ నాయకులు,కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ సాయి డిగ్రీ కళాశాలలో సంక్రాంతి ముగ్గుల పోటీల నిర్వహణ



**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలో ఉన్న శ్రీ సాయి డిగ్రీ కళాశాలలో ప్రతి సంవత్సరం నిర్వహించే విధంగా ఈ 2026 కొత్త సంవత్సరంలో అడుగులు పడుతున్న వేళ సాయి డిగ్రీ కళాశాలలో సంక్రాంతి సంబరాలు జరుపుకోవడం అనేది ఆనవాయితీగా వస్తున్న తరుణంలో అందులో భాగంగానే ఈ సంవత్సరపు సంక్రాంతి సంబరాలలో మంగళవారం ముగ్గుల పోటీలు నిర్వహించామని ఆ కళాశాల ప్రిన్సిపాల్ ముత్యాల పెంచలయ్య తెలిపారు .ఈ దినం జరిగిన ముగ్గుల పోటీలలో దాదాపు 80 మంది పాల్గొన్నారు. ముగ్గులు పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి ప్రథమ బహుమతిగా 2 వేల16 రూపాయలు , ద్వితీయ బహుమతిగా వెయ్యి 16 రూపాయలు,తృతీయ బహుమతిగా 5 వందల16 రూపాయలగా ప్రకటించాం. 2026 కు సంబంధించిన జనవరి 6 వి తేదీ నిర్వహించిన ముగ్గులు పోటీలలో విజేతలుగా మొదటి బహుమతి 2 బి య స్సి నుంచి . సంధ్య, ద్వితీయ బహుమతి గా 1 బి. కామ్ నుంచి ఎ. నవనీత, త్రుతీయ బహుమతి గా2 బి. జడ్. సి. నుంచి టి.పూజిత ఎంపిక అయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ ముత్యాల పెంచలయ్య తెలియజేసారు.ఇంత గొప్పగా వేసిన విజేతలను ప్రిన్సిపాల్ ముత్యాల పెంచలయ్య డైరెక్టర్ పి. శ్రీనివాసులు, అధ్యాపక బృందం అభినందించారు.

## చదువుల తల్లులు సావిత్రిబాయి పూలే, ఫాతిమా షేక్



**కడప టౌన్, మేజర్ న్యూస్:** చదువుల తల్లులు సావిత్రిబాయి పూలే ఫాతిమా షేక్ ల జయంతులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని,అలాగే జనవరి 3 వ తేదీని సావిత్రి బాయి పూలే జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి అన్నారు.కడప టౌన్ నందు గల సోనియా స్కూల్ ఆఫ్ నర్సింగ్ కళాశాల, భారత్ మహిళా పాలిటెక్నిక్ కళాశాల లలో ఆధునిక భారతదేశ మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయులు సావిత్రిబాయి పూలే – ఫాతిమాషేక్ జయంతి వారోత్సవాల కార్యక్రమాల సమావేశాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములో మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి, రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మ , కళాశాలల కరెస్పాండెంట్ లు ఫరూక్ అహ్మద్,భవనాసి శివ ప్రసాద్ లు పాల్గొని సావిత్రిబాయిపూలే ఫాతిమాషేక్ ల చిత్రపటాలకు పూలమాల లు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పట్నం రాజేశ్వరి మాట్లాడుతూ మహిళల విద్యా కోసం కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి పీడిత ప్రజల గొంతుకై నినదించిన మాతృమూర్తి సావిత్రిబాయి పూలే అని అన్నారు. ఆమె మానవ హక్కుల గురించి ఇతర సామాజిక సమస్యల గురించి మహిళలను చైతన్య పరచడానికి 1852 సంవత్సరములో మహిళా సేవా మండల్ అను మహిళా సంఘాన్ని స్థాపించి మహిళలపై జరుగుతున్న వివక్షతకు వ్యతిరేకంగా, మహిళల హక్కుల కోసం పోరాడిన పోరాట యోధురాలు సావిత్రిబాయి పూలే అని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మ మాట్లాడుతూ మహిళల హక్కులే మానవ హక్కులని, బాలికలకు శక్తివంతమైన ఆయుధం విద్య ఒక్కటే అని తొలిసారిగా నినదించిన మాతృ మూర్తులు సావిత్రిబాయి పూలే ఫాతిమా షేక్ లు అని ఆ మహనీయులను నేటి తరం విద్యార్థినులు ఆదర్శంగా తీసుకొని వారి ఆలోచనా విధానంతో భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం అనంతరం మహిళా ఐక్య వేదిక క్యాలెండర్ ను విడుదల చేసి ఉపాధ్యాయులకు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బేడా బుడగ జంగం రాష్ట్ర నాయకులు ధూపం రాజు, ఎస్.ఎఫ్.ఐ మాజీ నాయకులు మహేష్, అన్వర్ హుస్సేన్, న్యూ నేటివ్ మినిస్ట్రీస్ అధ్యక్షులు పాస్టర్ పి.మహేష్, రవితేజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎస్టియు డైరీ,స్టడీ మెటీరియల్ ఆవిష్కరణ

### ఎస్టియు స్టడీమెటీరియల్ పది విద్యార్థులకు ఎంతో ఉపయోగకరం.- ఎంఈఓలు ప్రేమ్ సాగర్,మస్తాన్ వలి



**కలసపాడు మేజర్‌న్యూస్ :** ఎస్టియు రూపొందించిన డైరీ మరియు స్టడీమెటీరియల్ ఉపాధ్యాయులకు,పదో తరగతి విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని ఎంఈఓలు పి.ఎం.ప్రేమ్ సాగర్, ఎస్.మస్తాన్ వలి, క్లస్టర్ ప్రధానోపాధ్యాయుడు ఎన్.వి.రమణయ్య తెలిపారు. మంగళవారం కలసపాడులోని ఎంఈఓ కార్యాలయం వద్ద ఎస్టియు మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్.వి.సత్యనారాయణ, ఎం.బాలరాజునాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్టీయూ డైరీ మరియు స్టడీ మెటీరియల్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఓలు మాట్లాడుతూ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలోనే కాకుండా, విద్యార్థులకోసం స్టడీమెటీరియల్ రూపొందించడం ఒక మంచి కార్యక్రమమని పేర్కొన్నారు. డైరీలో పొందుపరచిన అంశాలు కూడా ఉపాధ్యాయులకే కాకుండా ఉద్యోగులందరికీ ఉపయోగపడే విధంగా ఉన్నాయన్నారు. సమస్యలపట్ల,జీవోలపట్ల పూర్తి అవగాహన కలిగిన నాయకులు ఎస్టీయులో ఉండడం అభినందించదగ్గ విషయం అన్నారు.అదేవిధంగా సామాజిక సేవలో సైతం ఎస్టీయూ ముందంజలో ఉంటుందన్నారు. గత సంవత్సరం కూడా ఎస్టీయూ ఆధ్వర్యంలో రూపొందించిన స్టడీ మెటీరియల్ పదో తరగతి విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడి ఉత్తీర్ణతా శాతం, మార్కుల శాతం పెరగడంలో తోడ్పడిందన్నారు. ఎస్టియు రాష్ట్ర నాయకుడు పి.రమణారెడ్డి,జిల్లా ఆర్థికకార్యదర్శి యు.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మండలంలోని జిల్లా పరిషత్, కేజీబీవీ ఐదు ఉన్నత పాఠశాలల యందు పదో తరగతి చదువుతున్న సుమారు 200 మంది విద్యార్థినీ,విద్యార్థులకు రెడ్డిపల్లె ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న కే.వెంకటసుబ్బారెడ్డి మరియు చెన్నారెడ్డిపల్లె ఆర్సీఎం ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న టి.గౌరీదేవిల సహకారంతో ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.గొప్ప మనసుతో సహకారం అందించిన దాతలు ఇరువురికి అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం ప్రభుత్వ పాఠశాలల యందు చదువుతున్న విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ఎస్టియు ఎల్లప్పుడూ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రకౌన్సిలర్లు వాకా చంద్రశేఖర్,పుల్లయ్య, జిల్లాకార్యవర్గ సభ్యులు శేఖర్ బాబు, వెంకటరెడ్డి, బాలరాజు, శ్రీనివాసులు,శివారెడ్డి, సత్యనారాయణ,ఆఫీస్ ఇంచార్జి కస్తూరి శ్రీనివాసులు,జిల్లాకమిటీ కన్వీనర్లు బి.ఎన్.వి.ప్రసాద్, జి.రమణారెడ్డి,మూల రామకృష్ణారెడ్డి, మండల ఆర్థిక కార్యదర్శి గురుప్రసాద్, వినోద్ కుమార్, మండలశాఖ గౌరవాధ్యక్షులు రమణ,భాస్కర్ రెడ్డి,గౌరవ సలహాదారులు నాగేశ్వరరావు, మండలశాఖ కార్యవర్గసభ్యులు రమాదేవి, గుల్జార్ బేగం, మణిమాల,శైలజ, వైష్ణవి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మీ భూమి - మీ హక్కుః ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్న స్టేట్ డైరెక్టర్



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మీ భూమి మీ హక్కు రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రివర్యులు సవితమ్మ రాజంపేట నియోజకవర్గం ఇన్చార్జి చమర్తి జగన్మోహన్ రాజు మరియు టిడిపి నియోజకవర్గ నాయకులతో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూర్ భాషా దూదేకుల వెల్ఫేర్ అండ్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్, డాక్టర్ నాగూరు వీరభద్రుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరభద్రుడు మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన పట్టాల పంపిణీలో రైతుల పాస్ పుస్తకాల మీద గత ప్రభుత్వం సీఎం ఫోటోలను వేసి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను ప్రవేశపెట్టారు. అరాచక పాలన నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కాపాడుకోవాలని ధ్యేయంతో ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారు. కూటమి ప్రభుత్వంలో రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలు రైతులకు అందిస్తూ వారి భూమి మీద వారికి సర్వహక్కులను కలిగిస్తూ అందివ్వడం జరుగుతున్నది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన కడప జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు, రాష్ట్ర బిసి మరియు చేనేత జోళిశాఖ మంత్రివర్యులు సవితమ్మ కు ధన్యవాదాలు తెలియజేస్తూ రాజంపేట నియోజకవర్గం ఇన్చార్జి చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందాలని, ఇదే విధంగా కూటమి ప్రభుత్వం ప్రజల మనోభావాలను తృప్తిపరుస్తూ ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.

## మా ఇండ్లకు నష్టపరిహారం చెల్లించాలి

### చైర్మెన్ వరప్రసాద్ ఆధ్వర్యంలో ఆర్డీవో చిన్నయ్యకు వినతి పత్రం ఇచ్చిన రాజారెడ్డి కాలనీ వాసులు



**పులివెందుల, మేజర్ న్యూస్ :** పులివెందుల పట్టణంలోని రాజారెడ్డి కాలనీ సమీపంలో నేషనల్ హైవే రహదారి వెళ్తుండడంతో ఆ రోడ్డుకు సంబంధించి రాజారెడ్డి కాలనీలోని కొన్ని ఇండ్లు రోడ్డులోకి పోవడంతో ఇంటి యజమానులకు ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకుండా గుత్తేదారులు ఇళ్లకు మార్కింగులు వేయడం ఏమిటని కాలనీ ప్రజలు అంటున్నారు. మంగళవారం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ చిన్నయ్యను మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ తో కలిసి వెళ్లి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ వరప్రసాద్ మాట్లాడుతూ రాజారెడ్డి కాలనీలో దాదాపు ముప్పై ఇళ్లు పైన రోడ్డుకు పోతున్నాయని వాటికి ఎలాంటి నష్టపరిహారం చెల్లించకుండా గుత్తేదారులు ఇండ్లకు మార్కులు వేస్తున్నారని ఆయనకు తెలిపారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద ఏదో ఒకచోట ఇళ్లు కోల్పోయిన వారికి ఇళ్లను నిర్మించి ఇవ్వాలని అలాగే నష్టపరిహారం చెల్లించాలని ఆయనను కోరారు. ఇందుకు ఆయన స్పందిస్తూ ఉన్నతాధికార దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మీ సమస్యకు పరిష్కారం చేస్తామని వారికి తెలిపారు.

## ఇస్కాన్ ఆధ్వర్యంలో భగవద్గీత శిక్షణా తరగతులు



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** స్థానిక కొర్రపాడు రోడ్డు లోని త్రీ టౌన్ పోలీసు స్టేషను ప్రక్కన వున్న ఇస్కాన్ మందిరంలో గోపాల్ - ఇ - స్కూల్ ఆధ్వర్యంలో భగవద్గీత శిక్షణా తరగతులు ఏర్పాటు చేశామని ఇస్కాన్ ప్రతినిధులు భక్త శబరీష్, నారాయణ దాసు తెలిపారు. మంగళవారం వారు స్థానిక ప్రెస్ క్లబ్ లో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ సంక్రాంతి సెలవుల సందర్భంగా ఈ నెల 10వ తేదీ నుంచి 18 వ తేదీ వరకు ఉదయం 9.45 నుండి 1 గంట వరకు ఈ శిక్షణ సాగుతుందని, శిక్షణ సందర్భంగా ప్రతిరోజూ విద్యార్థులకు రెండు పూటలా అల్పాహారం అందిస్తామని వివరించారు. ప్రవేశ రుసుము 500 రూపాయలని, రిజిస్ట్రేషన్ 7వ తేదీ లోపు చేసుకోవాలని సూచించారు. శిక్షణ కు సంబంధించిన పరీక్ష 17వ తేదీ నిర్వహిస్తామని, భగవద్గీత శ్లోకాలకు 25, ఎంసిక్యూ కు 25, సత్ప్రవర్తన కు 10 మార్కులని తెలిపారు. 1 నుండి 5వ తరగతి, 6 నుంచి 10 వ తరగతి విద్యార్థులకు వేర్వేరుగా జరిగే ఈ శిక్షణ లో పరీక్ష అనంతరం 25వ తేదీ ఆదివారం బహుమతి ప్రదానం చేస్తామని, 2 బ్యాచ్ లకు వేర్వేరుగా తొలి బహుమతి 5000, రెండవ బహుమతి 3000, మూడవ బహుమతి 1000 రూపాయలతో పాటు 10 కన్సొలేషన్ బహుమతులు అందిస్తామని వివరించారు. కావున విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**- ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్**



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** పల్లె పండుగ 2.0 కార్యక్రమంలో భాగంగా దువ్వూరు మండలం గుడిపాడు గ్రామంలో మంగళవారం జరిగిన అభివృద్ధి పనుల పండుగలో మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు మరియు శంకుస్థాపనలు నిర్వహించారు. రూ. 10 లక్షలతో సీసీ రోడ్ల ప్రారంభం ఉపాధి హామీ నిధులు 10 లక్షల రూపాయలతో గ్రామంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. గ్రామాల అభివృద్ధిలో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ?పాడి రైతులకు అండగా ఉండాలనే ఉద్దేశంతో మినీ గోకులం షెడ్ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ నిర్వహించారు. అనంతరం జరిగిన స్వచ్ఛ సంక్రాంతి గ్రామసభలో ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన సమాజం సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జె. సుబ్బారెడ్డి, తహసిల్దార్ సంజీవరెడ్డి, ఏపీఓ లక్ష్మనారాయణ ,మండల టిడిపి అధ్యక్షుడు బోరెడ్డి వెంకట రమణారెడ్డి, పట్టణ ఇంచార్జ్ పాపినేని రాంబాబు, మండల స్థాయి అధికారులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతుల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

**బద్వేల్ తెదేపా ఇన్చార్జి రితీష్ కుమార్ రెడ్డి**

కలసపాడు మేజర్‌న్యూస్ : రైతుల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని రైతులకు ఎటువంటి భూ సమస్య లేకుండా చేయాలనే ప్రధాన లక్ష్యంతో ప్రభుత్వం రీ సర్వే నిర్వహించి పట్టాదారు పాసు బుక్కులను పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టిందని బద్వేల్ తెదేపా ఇన్చార్జి రితీష్ కుమార్ రెడ్డి తెలిపారు మంగళవారం మండలంలోని పెండ్లి మరి, పంచాయతీలో పట్టాదారు పాసుబుక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు రైతులు భూముల విషయంలో ఎటువంటి సమస్య లేకుండా రీ సర్వే జరిపి నూతన పట్టాదారు పాసుబుక్కులు పంపిణీ చేస్తుందన్నారు కావున ప్రతి ఒక్క రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రైతుల కోసం అనేక సంక్షమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నారు అందులో భాగంగా కలసపాడు మండలంలో సుమారు 4000 పాసుబుక్కులు వచ్చాయన్నారు కొన్ని చోట్ల ఆధార తప్పిదం వల్ల కొన్ని రాలేదని ప్రతి ఒక్కరికి పాసుబుక్కు అందుతుందన్నారు ఏ ఒక్క రైతు ఇబ్బంది పడకూడదన్నారు మండలంలో మొత్తం 25 విలేజి లలో రీ సర్వే జరిగితే వాటిల్లో 15 విలేజీలు రీ సర్వే పూర్తి అయిందని మిగతావి 9 రీ సర్వేపూర్తి చేసి పట్టాదారు పాస్ బుక్కులు అధికారులు అందజేస్తామన్నారు ప్రతినెల 2 తారీకు నుంచి 9 వరకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ



చేస్తారన్నారు ప్రభుత్వ రాజముద్ర తో కొత్తగా ముద్రణ ఏమైనా తప్పులు ఉంటే వెంటనే సవరణ చేయాలని ఆదేశించిందని ఆయన తెలియజేశారు అనంతరం రైతులకు పట్టాదారు పాసుబుక్కులను అందజేశారు ఈ కార్యక్రమంలో తాసిల్దారు మధురవాణి ఏపీ రోడ్డు రవాణా డైరెక్టర్ సాధనకారి రంతు, కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జరోసన్న, బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ నాగేంద్ర, సీతా వెంకటసుబ్బయ్య, కలసపాడు తెదేపా పార్టీ ఉపాధ్యక్షుడు పట్టాభి రెడ్డి ఎగువ సగిలేరు నీటి సంఘం అధ్యక్షుడు నీటి సంఘం అధ్యక్షుడు కొత్తపల్లి చిన్న రంగారెడ్డి రాచెరువు నీటి సంఘం అధ్యక్షుడు అన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి మామిళ్ళ పల్లె మన్యం మల్లికార్జున రెడ్డి,పెల్లి మర్రి తెదేపా నాయకులు లక్ష్మరెడ్డి, వెంకట్రామిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, కలసపాడు యువ నాయకుడు శ్రావణ్ కుమార్ రెడ్డి తెల్లపాడు రోసి రెడ్డి, తంబళ్లపల్లె ఉమామహేశ్వరుడి, డీలర్ దాదా, హయత్ పెద్దిరెడ్డి రామకృష్ణారెడ్డి డిప్యూటీ తాసిల్దారు మోహనరాజు, ఆర్ఐ సింధుజ,వీఆర్వో వేణు తదితరులు పాల్గొన్నారు

# పాఠశాలలను తనిఖీ చేసిన ప్రొద్దటూరు ఉప విద్యాధికారిణి మీనాక్ష

**దువ్వూరు,మేజర్‌న్యూస్ :** ప్రొద్దుటూరు ఉప విద్యాధికారిణి యు. మీనాక్ష మంగళవారం దువ్వూరు మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను మరియు విద్యాశాఖ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె విద్యా ప్రమాణాలను, పాఠశాలల పనితీరును సమీక్షంచారు. తొలుత మండల విద్యాశాఖాధికారి కార్యాలయాన్ని సందర్శించి, రికార్డులను మరియు కార్యాలయ పనితీరును పరిశీలించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి, విద్యార్థినుల విద్యా ప్రగతిపై పాఠశాల ప్రత్యేక అధికారి మల్లేశ్వరిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాలికల విద్యపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.దువ్వూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి, పదవ తరగతి విద్యార్థుల కోసం రూపొందించిన కార్యాచరణ ప్రణాళిక అమలును పరిశీలించారు. ఈ విద్యా సంవత్సరం పదవ తరగతి ఫలితాల్లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.పాఠశాల పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా



ఉంచుకోవాలని, ఆహ్లాదకరమైన వాతావరణంలో బోధన సాగాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి-1 రమణయ్య , కేజీబీవీ ప్రత్యేక అధికారి మల్లేశ్వరి , జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఆవుల శ్రీనివాసులుమరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్యం కాపాడే పార్కు స్థలంలో అక్రమంగా చర్చి నిర్మాణాలు

**తొలగించాలంటూ ర్యాలీ అనంతరం వినతి పత్రం సమర్పణ - అక్రమ నిర్మాణాలు వెంటనే తొలగించాలి లేకుంటే ఆందోళన చేపడతాం : విశ్వహిందూ పరిషత్**

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** ప్రజా ఆరోగ్యం కాపాడే పార్కు స్థలంలో అక్రమంగా చర్చి నిర్మాణాం తొలగించాలంటూ ర్యాలీ అనంతరం వినతి పత్రం అందజేతఅక్రమ నిర్మాణాలు వెంటనే తొలగించాలి లేకుంటే ఆందోళన చేపడతాంవిశ్వహిందూ పరిషత్ హెచ్చరికబద్వేలు పట్టణంలోని విశ్వహిందూ పరిషత్, హిందూ సంఘాల ఆధ్వర్యములో బద్వేలు టౌన్ ఎన్జీవో కాలనీలోని పార్కు స్థలములో ఎటువంటి అనుమతులులేని ఆక్రమ చర్చి నిర్మాణము వెంటనే తొలగించు విషయమై రెండవ పర్యాయము విజ్ఞప్తి చేసారు. గత రెండు వారముల ముందు చీ+టా కాలనీలో ప్రజల అవసరాలకు లేదా పిల్లల పార్కు కొరకు కేటాయించిన స్థలములో ఎటువంటి ప్రభుత్వ అనుమతిలేని అక్రమ చర్చి నిర్మాణం గురించి హిందూ సంఘాల ఆధ్వర్యములో తమరికి తెలియజేసి యున్నాము. ఆ అక్రమ చర్చి నిర్మాణములో బద్వేలు మున్సిపల్ కమిషనర్ గారు ప్రభుత్వ భూమి ఆక్రమించరాదని ఆ ప్రదేశములో కేవలం ఒక బోర్డును మాత్రమే ఏర్పాటు చేశారు కానీ, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధముగా లక్షల విలువైన స్థలములో చర్చి ముసుగులో ఎటువంటి నామమాత్రపు అనుమతులు కూడా లేని అక్రమ చర్చి నిర్మాణం తొలగించలేదని తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నామని, తక్ష్యణమే స్పందించి వెంటనే తొలగించాలన్నారు. 5 శాతం కూడా లేని క్రైస్తవులకు బద్వేలు టౌన్ సిద్దవటం రోడ్డు, నెల్లూరు రోడ్డు, మైదుకూరు మెయిన్ రోడ్లలో 30 ఎకరాలపైగా చర్చిల పేరుతో కమర్షియల్ వ్యాపార సముదాయం నిర్మించియున్నారని ప్రార్ధనాలయము పేరుతో వ్యాపారాలు ఉపయోగములో ఉన్నాయని, బద్వేలు గోపవరం మండలాల్లో దాదాపు 60 పైగా గౌరవ జిల్లా కలెక్టర్ గారు మరియు బద్వేలు మునిసిపల్ కమీషనర్ గారి అనుమతి లేని చర్చిలు ఉన్నాయి. ప్రభుత్వం ప్రజల అవసరనిమిత్తం కేటాయించిన విలువైన స్థలములను కూడా కొంతమంది క్రైస్తవులు చర్చిలు నిర్మాణం చేస్తున్నారు. ప్రభుత్వ భూమిని జూ× చర్చికి వ్యాపారాలు చేసుకోమని ఏ చట్టం ప్రకారం ఇచ్చారో తెలియజేయగలరని మనవి. ప్రభుత్వ ఉన్నతాధికారులు కానీ, రాజకీయ నాయకులు కానీ ఏమాత్రం కఠిన చర్యలు తీసుకోక పోవడం వలన ఇదే ఆదునుగా భావించి మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాల్లో సైతం రాత్రికి రాత్రే అక్రమ చర్చిల నిర్మాణం జరుగుతున్నాయి. 80 శాతం ఉన్న హిందువులకు కనీసం ఒక ఎకరా స్థలం కూడా హిందూ దేవాలయాలకు లేదు. కానీ రెండు లేదా మూడు సెంట్ల స్థలంలో ఎక్కడైనా హిందూ దేవాలయం భక్తులు కట్టుకోబోతే అధికారులు అనేక రకాలుగా ఇబ్బంది పెడుతున్నారు. ఇది హిందూ దేశమా లేక క్రైస్తవ దేశమా అని హిందువులు ఆవేదన పడుతున్నారని, హిందూ ధర్మంపైన విదేశీ మతాలు రకరకాల మాయమాటలతో ఎత్తుగడలతో మతమార్పిడి చేస్తున్నారని, క్రైస్తవ మతాన్ని ఆచరిస్తూ క్రైస్తవులుగా జీవిస్తూ హిందూ మతములో ఉన్నట్లు ాజ సర్టిఫికేట్ లు పొంది ఉద్యోగాలు చేసుకుంటూ, నిజమైన హిందువులకు (SC,ST హరిజన, గిరిజన) అన్యాయం జరుగుతున్నా రెవిన్యూ, మునిసిపల్ అధికారులు చోద్యం చూస్తున్నారని ఓట్ల కోసం రాజకీయ నాయకులు హిందువులకు తీవ్రద్రోహం చేస్తున్నారని.వెంటనే చర్యలు తీసుకోవాల్సిందిగా మిక్కిలి విన్నపం కోరుచున్నాము. ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ 1) కాలనీలోని అక్రమ చర్చిని వెంటనే తొలగించాలని, 2) బద్వేలు, గోపవరం మండలాల్లో గౌరవ జిల్లా కలెక్టర్ గారి ఉత్తర్వులతో నిర్మించిన చర్చిల జాబితా సమర్పించాలని, 3) హిందూ ధర్మాన్ని ఆచరిస్తూ హరిజన, గిరిజనులకు మాత్రమే SC, ST సర్టిఫైట్లు మంజూరు చేయాలని, 4) ఇప్పటి నుండి క్రైస్తవ మతాన్ని ఆచరించే వారికి ాజ, ాు సర్టిఫైట్లు మంజూరు చేసే అధికారులపై సత్వరమే విచారించి చట్టపరమైన చర్యలు తీసుకోగలరని, 5) ప్రభుత్వ అనుమతిలేని అక్రమ చర్చిలను తొలగించాలని, 6) బద్వేలు ప్రభుత్వ వైద్యశాలకు అనారోగ్య ప్రజల అవసరనిమిత్తం సిద్ధవటం మెయిన్ రోడ్డు నుండి జూ× చర్చి ఆవరణం మీదుగా రోడ్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు. NGO కాలనీలోని ప్రభుత్వ అనుమతులులేని చర్చి నిర్మాణము తొలగించి పార్క్ కొరకు అధికారికంగా ఉత్తర్వులు మంజురు చేయగలరని తెలిపారు. ఈ కార్యక్రమములో ఈ కార్యక్రమంలో పాల్గొనేవారు హిందూ సంఘాల కన్వీనర్ చెన్నమరాజు రామకోటి రాజు, బద్వేలు విశ్వ హిందూ పరిషత్ అధ్యక్షులు పెరుగు వెంకటయ్య, ఉపాధ్యక్షులు పెద్ది సుధాకర్, హిందూ సంఘాల నాయకులు వేణు యాదవ్, బద్వేలు ప్రఖండ పత్తిపాటి నరసింహులు, బద్వేలు బలిజ సంఘము గౌరవాధ్యక్షులు హనుమంతు బాలనరసింహులు, అధ్యక్షులు సింగంశెట్టి





వెంకటసుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి కొర్రపాటి సురేంద్ర, ట్రెజరర్ వాయిలేటి శీను, ఉపాధ్యక్షులు కొంకుల రమణ, బీజేపీ నాయకులు కుప్పాల నరసింహులు, వేమనారాయణ రెడ్డి, శివ రెడ్డి, బోర్ రాజా, బైనబోయిన శివ, అశోక్, విశ్వనాథ్, ఇరగబోయిన చంద్ర, శివ శంకర్, శ్రీరాములు పాల్గొన్నారు.

# రజకులకు ఎస్సీ జాబితాలో చేర్చాలి

## మాజీ టూరిజం బోర్డు చైర్మన్ లోగిడి జయన్న



**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** తెలుగు దేశం పార్టీ 1983 నుండి నేటి వరకు.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి నేటి ఆంధ్రప్రదేశ్ వరకు ఇప్పటికి 6 సార్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడమే కాకుండా కేంద్రంలో 3 సార్లు ఎన్డీఏ కు మద్దతుగా ఉంటూ ఎన్నికలు వచ్చినా ప్రతిసారీ రజకులను ఎస్సీ జాబితాలో చేర్చుతామని హామీ ఇవ్వడం తీరా గెలిచాక ఆ మాట మరవడం సీఎం చంద్రబాబు కు అలవాటుగా మారిందని వైసీపీ రజక విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లోగిడి జయన్న ఎద్దేవా చేశారు. మంగళవారం ఆయన కడపల విలేఖలు సమస్యలు మాట్లాడుతూ రజక ఫెడరేషన్ చెర్మన్ రజకుల అభివృద్ధి సంక్షమ పథకాలను ఎస్సీ రిజర్వేషన్ అమలును మరచి కేవలం ధోభిఘాట్లు,రజక ఆకాంక్ష సభల పేరుతో కాలయాపన చేస్తూ ఊకదంపుడు ఉపన్యాసాలకే పరిమితమవడం రజకుల దౌర్భాగ్యమన్నారు.దక్షణ భారతదేశంలో రజకులు ఇంకా బీసీ జాబితాలో ఉంటూ సరైనా విద్యా ఉద్యోగ ఆర్థిక రాజకీయ రంగాలకు దూరమై బ్రతుకులు భారమౌతున్న రజకులకు ఎమ్మెల్యే ఎమ్మెల్సీ ఫెడరేషన్ చెర్మన్ లు ఉన్న కూడా ఒక్కసారి కూడా సీఎం చంద్రబాబు నాయుడు ను కలిసి రజక సమస్యలను వివరించకపోవడం వారి చేతకాని విధానానికి నిదర్శనమన్నారు.వీరికి రజకుల సమస్యలను పరిష్కరించాలనే చిత్తశుద్ధి లేకపోవడం విచారకరం నేటికీ కూడా కేవలం ధోబీఘాట్లు అని రజకులను మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారు, కానీ రజకులు ఎందుకు ఇతర వర్గాల వలే అన్ని రంగాల్లో అభివృద్ధి ఎందుకు చెందడం లేదనే ఆలోచన ఏ ఒక్క కూటమి నాయకులకు కానీ రజక ప్రజాప్రతినిధులు గానీ చేయకపోవడం వారి నిర్లక్ష్యంగా కనిపిస్తుంది.ఇలా ఈ 70 ఏళ్ళుగా ఎదురు చూస్తున్న రాజ్యాంగం ఇచ్చిన స్థాయి ఎస్సీ హెూదా కనుక మనకు ఎస్సీ రిజర్వేషన్ కావాలి దానికోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రజక నాయకులు ముందుకు రావాలని ఆయన కోరారు

# 'మలబార్' లో మైన్ లైట్ వెయిట్ డైమండ్ షో ఆవిష్కరణ




**కడప టౌన్, మేజర్ న్యూస్:** మలబార్ గోల్డ్ డైమండ్స్, తమ కడప షోరూములో 'మైన్ లైట్ వెయిట్ డైమండ్ షో'ను కడప మహిళల చే ఆవిష్కరించింది. అత్యంత శ్రద్ధతో సున్నితంగా డిజైన్ చేయబడిన తేలికపాటి వజ్రాభరణాలు, ఈ ప్రత్యేక ప్రదర్శనలో ఈ నెల 6 తేదీ నుంచి 11 తేదీ వరకు వరకు ప్రదర్శించబడతాయన్నారు.మలబార్ గోల్డ్ డైమండ్స్ కడప షోరూము హెడ్ లెసన్ సత్యన్, ఈ ఈవెంట్ పట్ల తమ ఉత్సాహాన్ని వ్యక్తం చేస్తూ, "మా సృజనాత్మకత తాజా ఫ్యాషన్ పోకడలను ప్రతిబింబించడమే కాకుండా, మా ప్రత్యేకతను చాటుకునే ఆభరణాలను రూపొందించడంలో మలబార్ గోల్డ్ డైమండ్స్ సామర్థ్యం పట్ల మేము చాలా గర్వపడుతున్నాము. నాణ్యత నైపుణ్యము కష్టమర్ల సంతృప్తి విషయంలో నిబద్ధత పాటించే మలబార్ గోల్డ్ డైమండ్ సావరణాల ప్రపంచంలో ప్రత్యేకమైన కలకాలం నిలిచిపోయే అత్యుత్తమ డిజైన్లను పరిచయం చేయడంలో అగ్రహారం గా కొనసాగుతుందన్నారు. తేలికపాటి డైమండ్ క్రియేషన్స్ యొక్క అందమన్నారు. మనోజ్ఞతను అనుభూతి చెందానికి, ఆభరణాల ప్రేమికులను ఆహ్వానిస్తున్నామన్నారు. ఈ ప్రదర్శనలో మలబార్ గోల్డ్ డైమండ్స్ ప్రత్యేకమైన ఆఫర్లను సైతం అందిస్తోంది.కాంప్లిమెంటరీ ఇన్సూరెన్స్ గ్యారెంటీ బై బ్యాక్ 100శాతం మార్పిడి విలువ జీవిత కాల నిర్వహణ బాధ్యతాయుతమైన మూలాల నుండి సేకరించిన వజ్రాలతో తయారుచేసి ఆభరణాలు ప్రతి ఒక్కరికి అందుబాటు ధరల్లో లభిస్తాయన్నారు. మలబార్ గ్రూప్ సామాజిక సేవా కార్యక్రమాల్లో ఆరోగ్యం, గృహనిర్మాణం, ఆకలి లేని ప్రపంచం, విద్య, పర్యావరణం, మహిళా సాధికారత ముఖ్యాంశాలుగా కొనసాగుతున్నాయి.

# వేంపల్లి మర్కస్, ముల్లా మసీదులపై సమగ్ర విచారణ జరిపించాలి

## వర్ఫ్బ బోర్డ్ ఇన్స్పెక్టర్కు వినతిపత్రం : డాక్టర్ షేక్ ఇబ్రహీం



కడప, మేజర్‌న్యూస్ : వేంపల్లి పట్టణంలోని మర్కస్ మసీదు మల్ల మసీదు నిర్వహణలో అనేక అవకతవకలు జరిగాయని వాటిపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరుతూ వేంపల్లి డాక్టర్ షేక్ ఇబ్రహీం కలెక్టర్ కార్యాలయంలో వర్ఫ్బ బోర్డ్ ఇన్స్పెక్టర్కు వినతి పత్రం అందజేశారు. మంగళవారం ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ వేంపల్లి పట్టణంలో తలమానికంగా ఉన్న మర్కస్ మసీదు కు సంబంధించి సర్వే నెంబరు 520-1 పై 2.84 ఎకరాల భూమి మర్కస్ మసీదు అధీనంలో ఉంది. ఈ భూమిని మర్కస్ మసీదు ప్రెసిడెంట్ మంగపట్నం షేక్ అసిఫ్ హుస్సేన్ ప్రభుత్వ ఉర్దూ కళాశాల కోసం ఎకరా భూమి ఇచ్చి మిగిలిన 1. 84 ఎకరాల భూమిని తన పేరుతో మార్చుకున్నాడన్నారు. మర్కస్ మసీదు రూములకు నష్టపరిహారంగా ప్రభుత్వం రూ. 3 కోట్ల75 లక్షలు రూపాయలు మసీదు అకౌంట్ కు జమచేయడం జరిగిందన్నారు. ఈ మర్కస్ మసీదుకు 130 రూములు కలవు. ఒక నెలకు ఒక్కో రూముకు 8 వేల నుంచి 16వేల రూపాయలు వసూలు చేస్తున్నారు. ఒక్కో రూముకు అడ్వాన్సు పరంగా 50 వేల నుంచి 2 లక్షలు వరకు అడ్వాన్సు రూపంలో 70లక్షలు నుంచి 80 లక్షల రూపాయలు వరకు దాదాపుగా రూములు తీసుకున్న వ్యక్తులు ఇవ్వడం జరిగింది. దాదాపుగా పూర్తిగా కలిపి 4 కోట్ల 50 లక్షల రూపాయలు రావడం జరిగింది. మర్కస్ మసీదు కొత్తగా రూములు 4 కోట్ల50 లక్షల రూపాయలు కట్టించిన వారికి ఇవ్వడం జరిగింది. రూములు కట్టించి ఇప్పటికీ దాదాపు 3 సంవత్సరాలు అయ్యింది. ఈ మూడు సంవత్సరాల కాలంలో సరాసరిగా ఒక్కో రూముకు 10 వేల రూపాయలు లెక్కవేసుకున్నా నెలకు 13 లక్షలు సంవత్సరానికి 1కోటి 56 లక్షలు, 3 సంవత్సరాలకు 4 కోట్ల 68 లక్షల రూపాయలు వసూలు అయ్యింది. కొత్త రూములు కట్టించక మునుపు దాదాపుగా 30 సంవత్సరాల బాడుగలు ఏమి అయ్యాయి. ఈ ప్రశ్నలకు సమాధానాలు లేవు. ఎవరైనా మసీదు కమిటి వారిని ప్రశ్నిస్తే ఆ వ్యక్తిని వారు తప్పుడు వ్యక్తిగా చిత్రీకరించడం పరిపాటిగా మారింది. గత మూడు నాలుగు దశాబ్దాలుగా మార్కస్ మసీదుకు ఎనలేని సంపద వస్తున్నప్పటికీ కూడా ఏ ఒక్క పేద ముస్లింలకు చిన్నపాటి సహాయం చేసిన దాఖలాలు లేవు. వచ్చిన మొత్తాన్ని ఎవరైతే ఆ కమిటీలో ఉన్నారో వారు తమ సొంత అవసరాల కోసము వ్యాపారాల కోసం వాడుకొని మిగిలింది. అకౌంట్లో జమ చేసేవారు ఇప్పటివరకు ఈ రెండు మూడు దశాబ్దాల నుంచి ఇప్పటివరకు కేవలము డబ్బు వివరాలు మాన్యువల్ గానే ఉన్నాయి.మసీదు ప్రెసిడెంట్ వ్యక్తి చాగలమర్రి టు రాయచోటి రోడ్డు హైవే పనుల్లో భాగంగా 38 లక్షల నుంచి 41 లక్ష వరకు మసీద్ అకౌంట్లో జమ కావాల్సిన అమౌంట్ ఆ ముల్లా మసీదు ప్రెసిడెంట్ తన సొంత అకౌంట్లో వేసుకున్నారని ఆరోపించారు. వీటిపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు.

# చింతకొమ్మదిన్నె మండలంలో ఘనంగా ప్రజా దర్బార్ ఉ "మీ భూమి ఉ మీ హక్కు" కార్యక్రమం





**చింతకొమ్మదిన్నెం, మేజర్‌న్యూస్ :** చింతకొమ్మదిన్నె మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం "ప్రజా దర్బార్ ఉ మీ భూమి ఉ మీ హక్కు" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముందుగా రాజముద్రతో కూడిన పట్టా పాస్ పుస్తకాలను లబ్ధిదారులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ప్రారంభించి, ప్రజల నుండి నేరుగా సమస్యలను తెలుసుకున్నారు. భూ సమస్యలు, పట్టాలు, రెవెన్యూ సంబంధిత అంశాలపై ప్రజలు చేసిన విజ్ఞప్తులను శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతతో పనిచేయాలని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షమ కార్యక్రమాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చూడాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, మండల నాయకులు గంధం మోహన్ బాబు తదితరులు పాల్గొన్నారు. ప్రజా దర్బార్ కార్యక్రమం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉందని పాల్గొన్న ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# గ్రామ వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకులు మా సమస్యలు పరిస్కరించండి

## మైదుకూరు డివిజన్ ఏడిఏకి వినతి పత్రం



మైదుకూరు మేజర్ న్యూస్: మైదుకూరు డివిజన్ పరిధిలో ఉన్న వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకులు వారి సమస్యలపై మైదుకూరు డివిజన్ ఏడిఏ మరియు చాపాడు మండల వ్యవసాయ అధికారి కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. వారి యొక్క ముఖ్య సమస్యలు ఏమనగా ముఖ్యంగా డిజిటల్ అగ్రికల్చర్ మిషన్ లో భాగంగా ఈ పంట నమోదు ప్రక్రియను సులభతరం చేయాలని కోరుకుంటున్నాము.ఎందుకనగా ప్రతి సర్వే నెంబరు కి వెళ్లి పంట నమోదు చేయాలి ఆ పంట నమోదు కూడా 20 మీటర్లు మాత్రమే జియోఫెన్సింగ్ ఉండటం వల్ల వరి పొలాలలో గట్ల మీద వెళ్లడానికి మహిళా ఉద్యోగులు చాలా ఇబ్బంది పడుతున్నారు దయచేసి జియో ఫెన్సింగ్ ని 500 మీటర్ల కి పెంచాలని ప్రభుత్వాన్ని కోరు చున్నారు. మొదటగా వారు వ్యవసాయ శాఖ సంబంధించిన అన్ని పనులను అనగా ఎరువుల పంపిణీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు అలాగే పంట నమోదు కార్యక్రమం ఇలా అన్ని వ్యవసాయ డిపార్ట్మెంట్ కి సంబంధించిన అన్ని పనులు చేయడం జరుగుతుంది. కానీ ఒకవైపు సచివాలయం కు సంబంధించిన అన్ని సర్వేలు అదే టైంలో చేయమని ఒత్తిడి చేస్తున్నారు. కావున మాకు సచివాలయ సర్వేల నుంచి మినహాయించాలని కోరుచున్నారు.అలాగే వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకులను మా మదర్ డిపార్ట్మెంట్ అయిన అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ లోకి మమ్మల్ని పూర్తిస్థాయి విలీనం చేస్తారని కోరుచున్నారు.అలాగే ఆర్ఎస్కె సిబ్బంది దగ్గర పంట నమోదు చేయడానికి 2019లో టాబ్లు ఇవ్వడం జరిగినది అవి ఇప్పుడు ప్రజెంట్ వర్కింగ్ లో లేవు కావున మాకు కొత్త సెల్ మరియు సిమ్ ఇవ్వవలసిందిగా కోరుతున్నారు. క్షత్రస్థాయిలో రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సలహాలు సూచనలు ఇస్తూ ఉండే మాకు రైతు సేవ కేంద్రంలో నెలవారి మెయింటెనెన్స్ ఖర్చులు నిమిత్తం ప్రతి సచివాలయాలకు ఇస్తున్న విధంగానే మా రైతు సేవ కేంద్రాలు కూడా 2000 చొప్పున ఇవ్వాలని కోరుచున్నారు.

# పవన్ ని విమర్శించే అర్హత రోజాకు లేదు

## జనసేన నేత దాసరి రవిశంకర్



**వేంపల్లె మేజర్‌న్యూస్:** రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై విమర్శలు చేసే అర్హత మాజీ మంత్రి ఆర్కే రోజాకు లేదని జనసేన నేత డా.దాసరి రవిశంకర్ అన్నారు. మంగళవారం ఆయన జనసైనికులతో కలిసి మాట్లాడారు. గడిచిన ఎన్నికల్లో 21 స్థానాల్లో పోటీ చేసి విజయం ఢంకా మోగించిన ఘనత తమ అధినేత డీసిఎం పవన్ ది అని, తనదైన శైలిలో ముందుకెళ్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తూ దేశంలోనే మచ్చలేని, ఇతరులకు ఆదర్శంగా పవన్ కళ్యాణ్ నిలుస్తున్నారన్నారు. మరోసారి పవన్ కళ్యాణ్ పైన, జనసైనికులు, వీర మహిళలను అవమాన పరిచే విధంగా విమర్శల ఆరోపణలు చేస్తే ఊరుకోమని, క్షమాపణలు చెప్పే వరకు వదలమని హెచ్చరించారు. మాజీ మంత్రి రోజా తన నోరును అదుపులో పెట్టుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆంజనేయులు, నరసింహారెడ్డి, చాన్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# ప్రిన్సిపల్ సెక్రటరీ కలిసిన ఏఎన్ఎంలు



**పులివెందుల మేజర్ న్యూస్:** విజయవాడలోని ప్రిన్సిపల్ సెట్రరీ సౌరబ్ ను ఉమెన్ హెల్త్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు విజయలక్ష్మ ఆధ్వర్యంలో కడప జిల్లాలోని పులివెందుల ఏఎన్ఎంలు సత్యసాయి జిల్లా ఏఎన్ఎంలు అనంతపురం జిల్లా సంబంధించిన ఏఎన్ఎంలు మంగళవారం విజయవాడలోని ప్రిన్సిపల్ సెట్రరీ కలిసి జీవో నెంబర్ 115 గురించి అడిగినట్లు ఏఎన్ఎంలు చిలకమ్మా అమ్మని దీవెనమ్మ ఉమాదేవి తోపాటు ఇతర జిల్లాలు మండల జిల్లా సంబంధించిన ఏఎన్ఎంలు తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ కమిటీ హెల్త్ ఆఫీసర్ గురించి వారి పదోన్నతులపై వివరించడం జరిగింది115 ఇంప్లిమెంటేషన్ చేస్తామని ప్రిన్సిపల్ సెక్రటరీ చెప్పారని వారు తెలిపారు కార్యక్రమంలో నాగమణి సుజాత రాజకుమారి మేరి కుమారి లక్ష్మ ప్రశాంతి కళావతి సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రికల్ కాంట్రాక్ట్ కార్మికుల యూనియన్‌ల - నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

## డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్



**కడప మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (జి.3045) కడప జిల్లా యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం నూతన సంవత్సరాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికుల పక్షపాతిగా పేరొందిన కడప డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ డి.వి.రంగరాజు ఆధ్వర్యంలో యూనియన్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు ఎస్.ఎండి. ఇస్మాయిల్, ప్రతాప్, జోనల్ కమిటీ నాయకులు జి. రమేష్ బాబు పాల్గొన్నారు. అలాగే కడప జిల్లా నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్ పి. రమేష్ బాబు, అడిషనల్ సెక్రటరీ ఏ. హరిప్రసాద్, జాయింట్ సెక్రటరీ సంజీవ్, చలపతి, ట్రెజరర్ జి. వెంకటరమణ, విజయ్ ఎం.ఆర్.టీతో పాటు పెద్ద సంఖ్యలో కాంట్రాక్ట్ కార్మికులు హాజరయ్యారు, ఈ సందర్భంగా కారుణ్య నియామకాలు, కోర్టు ఆదేశాల అమలు వంటి ముఖ్యమైన కార్మిక సమస్యలపై విస్తృతంగా చర్చించారు. కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం సహకరిస్తున్న లేబర్ కమిషనర్‌కు 24,600 మంది కాంట్రాక్ట్ కార్మికుల తరపున యూనియన్ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు..

# రవి బోగస్ మాటలు మానుకో

## వైయస్ కుటుంబ సభ్యులను విమర్శించే అర్హత నీకు లేదు

## మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల నియోజవర్గ టిడిపి ఇన్చార్జ్ రవి బోగస్ మాటలు మానుకోవాలని పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైకాపా నాయకులు అన్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైకాపా నాయకులు మాట్లాడుతూ రాయలసీమ అభివృద్ధిపై ఎవరు ఏమి చేశారు? బహిరంగ చర్చకు సిద్ధమ అని వారు కూటమి నాయకులకు సవాల్ విసిరారు. హంద్రీ నీవా కాలువ నుండి గతం లో కూడ ఎర్రబల్లి చెరువుకు నీళ్లు ఇవ్వడం జరిగింది , టైలెండ్ వరకు తీసుకుపోవాలి అంటే పెద్ద పైప్ లైన్ ద్వారా మనకు హక్కు గా ఉన్న చిత్రావతి జలాశయం నుండి అయితే ఎక్కువ మంది రైతులకు మేలు శాశ్వత పరిష్కారం అనే ఉద్దేశం తోనే పై ప్రాంతం లో ఉన్న చెరువుల్లో నీరు సమృద్ధిగా నిండితే క్రింది ప్రాంతం లో ఉన్న చెరువు కు నీళ్లు రావడం సర్వసాధారణం కానీ దీన్ని కూడా గ్రావిటేషన్ ద్వారా నీరు ఇచ్చామని చెప్పుకొనే నీ లాంటి అవకాశవాది ఎవ్వరు ఉండరు. ఎక్కడో శ్రీశైలం దగ్గర ఉన్న క్రిష్ణ నీటినీ పులివెందుల కు తెచ్చిన ఘనత , అలాగే మన ప్రాతంలో దాదాపు ప్రతి గ్రామానికి ప్రతి చెరువు కు నీళ్లు తెప్పించింది వైయస్ కుటుంబం కాదా అని వారు ప్రశ్నించారు.కేవలం కల్లబొల్లి మాటలు, అక్రమాలు , దౌర్జన్యాలు తప్ప ఒక్క రూపాయి అభివృద్ధి లేదు మన ప్రాంత ప్రజలకు మంచి చేసింది లేదు బోగస్ రవి నిన్ను సూటిగా 4 ప్రశ్నలు అడుగుతున్నాం ధైర్యం ఉంటే సుత్తి లేకుండా సమాధానం చెప్పు . వేముల లో రాత్రికి రాత్రి జరిగిన మైనింగ్ దోపిడీ లో నీకు నీ పార్టీ నేతలకు వాటాలు అందడం వాస్తవం కాదా??పులివెందుల ప్రాంతం లో నీ అనుచరులు లోపట్నూతల కార్డ్స్ వెంగళ్ రెడ్డి, పులివెందుల క్రికెట్ బుకీ జీవుల రమణ ఇంకా నీ ప్రధాన అనుచరుల కనుసన్నల్లో దాదాపుమూడు జిల్లాల నుంచి పేకాట రాయుళ్లను తీసుకొచ్చి వారి గృహాల్లో టల్లో అలాగే సింహాద్రిపురం, కసునూర్ లో జరిగే జూద స్థావరాల నుంచి నీకు ముడుపులు అందలేదా ?యథేచ్ఛగా సాగుతున్న ఇసుక, మైనింగ్ అక్రమ రవాణాలో నీకు నీ కుటుంబ సభ్యులకు వాటాలు ఉన్నాయా లేవా ?పార్నపల్లి దగ్గర పట్టుబడిన అక్రమ రేషన్ బియ్యం రవాణా లో నీ హస్తం ఉందా లేదా ?వీటన్నిటిని పై ఏ దేవుడి సన్నిధిలోకి వచ్చి ప్రమాణ పూర్తిగా నీకు గానీ నీ కుటుంబ సభ్యులకు గానీ సంబంధం లేదు అని చెప్పగలవా ?ఇకపోతే పులివెందుల లో సాక్షత్తు మీ పార్టీ కి చెందిన మునిసిపల్ చైర్మెన్ అభ్యర్థి అని చెప్పుకొనే వ్యక్తి పేకాట లో పట్టుబడితే పోలీస్ స్టేషన్ లో నే సబ్ ఇన్స్పెక్టర్ పై దాడి కి దిగుతుంటే ఇక సామాన్యుల పరిస్థితి ఏంటో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు! నియోజకవర్గం లో ప్రతి ఇంటికి నీటిని అందించే వాటర్ గ్రిడ్ ప్రాజెక్ట్ పూర్తి చేసి జాతికి అంకితం చేయాలని కాకుండా పులివెందుల మున్సిపాలిటీ లో త్రాగునీటి కష్టాలు తీర్చాలని అడిగినట్లు నిరూపించు లేకపోతే రాజకీయ సన్యాసం చేస్తానని బోగస్ రవి ప్రమాణం చేయాలి నువ్వు . వైయస్ అవినాష్ రెడ్డి ని కడప జిల్లా ప్రజలు గుండెల్లో పెట్టుకొని మూడు సార్లు ఎంపీగా గెలిపించారు.అలాంటి వ్యక్తి గురించి మాట్లాడే పేరు ఉచ్చరించే అర్హత కూడా నీకు లేదు బోగస్ రవి ఈ కార్యక్రమంలో పులివెందుల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చిన్నప్ప, కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్, వైస్ చైర్మన్ ఆఫీస్, రసూల్ సర్వోత్తమ్ రెడ్డి పాల్గొన్నారు.

# పులివెందుల టీడీపీ పార్టీ కార్యాలయంలో ఘనంగా దేవిరెడ్డి సంజీవ రెడ్డి జన్మదిన వేడుకలు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో లింగాల మండలం టీడీపీ ఇంచార్జ్ దేవిరెడ్డి సంజీవ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవింద్రనాథ రెడ్డి, వేంపల్లి టీడీపీ ఇంచార్జ్ రఘునాథ రెడ్డి, పేర్ల పార్థసార రెడ్డి తదితర ముఖ్య నాయకులు హాజరై దేవిరెడ్డి సంజీవ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ, నిరంతరం ప్రజాసేవలో ముందుండే నాయకుడిగా, పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి సారథ్యంలో ఆయన అడుగుజాడల్లో నడుచుకుంటూ, బీటెక్ రవి నాయకత్వంలో లింగాల మండలంలో పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తున్న నాయకుడు దేవిరెడ్డి సంజీవ రెడ్డి అని కొనియాడారు. అలాగే కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీస్కుళ్లడంలో సంజీవ రెడ్డి కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రశంసించారు. లింగాల మండల ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా నిలిచే ధైర్యశాలి నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారని తెలిపారు. ఈ వేడుకల్లో పులివెందుల నియోజకవర్గానికి చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని దేవిరెడ్డి సంజీవ రెడ్డి కి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి సంజీవ రెడ్డి అందిస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు.

# గంజాయి సమాజానికి ప్రమాదకరం

## యుటిఎఫ్ కరపత్రాల ఆవిష్కరణలో బద్వేల్ అర్బన్ సీఐ ఎస్.లింగప్ప



**బద్వేల్ మేజర్ న్యూస్ :** గంజాయి మహమ్మారి సమాజానికి తీవ్ర ముప్పు అని, దానిని సమాజం నుండి తరిమికొట్టేందుకు ఉపాధ్యాయులు తమ వంతు పాత్రను పోషించాలని బద్వేల్ అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్.లింగప్ప పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం బద్వేలు లోని అర్బన్ పోలీస్ స్టేషన్లో యుటిఎఫ్ రూపొందించిన ‹బావి భారత పౌరులను గంజాయి బారి నుండి కాపాడుకుందాం› అనే కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో చాప కింద నీరులా విస్తరిస్తున్న గంజాయితో సమాజానికి తీవ్రమైన ముప్పు వాటిల్లనున్నదని, దాని బారి నుండి విద్యార్థులను, యువతను కాపాడటం ద్వారా రాష్ట్ర భవిష్యత్తును రక్షించుకుందామంటూ సామాజిక ఉద్యమం పేరుతో యుటిఎఫ్ కరపత్రాన్ని రూపొందించడం అభినందనీయమన్నారు. సమస్యలను, ఒత్తిడిలను అధిగమించలేకపోవడం పోటీని తట్టుకోలేకపోవడం, కుటుంబాలలో భావోద్రేకాలను పంచుకునే స్వేచ్ఛ లేకపోవడం, ఆన్లైన్ గేమ్స్, సోషల్ మీడియా వ్యసనం, సైబర్ ప్రభావం వల్ల విద్యార్థులు, యువత ప్రత్యేక ఆనందం పేరుతో గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలవుతున్నారన్నారు. గంజాయి నిరోధానికి ప్రభుత్వం చర్యలు చేపడుతున్నా దాని ప్రభావం రోజురోజుకు పెరగడమే కాకుండా ఆనందంగా గడుపుతున్న కుటుంబాల్లో కల్లోలాలను సృష్టిస్తున్నదని పేర్కొన్నారు. గంజాయి మహమ్మారి ఎంతోమంది యువకుల జీవితాలలో చీకటిని నింపి, వారి జీవితాలను నాశనం చేస్తున్నదన్నారు. గంజాయి వల్ల యువత విచక్షణ కోల్పోవడమే కాకుండా, సహనాన్ని కోల్పోయి సంఘ విద్రోహ శక్తులుగా మారిపోతున్నారన్నారు. విద్యార్థులు, యువత గంజాయి లాంటి మారక ద్రవ్యాల వైపు వెళ్లకుండా చైతన్య పరచడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్, జిల్లా కార్యదర్శి _.సుధాకర్ మాట్లాడుతూ గంజాయి ప్రభావం రోజురోజుకు విపరీతంగా పెరిగిపోతున్నదన్నారు. ఒకప్పుడు ఎక్కడో చాటు మాటుగా సాగిన గంజాయి ప్రయాణం నేడు పాఠశాల పరిసరాల వరకు వచ్చి చేరిందన్నారు. విద్యార్థులు, యువత గంజాయికి బానిసలుగా మారి వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. గతంలో సిగరెట్ రూపంలో మాత్రమే లభించే గంజాయి నేడు చ్టాట్స్, బిస్కెట్స్ రూపంలో పాఠశాలలు, కళాశాలల వద్ద దొరకడం తీవ్రమైన ప్రమాదానికి సంకేతమన్నారు. విద్యార్థులను, యువతను టార్గెట్ చేసి తమ సామ్రాజ్యాన్ని మరింత విస్తరించే పనిలో గంజాయి ముఠాలు వ్యవహరిస్తున్నాయని ఆందోళన వెలిబుచ్చారు. గంజాయిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన వారిపై గంజాయి మాఫియా దాడులకు తెగబడిన సంఘటనలు సైతం గతంలో రాష్ట్రంలో చోటు చేసుకున్నాయన్నారు. వీటిని నిరోధించడం కోసం ప్రభుత్వం చేపట్టే చర్యలు సత్ఫలితాలను ఇవ్వడం లేదన్నారు. గంజాయి వల్ల ఏదైనా సంఘటనలు జరిగినప్పుడు మాత్రమే స్పందించడం కాకుండా గంజాయి నిరోధానికి పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. గంజాయి మాఫియా ఆగడాలను అరికట్టేందుకు వారిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గంజాయి మాఫియా పై కఠినమైన చర్యలు తీసుకోవడంతో పాటు, గంజాయి సేవించడం వల్ల కలిగే దుష్పరిణామాలను వివరిస్తూ అవగాహన క్యాంపులను నిర్వహించాలని వారు కోరారు. మెడికల్ క్యాంపులను తరచూ నిర్వహిస్తూ గంజాయికి బానిసలైన వారిని గుర్తించి తగిన చికిత్స ఇప్పించే బాధ్యతను ప్రభుత్వం చేపట్టాలన్నారు. గంజాయి నిరోధానికి యుటిఎఫ్ తన వంతు పాత్రను పోషిస్తుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సిపిఎస్ కన్వీనర్ ఎన్.పవన్ కుమార్, బద్వేలు మండల అధ్యక్షులు ఎస్.దేవానందం, సహాధ్యక్షులు వై.రామయ్య, గోపవరం మండల ప్రధాన కార్యదర్శి ఎం.రామచంద్రయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎం.నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడపరాదు

### - రోడ్డు భద్రత వారోత్సవాలపై విద్యార్థులచే ర్యాలీ

### - ఎస్ఐ ధనుంజయుడు




**దువ్వూరు,మేజర్ న్యూస్ :** 37వ జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా దువ్వూరు పోలీస్ స్టేషన్ నుండి మూడు రోడ్ల సెంటర్ వరకు విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ ధనుంజయుడు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం ద్వారా మరియు కారు ప్రయాణికులు సీట్ బెల్ట్ ధరించడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు. వాహనదారులు అతివేగం, అజాగ్రత్త మరియు మద్యం సేవించి వాహనాలు నడపడం వలన ప్రమాదాలు సంభవిస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దువ్వూరు జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఆవుల శ్రీనివాసులు, పాఠశాల విద్యార్థులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అధ్వానంగా పొట్టిపాడు రోడ్డు నుండి ఉప్పాగు రహదారి



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ : ప్రొద్దుటూరు పట్టణం జమ్మలమడుగు బైపాస్ నుంచి పొట్టిపాడు మరియు ఉప్పాగు రహదారి చాలా అధ్వానంగా ఉన్నది గుంతలు ఎక్కువగా ఉండడంతో ఇటు పాదచారులు మరియు వాహనాలకు చాలా అసౌకర్యంగా ఉంది వాహనాలు వెళ్లేటప్పుడు కంకర రాయి ఎగిరి ప్రజలకు ప్రమాదకరంగా ఉంది అలాగే వాహనాలు వెళ్ళేటప్పుడు దుమ్ము దులితో అల్లాడిపోతున్నారు వెంటనే చర్యలు తీసుకోవాలని ఎంపీజే సభ్యులు ఆర్ఎంబి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మ నరసింహులు కి వినతి పత్రం ఇవ్వగా ఆయన వెంటనే స్పందించి తారు రోడ్డు మరియు సిమెంట్ రోడ్డు మంజూరు చేయుటకు ప్రతిపాదనలు పంపామని ఈనెల చివరి రోజుల్లో టెండర్ ప్రక్రియ పూర్తి అవుతుందని రెండు నెలల్లో రోడ్డు పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే రాయలసీమ ఇంచార్జ్ ఎండి అయుబ్ ఖాన్, పట్టణ అధ్యక్షులు హుస్సేన్ భాష, కార్యదర్శి రఫిక్, సభ్యులు ఎస్పీ ముక్తియర్, అల్లా బకాష్, పరాన్, ఉప్పాగు ప్రజలు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను నిధులు ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి



ప్రొద్దుటూరు, మేజర్న్యూస్: ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి మంగళవారం వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయం నందు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ని కలిశారు. ఈ సందర్భంగా ప్రొద్దుటూరు నియోజకవర్గ అభివృద్ధి కోసం మంజూరు చేయవలసిన నిధులు, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం లింక్ రోడ్లను, వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్ తరలింపుకు రైతులకు ఉపయోగపడే విధంగా రోడ్లను వేయాలని కోరారు. కాగా ఈ విషయమై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు శివాలయం ఛైర్మన్ వంగల నారాయణ రెడ్డి, టిడిపి నాయకులు పర్లపాడు మహేశ్వర రెడ్టి, ఇ.వి. సుధాకర్ రెడ్డి, రసూల్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ మహా శోభాయాత్ర ఏర్పాట్లపై ఎమ్మెల్యే అధికారులతో కీలక సమీక్ష



**కడప రూరల్ మేజర్ న్యూస్:** అయోధ్య ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 21, 22 తేదీలలో కడప మున్సిపల్ గ్రౌండ్స్లో అత్యంత వైభవంగా జరగనున్న శ్రీరామ మహా శోభాయాత్ర, సీతారాముల కళ్యాణం ఏర్పాట్లపై మంగళవారం కలెక్టరేట్లోని PGRS హాల్లో టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారు మాధవి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు అధికారులకు పలు సూచనలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, కార్యక్రమం విజయవంతం అయ్యేలా అన్ని ఏర్పాట్లు ఘనంగా ఉండాలని వారు ఆదేశించారు. ఈ సమావేశంలోమాజీ గ్రంధాలయ చైర్మన్ అందురూ రాంప్రసాద్ రెడ్డి, ఏపీ లేబర్ వెల్ఫేర్ బోర్డ్ డైరెక్టర్ ఎల్.చంద్రమోహన్ రెడ్డి, కార్పొరేటర్లు బాలకృష్ణారెడ్డి, నాగేంద్ర నాయుడు, సూర్యనారాయణ, సింగారెడ్డి రాంచంద్రారెడ్డి, జనసేన నాయకులు రమణ, పసుపులేటి మనోజ్,మహా శోభా యాత్ర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన



**ఖాజీపేట మేజర్ న్యూస్ :** 37వ జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా ఖాజీపేట పట్టణంలో ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, ఖాజీపేట సీఐ సూచనలతో ఖాజీపేట పోలీస్ స్టేషన్ సిబ్బంది ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఖాజీపేట పట్టణంలోని పాఠశాల విద్యార్థుల సహకారంతో వాహనదారులు, ప్రజలకు ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతా చర్యలపై వివరించారు. హెల్మెట్ తప్పనిసరి వినియోగం, సీట్బెల్ట్ ప్రాముఖ్యత, వేగ నియంత్రణ, మద్యం సేవించి వాహనం నడపరాదనే అంశాలపై పోలీసులు అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పోలీసులు ఈ సందర్భంగా ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఖాజీపేట పోలీస్ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు

## వ్యవసాయ, ఉద్యాన శాఖ సిబ్బంది సమస్యలు పరిష్కారించాలి..!



దువ్వూరు, మేజర్న్యూస్ : డివిజన్ పరిధిలో ఉన్న వ్యవసాయ, ఉద్యాన సహాయకులు వారి సమస్యలపై దృష్టి సారించాలని ఏవో కి ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు చిట్టిబాబు వినతి పత్రం అందజేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మొదటిగా వారు వ్యవసాయ శాఖ సంబంధించిన అన్ని పనులను అనగా ఎరువుల పంపిణీ, ధాన్యం సేకరణ అలాగే పంట నమోదు కార్యక్రమం ఇలా అన్ని వ్యవసాయ డిపార్ట్మెంట్ కి సంబంధించిన అన్ని పనులు చేయడం జరుగుతుందన్నారు. కానీ ఒకవైపు సచివాలయం కు సంబంధించిన అన్ని సర్వేలు అదే టైంలో చేయమని ఒత్తిడి చేస్తున్నారు. కావున మాకు సచివాలయ సర్వేల నుంచి మినహాయించాలని ఆయన కోరారు.అలాగే వ్యవసాయ ఉద్యాన సహాయకులను మా మదర్ డిపార్ట్మెంట్ అయిన అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ లోకి మమ్మల్ని పూర్తిస్థాయి విలీనం చేయాలని డిమాండ్ చేశారు.

ఆర్ఎస్కే సిబ్బంది దగ్గర పనిచేయడానికి 2019లో టాబ్లు ఇవ్వడం జరిగిందని తెలిపారు.అవి ఇప్పుడు ప్రజెంట్ వర్కింగ్ లో లేవు కావున మాకు కొత్త సెల్, సిమ్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.క్షేత్రస్థాయిలో రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సలహాలు సూచనలు ఇస్తూ ఉండే మాకు రైతు సేవ కేంద్రంలో నెలవారి మెయింటెనెన్స్ ఖర్చులు నిమిత్తం ప్రతి సచివాలయాలకు ఇస్తున్న విధంగానే మా రైతు సేవ కేంద్రాలు కూడా రూ2,000 చొప్పున ఇవ్వాలని కోరారు. డిజిటల్ అగ్రికల్చర్ మిషన్ లో భాగంగా ఈ పంట నమోదు ప్రక్రియను సులభతరం చేయాలని కోరారు. ఎందుకనగా ప్రతి సర్వే నెంబరు కి వెళ్లి పంట నమోదు చేయాలి ఆ పంట నమోదు కూడా 20 మీటర్లు మాత్రమే జియోఫెన్సింగ్ ఉండటం వల్ల వరి పొలాలలో గట్ల మీద వెళ్లడానికి మహిళా ఉద్యోగులు చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. కావున జియో ఫెన్సింగ్ ని 500 మీటర్ల కి పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ వివిఎలు, విహెచ్ఎలు పాల్గొన్నారు.

## పీఆర్సీ కమిటీనీ ఏర్పాటు చేయండి... లేకపోతే ఏ పోరాటాలకైనా సిద్ధం

### జిల్లా ప్రధాన కార్యదర్శి పాల కొండయ్య

**మైదుకూరు మేజర్ న్యూస్:** ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక వర్గాలకు అయిదు సంవత్సరాలకు ఒకసారి ఇవ్వాల్సిన పీఆర్సీని మూడు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇంతవరకు ్రా=జ కమిటీనీ ఏర్పాటు చేయకపోవడం దారుణమని వెంటనే పీఆర్సీ కమిటీ ఎర్పాటు చేసి,30 శాతం IR ను ప్రకటించాలని లేకపోతే భవిష్యత్తులో జరిగే ఎటువంటి పోరాటాలకైనా ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని ౹ాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి పాల కొండయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు. MRC నందు జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అయిదు సంవత్సరాలకు ఒకసారి పీఆర్సీని అమలు చేయాల్సిన పాలక వర్గాలు నిరంకుశ వైఖరితో వ్యవహరిస్తూ ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన ఆర్థిక ప్రయోజనాలను దెబ్బతీస్తున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్థిక పరమైన అంశాలపట్ల ప్రభుత్వం నిరంకుశ వైఖరి ప్రదర్శించడం దారుణమని తెలిపినారు. ఉద్యోగులకు రావలసిన మెడికల్ బిల్లులు, పీఎఫ్ లోన్లు నెలలు సంవత్సరాలు గడుస్తున్నా అతీగతీ లేదని తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగులకు రావలసిన రిటైర్మెంట్ బెన్ఫిట్స్ కూడా సకాలంలో రాక తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని వారికి రావలసిన ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని వారు డిమాండు చేశారు. అదేవిధంగా విద్యాక్షేత్రంలో ఉపాధ్యాయులను అనేక రకాల యాప్ లతో బోధనేతర పనులకు వాడుకుంటూ బోధనకు దూరం చేసి బడుగు బలహీన వర్గాల పిల్లలకు ప్రభుత్వమే హాని చేస్తోందని తెలిపారు. యాప్ ల భారం తగ్గించి



ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేసి పిల్లల విద్యా ప్రమాణాలు పెంచేలా ప్రభుత్వం కృషి చేయాలన్నారు.ప్రస్తుతం సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులను టెట్ నుండీ మినహాయించాలని,స్కూల్ అసిస్టెంట్లకు లెక్చరర్ పదోన్నతులు కల్పించాలని,జూా ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్ లను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గోశెట్టి రామ్మోహన్, గంగారపుచంద్రశేఖర్,వెంకటేశ్వర్లు గౌరవాధ్యక్షులు హజరత్ రెడ్డి,మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కిరణ్ కుమార్ ఈశ్వరయ్య ఆర్థిక కార్యదర్శి విజయ నరసింహ రాజు,౹ాఖ సీనియర్ నాయకులు కొండయ్య, రామచంద్ర, నాగరాజ కుమార్,నారాయణ ప్రసాద్ ,సురేంద్ర నాయక్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.